


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 198 | బుధవారం | 19-06-2024 | ఖమ్మం

Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

పేజీలు: 8+8 | వెల రూ. 5.00

### పిజిఇసెట్-2024లో 91.28 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పిజిఇసెట్2024లో 91.28 శాతం ఉత్తీర్ణులయ్యారు. పిజిఇసెట్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. మొత్తం 22,712 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు గత 2023 విద్యా సంవత్సరంలో 16,563 మంది(93.34 శాతం),ప్రస్తుత విద్యా సంవత్సరంలో 22,712 (91.28 శాతం) ఉత్తీర్ణులయ్యారు. పిజిఇ సెట్‌లో మహిళలు 10,583 మంది, పురుషులు 8246 మంది అర్హత సాధించారు.



## నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**రూ.2,324.21 కోట్లతో ఎటిసిలుగా ఐటిఐలు ఆధునీకరణ**

దుబాయ్ వంటి దేశాలకు వలసలు వెళ్లకుండా ఎటిసిల ద్వారా ఉపాధి కల్పనకు ప్రభుత్వ గ్యారంటీ

హైదరాబాద్ మల్లేపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఎటిసిలకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

ప్రజాపక్షం/హైదరాబాద్

నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. అందులో భాగంగా రూ.2,324.21 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 65 పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) లను టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాలతో కూడిన అధునాతన సాంకేతిక కేంద్రాలు (ఎటిసి) గా మారుస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ఎటిసిలు ఉపయోగపడతాయని, దుబాయ్ వంటి దేశాలకు వలసలు వెళ్లకుండా ఎటిసి కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి గ్యారంటీ ఇస్తుందని సిఎం చెప్పారు. హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో మంగళవారం ఐటిఐలో ఎటిసిలకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐలలో నేర్పించే నైపుణ్యాలు విద్యార్థులకు సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగం లేకుండా పోయాయని, ఫలితంగా ఐటిఐలే నిరుపయోగంగా మారాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50 ఏళ్ల కిందటి నైపుణ్యాలను ఇప్పటి ఐటిఐలలో నేర్పిస్తున్నారని, సుమారు 40 లక్షల మంది యువత ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. కేవలం సర్టిఫికెట్స్ ఉంటే సరిపోదని, అవి జీవన ప్రమాణాలను పెంచబోవని సిఎం తరువాయి 2లో

# నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం




## 'నీట్' అవకతవకలపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** వైద్య విద్యలో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. 0.001 శాతం ఉదాశీనత చోటు చేసుకుందని తెలిసినా, తగిన రీతిలో నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది. ఈ ఏడాది మే 5న నీట్ పరీక్షను దేశ వ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో నిర్వహించగా, సుమారు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 67 మందికి వంద శాతం (720కిగాను 720) మార్కులు రావడం, వీరిలో ఆరుగురు హర్యానా రాష్ట్రం, ఫరీదాబాద్‌లోని ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాయం అనుమానాలకు తావిచ్చాయి. అంతేగాక, ఎన్‌సిఇఆర్‌టి కొత్త పుస్తకాన్ని తీసుకొచ్చినప్పటికీ, కొంత మంది విద్యార్థులు పాత పుస్తకాన్ని చదివి పరీక్షలు రాశారు. పరీక్షా పత్రంలో కొన్ని ప్రశ్నలకు పాత, కొత్త పుస్తకాల్లో వేర్వేరు సమాధానాలు ఉండడంతో, 1,563 మందికి ఐదు ఎక్స్‌గ్రేషియా మార్కులు జత చేశారు. ఈ అంశంపైన కూడా దేశ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఒకే కేంద్రంలోని ఆరుగురికి నూరు శాతం మార్కులు రావడాన్ని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పేపర్ లీక్ అయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కాగా, కొంత మంది విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దు చేయాని కొంత మంది, అసలు పరీక్షనే పూర్తిగా రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని మరికొంత మంది సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పేపర్ లీక్ తదితర అంశాలపై తరువాయి 2లో

## 'నీట్' విధానం ఏకపక్ష నిర్ణయం

రాష్ట్రాల అభిప్రాయం తీసుకుని కొత్త విధానం తీసుకురావాలి

కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన్‌కు సిపిఐ రాజ్యసభ సభ్యుడు బినోయ్ విశ్వం లేఖ



**న్యూఢిల్లీ:** దేశంలో వైద్య విద్యా కోర్సులకు నిర్వహించే ప్రవేశ పరీక్ష 'నీట్' వల్ల ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నదని రాజ్యసభ సభ్యుడు, సిపిఐ నేషనల్ కౌన్సిల్ కార్యదర్శి బినోయ్ విశ్వం వ్యాఖ్యానించారు. నీట్‌పై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు రాసిన లేఖలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులకు భంగం కలిగేలా, తరువాయి 2లో

## ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు?



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. పరీక్ష పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి+ ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బీహార్, గుజరాత్, హర్యానాలో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టిఎ ఆల్ ఇండియా ప్రీమెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## తెలంగాణకు చీకట్లంటూ రూ.వందల కోట్లు నష్టం

అభివృద్ధి పేరుతో కెసిఆర్ నిబంధనలను ఉల్లంఘించారు

కేంద్రం చెబుతున్నా బిఆర్‌ఎస్ చీఫ్ తొందర పాటు వల్లే ఛత్తీస్‌గడ్ ఒప్పందాలు

పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి ముందు ప్రొఫెసర్ కోదండరాం వ్యాఖ్యలు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణకు చీకట్లు అంటూ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి వందల కోట్ల నష్టం చేశారని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి బృందానికి ప్రొఫెసర్ కోదండరామ్ వెల్లడించారు. అభివృద్ధి పేరుతో నిబంధనలను ఉల్లంఘించి కనీస జాగ్రత్తలు తీసుకోకుండా భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. ఎపిలో పోలవరం పూర్తి తరువాయి 2లో



## ఒప్పందం మేరకు విద్యుత్ సరఫరా చేయలే

విద్యుత్ ఉద్యోగి రఘు

పవర్ కమిషన్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ఛత్తీస్‌గడ్‌తో గత కెసిఆర్ ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందం వల్ల తెలంగాణకు రూ. 2600 కోట్ల నష్టం జరిగిందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్‌కు వెల్లడించినట్లు విద్యుత్ ఉద్యోగి రఘు వెల్లడించారు. కమిషన్‌తో భేటీ అనంతరం ఆయన బిఆర్‌కెఆర్ భవన్ ముందు మీడియాతో మాట్లాడారు. ఛత్తీస్‌గడ్ ఒప్పందాలతో పాటు భద్రాద్రి, యాద్రాద్రి అంశాలపైనా మా వద్ద ఉన్న సమాచారాన్ని కమిషన్‌కు వివరించి కమిషన్ ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామన్నారు. అందులో ఛత్తీస్‌గడ్ విద్యుత్ ఒప్పందం ఎంఒయు రూటు కాకుండా కాంపిటేటివ్ రూటుకు ఎందుకు వెళ్ళామనే సమాచారం కూడా ఇచ్చామన్నారు. ఛత్తీస్‌గడ్ విద్యుత్ ఒప్పందం ప్రకారం విద్యుత్ సప్లై తరువాయి 2లో

## ఢిల్లీనీ ముట్టడిస్తాం

నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిందే

కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక

ప్రశ్నా పత్రం లీకేజీపై కదంతొక్కిన విద్యార్థులు

వేలాది మందితో 'స్టూడెంట్ మార్చ్'



ప్రజాపక్షం/హైదరాబాద్

వైద్య విద్య కోర్సు ప్రవేశాలకు గాను నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీని నిరసిస్తూ విద్యార్థి లోకం కదం తొక్కింది. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే ఢిల్లీని ముట్టడించేందుకైనా వెనకడబోమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీట్ ప్రశ్నా పత్రం లీకేజీపై వెంటనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేసి, ప్రశ్నాపత్రం లికేజీ వ్యవహారంపై సుప్రీంకోర్ట్ న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ నీట్ విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణ గూడ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు 'స్టూడెంట్ మార్చ్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంధ్ర, కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, కార్యదర్శి నాగరాజు , సహాయ కార్యదర్శి మమత, పిడిఎస్‌యు అధ్యక్షులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ , డివైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనాగంటి వెంకటేశ్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రామ కృష్ణ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, విజెఎస్ నాయకుడు అరుణ్‌కుమార్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులతో పాటు వేలాది మంది విద్యార్ధినులు, తరువాయి 2లో



## 'పిఎం-కిసాన్' నిధులు విడుదల..

రైతుల ఖాతాల్లోకి రూ.20 వేల కోట్లు

**వారణాసి:** రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పిఎంకిసాన్ సమ్మాన్ నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పిఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో తరువాయి 2లో

## అతి పెద్ద శత్రువు ఎవరు?

కాంగ్రెస్ తేల్చుకోవాలి : అన్నీ రాజా



**న్యూఢిల్లీ :** తమకు అతిపెద్ద శత్రువు మత తత్వ ఫాసిస్టు శక్తులా లేక వామపక్ష పార్టీలా అనేది తేల్చికోవాల్సిన అవసరం కాంగ్రెస్‌కు ఉందని సిపిఐ నేత అన్నీ రాజా అన్నారు. కేరళలోని వాయనాడ్, యుపిలోని రాయ్‌బరేలిలో ఎంపిగా గెలుపొందిన రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు గుడ్‌బై చెబుతున్న విషయం విదితమే. ఆ స్థానంలో తన సోదరి ప్రియాంకాగాంధీని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది. ఈ విషయపై సిపిఐ నేత అన్నీ రాజా పైవిధంగా స్పందించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వాయనాడ్‌లో రాహుగాంధీకి వ్యతిరేకంగా అన్నీ రాజా పోటీ చేశారు. అయితే రాహుల్ రాజీనామాతో రానున్న ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన అభ్యర్థిత్వాన్ని పార్టీ నాయకత్వం నిర్ణయిస్తుందని అన్నీ రాజా పిటిఐతో చెప్పారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ పార్టీనేనని, ఆ పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తామన్నారు. అయితే యుడిఎఫ్ మహిళా అభ్యర్థిని పోటీకి దింపాలన్న కాంగ్రెస్ శుభపరిణామమన్నారు. రాహుల్ పోటీ చేసే సమయంలో కూడా తాను మహిళా అభ్యర్థి అంశంపై గళమెత్తానని చెప్పారు. కాగా, కాంగ్రెస్‌కు అతిపెద్ద శుత్రవు ఎవరు అని తాను ఆ పార్టీని, ప్రియంకాగాంధీని ప్రశ్నిస్తున్నానన్నారు. మత తత్వ ఫాసిస్టు శక్తులా లేక వామపక్ష పార్టీలో అనేది చెప్పాల్సిన అవసరముందన్నారు. లోక్‌సభ ఎన్‌డిఎ సభ్యుల సంఖ్య తగ్గిందని, అయితే దీని అర్థం మతతత్వ ఫాసిస్టు శత్తులు బలహీనమైనట్లు కాదన్నారు. ఎల్‌డిఎఫ్‌లోని ప్రతి పార్టీ కూడా ఇండియా కూటమిలో భాగమేనని, ప్రియాంక కూడా ఇండియా కూటమినే నాయకులేనని అన్నీ రాజా పేర్కొన్నారు. కూటమిలోని పార్టీకి వ్యతిరేకంగా ప్రియాంక పోటీ చేయాలనుకున్నాంటున్నారని అన్నీ రాజా అన్నారు. కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) ప్రత్యర్థులు. అదే సమయంలో, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఇండియా కూటమిలో తరువాయి 8లో

### వాయనాడ్‌లో సిపిఐ పోటీ : బినోయ్ విశ్వం

**తిరువనంతపురం :** వాయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకా గాంధీకి వ్యతిరేకంగా తమ పార్టీ కూడా అభ్యర్థిని బరిలోకి దించుతుందని సిపిఐ ప్రకటించింది. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్)లో వాయనాడ్ లోక్‌సభ సీటును సిపిఐ కేటాయించారని, ఉప ఎన్నికల్లో తమ పార్టీ తరుపున అభ్యర్థిని పోటీకి దింపుతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినోయ్ విశ్వం మీడియాకు చెప్పారు. అందులో సందేహం ఏమీ తరువాయి 8లో

### కన్వర్జన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ నుంచే ట్యాపింగ్

ల్యాబ్ చైర్మన్ రవికుమార్ పర్యవేక్షణలో

మూడు జిల్లాలలో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్విన కొద్ది ఒక్కో నిజాలు బయటపడుతున్నాయి. కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు పక్కా సాక్ష్యాధారాలను సేకరించారు. తాజాగా తరువాయి 8లో

# ఫ్రాన్స్‌లో లక్షలమంది మితవాద వ్యతిరేక ప్రదర్శన





ఫ్రాన్స్ పార్లమెంటుకు ఈనెల 30, జులై 7వ తేదీల్లో జరిగే ఎన్నికల్లో పచ్చి మితవాద పార్టీలు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు ఫ్రాన్స్ కమ్యూనిస్టుపార్టీల చొరవతో లక్షలమందితో భారీ ప్రదర్శన జరిగింది. మితవాద ప్రభుత్వాన్ని అడ్డుకోవాలనే నినాదంతో కమ్యూనిస్టులు సహా ప్రగతిశీలపార్టీలు ఏర్పాటుచేసిన "న్యూ పాపులర్ ఫ్రంట్" ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, పౌర సంఘాలు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు జరిపాయి. జూన్ 15వ తేదీన పారిస్‌లో 2,50,000 మంది ప్రజలతో భారీ ప్రదర్శన జరిగింది.

## పుతిన్ ఉత్తర కొరియా పర్యటనపై నాటో దుమారం





**బెర్లిన్ :** రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ ఉత్తర కొరియా పర్యటన ప్రారంభించడంతో నాటో కూటమి దుమారం లేవదీసింది. మంగళ, బుధవారాల్లో పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటిస్తున్నారు. దీంతో నాటో కూటమి ప్రకటన చేస్తూ ఆయుధ సరఫరాలు పెంచుకోవడంకోసమే పుతిన్ ఈ దారుల్లో నడుస్తున్నారని విమర్శించింది. నాటోవైపు చైనాపై కూడా నాటో కూటమి విరుచుకుపడింది. ఉత్తర కొరియా ఆయుధాలు ఉక్రేన్‌లో ఉపయోగించేందుకు, ఆ దేశం నుండి క్షిపణులు సేకరించేందుకే పుతిన్ పర్యటన చేస్తున్నారని నాటో విమర్శించింది. ఈ విమర్శలను రష్యా కొట్టిపారేసింది. జి–7 దేశాలు ఇటీవల సమావేశమై ఉక్రేన్‌కు భారీగా ఆర్థిక సహాయం, ఆయుధాలు సరఫరా చేయాలని నిర్ణయించడంతో రాబోయేకాలంలో యుద్ధం మరింత ఉద్ధృతం అవుతుందన్న భయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే ఉక్రేన్‌కు ఎఫ్–16 యుద్ధ విమానాలను ఇచ్చేందుకు అమెరికా నుండి పూర్తి సమ్మతి లభించింది. ఇక ఇటలీ ఉప ప్రధానమంత్రి తజని కూడా మంగళవారం ఒక ప్రకటన చేస్తూ, ఉక్రేన్‌కు "సాంప్–టి గగనతల రక్షణ వ్యవస్థలతోపాటు తొమ్మిదో విడత ప్యాకేజీని ఇవ్వనున్నట్లు ధృవీకరించారు. ఈ దశలో అటు వ్లదిమీర్ పుతిన్ తాము ఆక్రమించిన నాలుగు రాష్ట్రాల నుండి దళాలను ఉపసంహరిస్తే శాంతికి సిద్ధమని ప్రకటించగా, జెలెన్‌స్కీ కూడా బేషరతుగా వైదొలగితే శాంతికి సిద్ధమని ప్రకటించారు. ఈ పరస్పర ప్రకటనలు, జి–7 సదస్సు, స్విట్జర్లాండ్‌లో రష్యా లేకుండా ఉక్రేన్ జరిపిన విశ్వ శాంతి సదస్సు నేపథ్యంలో రష్యా భద్రతామండలి డిప్యూటీ ఛైర్మన్ డ్మిత్రీ మెద్వెదేవ్ మంగళవారంనాడు మరో ప్రకటన చేస్తూ, రష్యా ఇప్పటికే ఆక్రమించుకున్న నాలుగు ప్రాంతాల నుండి దూరంగావెళ్ళిపోతే ఉక్రేన్‌కు రాబోయేకాలంలో యుద్ధనష్టం ఉండదని హెచ్చరించారు. ప్రస్తుత ప్రతిపాదనకే జెలెన్స్కీ అంగీకారం తెలియజేయడం మంచిదనీ, తదుపరి దశ ప్రతిపాదన ఉక్రేన్‌కు మరింత దుర్భరంగా మారిపోవచ్చునని మెద్వెదేవ్ హెచ్చరించారు.

## విరిగిపోయిన వలసబోటు 64 మంది గల్లంతు



**రోమ్ :** దక్షిణ ఇటలీలో వలస ప్రజలు ప్రయాణిస్తున్న ఒక బోట్లు విరిగిపోవడంతో 11 మంది మరణించారు. మరో 64మంది గల్లంతయ్యారు. దక్షిణ ఇటలీదీవి లంపెడుసాకు 48 కి. మీ దూరంలో సముద్రజలాల్లో ఈ ఘటన జరిగిందని ఇటలీ గస్తీ దళాలు, ఐక్యరాజ్య సమితి సంస్థ ఒక ప్రకటనలో తెలిపాయి. జర్మనీ ఛారిటీతో నడిచే ఒక రెస్క్యూ విభాగం నాదిర్ రెస్క్యూషిప్ ఇచ్చిన సమాచారం ప్రకారం షిప్‌కు చెందిన సహాయ బృందాలు విరిగిపోయిన బోటులో ఉన్న 51మందిని కాపాడరు. కొందరు అపస్మారకస్థితిలో ఉండగా మరో మృత దేహాలను కూడా ఈ బృందం స్వాధీనం చేసుకుంది. సజీవంగా ఉన్నవారిని ఇటలీ తీరప్రాంత గస్తీ దళాలకు వారు స్వాధీనం చేశారు.

## బైడెన్ ఆరోగ్యంపై ఫేక్ వీడియోలు వైట్‌హౌస్ ఆగ్రహం




ప్రపంచం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మానసిక పరిస్థితి, ఆయన ఆరోగ్యంపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని వైట్‌హౌస్ మంగళవారం నాడు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన ఆరోగ్యంపై తప్పుడు ప్రచారం చేస్తూ ఫేక్ వీడియోలు పెడుతున్నారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరైన్ జీన్ పిర్రే అన్నారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉందనీ, శారీరకంగా ఆయన ఫిట్‌గా ఉన్నారనీ చెప్పారు. ప్రజల్లోకి తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాద్వారా పనిగట్టుకుని చేస్తున్నారని విమర్శించారు. రిపబ్లికన్లు తీవ్రన నిరాశా నిస్పృహలకు గురైపోవడంతో ఇలాంటి చర్యలకు దిగుతున్నారని ఆమె విమర్శించారు. దేశాధ్యక్షుడు ప్రజలకు ఏం మేలు చేశారో, ఎలాంటి పనులు చేశారో చెప్పకుండా, వాటిని ప్రస్తావించి విమర్శలు చేయకుండా ఈ విధమైన దుష్ప్రచారం, ఫేక్ వీడియోలు ఒక చెడు సంప్రదాయాన్ని సూచిస్తున్నాయని విమర్శించారు. కానీ బైడెన్ అనేక సందర్భాలలో ఆయన వయసురీత్యా మానసిక సమస్యల్లో ఉన్నట్లుగా సహజంగానే అందరికీ తెలిసిపోతున్నప్పటికీ వైట్‌హౌస్ వెనకేసుకొస్తున్నది.



ఇటీవల జాతీయ అంతర్జాతీయ వేదికలపై బైడెన్ ఏ విధంగా ప్రవర్తించిందీ ప్రపంచ ప్రజలు అందరూ వార్తాఛానళ్ళ ద్వారా చూశారు. జి–7 సదస్సు సమయంలో ప్రపంచ నేతలు అందరూ ఒకవైపు నిలబడితే బైడెన్ రెండోవైపు నిర్మానుష్యంగా ఉన్నచోటకువెళ్ళి అక్కడ ఎవరూ లేకపోయినా, ఎవరితోనో సంభాషించడం, డెమోక్రటిక్ పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత స్టేజీ దిగి వెళ్ళకుడాఅక్కడే అచేతనంగా నిలబడిపోవడం, మాజీ అధ్యక్షుడు ఒబామా ఆయన పరిస్థితి గమనించి చేయిపట్టుకుని కిందికి తీసుకువెళ్ళడం వంటివన్నీ రిపబ్లికన్‌పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. ఇటీవల ట్రంప్ తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా మాట్లాడుతూ, బైడెన్ రెండోసారి దేశాధ్యక్షపదవికి అర్హుడు కాదని, అధ్యక్ష పదవి చేపట్టేవారికి ఎబిలిటీ పరీక్షలు చేయించాలని అన్నారు.

## తక్షణం ఎన్నికలు: నేతన్యాహూకు ప్రజానిరసన

**జెరూసలెం :** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూకు వ్యతిరేకంగా వేలాదిమంది నిరసన ప్రదర్శన చేశారు. దేశంలో తక్షణం ఎన్నికలు జరపాలని నిరసన ప్రదర్శకులు డిమాండ్ చేశఋరు. బందీల విడులకు శాంతి ఒప్పందం చేయాలని, ఈ చర్యలు వేగవంతగా జరగాలని, తమ ఆత్మీయులను తిరిగి దేశానికి తీసుకురావాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తలు నెలకున్నాయి. వేలాదిమంది ప్రదర్శకులు నేతన్యాహూకు వ్యతిరేకంగానినాదాలు చేశారు. దీంతో ఆయన నివాసం ఎదుట తొమ్మిదిమందిని అరెస్టు చేశారు. ఇటీవలికాలంలో తరచు నేతన్యాహూకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌లో ప్రజలు, ఆత్మీయుల జాడ తెలియని కుటుంబీకులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాగానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బందీలను విడుదల చేయడం కోసమే తాము గాజాలో యుద్ధం చేస్తున్నామని చెబుతున్న నేతన్యాహూ అంతర్జాతీయస్థాయిలో ఇజ్రాయెల్ ప్రతిష్ట దిగజార్చడంతో దేశంలో తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత వారాంతంలో టెల్ అవీవ్‌లో కూడా వేలాదిమంది భారీ ప్రదర్శన చేసి నేతన్యాహూకు నిరసన తెలియజేశారు. 2023 అక్టోబరు ఏడవ తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్‌పై వందలాదిమంది దాడులు చేసి కాల్పులు జరిపారు. 1300 మంది మరణించగా 300 మందిని వారు బందీలుగా తీసుకు వెళ్ళారు. వీరిలో అనేక దేశాలకు చెందిన వారు ఉన్నారు. వీరిలో కొంతమంది విడుదల కాగా, ఇంకా 200 మంది హమాస్ అధీనంలోనే బందీఉగా ఉన్నారు. మరోవైపు హమాస్ కూడా ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో ఉన్న 8000 మంది ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది. ఈ పరస్పర మార్పిడులకు శాంతి ఒప్పందం ప్రతిపాదించినప్పటికీ అటు హమాస్, ఇటు ఇజ్రాయిల్ వారి వారి కారణాలు చూపిస్తూ వ్యతిరేకిస్తూ ఉండటంతో ఈ విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది.




### దాడుల్లో 17 మంది మృతి

గాజాలో ఇజ్రాయెల్ మంగళవారంనాడు కూడా దాడులు కొనసాగించింది. సెంట్రల్ గాజాలోని నుసైరాత్ శరణార్థ శిబిరప్పై స్ర్పేయం జరిపిన దాడుల్లో 17 మంది పాలస్తీనియన్లు మరణించారు. హిజ్బుల్లా కమాండర్ మహ్మద్ ముస్తాఫా అయోన్‌ను కూడా చంపినట్లు ఇజ్రాయిల్ సైన్యం తాజాగా ప్రకటన చేసింది. ఇప్పటికే ఒక కమాండర్‌ను ఇజ్రాయెల్ సైన్యాలు మట్టుపెట్టడంతో హిజ్బుల్లా ప్రతీకారదాడులు ఉద్ధృతం చేసింది. రాత్రికి రాత్రే ఈ దాడులు జరిగాయి. దీంతో తొమ్మిదినెలలుగా జరుగుతున్న యుద్ధంలో ఇప్పటివరకూ 37,342 మంది పాలస్తీనియన్లు మరణించగా 85,452 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 20 లక్షలమంది ఇళ్ళు ధ్వంసం కావడంతో వారంతా వీధినపడ్డారు. కాగా తూర్పు జెరూసలెంలో, వెస్ట్‌బ్యాంక్‌లో పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయనీ, ఎక్కడామానవ హక్కుల జాడే లేదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ ఓల్కర్ టర్క్ చెప్పారు.



## సిఎంతో విదేశీ ప్రతనిధులు భేటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కుష్మన్ అండ్ వేక్‌ఫీల్ సంస్థ ఆసియా పసిఫిక సిఇఒ మ్యాథ్యూ బౌ, లాక్ హీడ్ మార్టిన్ కంపెనీ హెడ్ మిస్టర్ ఫర్నాండేజ్ లు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి భేటీ అయ్యారు. సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు ప్రోత్సాహక నిధులు రూ.100.76కోట్లు విడుదల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆయిల్ పామ్ సాగు పథకం కింద పెండింగ్‌లో ఉన్న రూ.100.76 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈనిధులను ఉద్యాన శాఖ రెండు మూడు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాలో జమ చేయనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వీటితో పాటు సూక్ష్మ సేద్యానికి సంబందించి 2022–23 ఆర్థిక సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.55.36 కోట్లును సైతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ మొత్తాన్ని అయిల్ పామ్, ఇతర పంటలలో డ్రిప్ పరికరాలను రైతుపంటపొలంలో అమర్చిన సూక్ష్మ సేద్య కంపనీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలుగాను చెల్లించాలని సూచించారు.

## రూ.వందల కోట్లు నష్టం
(మొదటి పేజీ తరువాయి)

అయితే భారీవర్షాలకు భద్రాద్రి పవర్ ప్లాంట్ మునుగుతుందన్నారు. ఈ మేరకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌కు తెలిపిన వివరాలను ఆయన మంగళవారం బిఆర్‌కె భవన్ కార్యాలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం చెయ్యనే లేదన్నారు. ఆర్థిక పరమైనఅంశాల్లో కెసిఆర్ కొద్దిమంది బడాబాబులకే లాభం చేకూరే విధంగా నిర్ణయాలు ఉన్నాయన్నారు. చత్తీస్‌గడ్ విద్యుత్ కొనుగోలు అంశమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్యుత్ పరంగా కావచ్చు, లేదా టెక్నాలజీ అంశాల్లోనూ కావచ్చు ప్రభుత్వానికి నష్టం అని తెలిసి కూడా దాన్నే ఉపయోగించారని, విద్యుత్ రఘు లాంటి వారు ఇది వద్దని చెప్పినా కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. ఉద్యమ సమయంలో తప్పా ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్‌కి ఎవరి అభిప్రాయాలను కూడా స్వీకరించే నైజం లేకుండా పోయిందన్నారు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని, శాసనసభ్యుల బలంతో నియంతమాదిరిగా వ్యవహరించారన్నారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కొనుగోళ్ల అంశంపై కమిషన్ ప్రశ్నిస్తే దాన్నీ తప్పుబట్టడం విచారకరమన్నారు. ఇలా నిబంధనలు పాటించని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ నరసింహారెడ్డిని కోరినట్లు తెలిపారు. విచారణ కమిషన్ వేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు లేవు అన్న విషయం కెసిఆర్‌కు తెలియదా? రెగ్యులేటరీ కమిషన్ పరిధికి వచ్చే అంశాలు లేవు కాబట్టి ప్రభుత్వం కమిషన్ వేసిందన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ పరిధిలో లేవు కాబట్టి కమిషన్ వేయడానికి ఎలాంటి ఆటంకాలు ఉండవని కెసిఆర్‌కు తెలియదా? కెసిఆర్ అనుసరిస్తున్న పద్ధతి కరెక్ట్ కాదు... ఇప్పటికీ తప్పించుకునే ప్రయత్నం చేయడం విచారకరం అని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.

## ఉపేక్షించం
(మొదటి పేజీ తరువాయి)

సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరుతూ పిటిషన్ కూడా దాఖలైంది. వీటిపై సుప్రీం కోర్టు స్పందిస్తూ, సమాధానాలు ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వంతోపాటు, ప్రవేశ పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)కు కూడా నోటీసులు పంపింది. ఈ ఆదేశాలపై సమర్పించిన అఫిడవిట్‌లో గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఈ మార్కులను పొందిన 1,563 మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించింది. వారు గ్రేస్ మార్కులను వదులుకోవాలని, మళ్లీ పరీక్షకు హాజరుకావాలా లేక తగ్గించిన మార్కులనే ఉంచుకోవాలా అన్నది విద్యార్థుల నిర్ణయానికి వదలివేస్తున్నట్టు తెలిపింది. ఈ సమాధానం తర్వాత, నీట్ పరీక్షను రద్దు చేయడానికి సుప్రీం కోర్టు విముఖత వ్యక్తం చేసింది. ఇది ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుతో కూడుకున్నదని వ్యాఖ్యానించింది. మంగళవారం విచారణను కొనసాగించినప్పుడు, ఏదశలోనైనా నిర్లక్ష్యం జరిగినట్టు తెలిసినా కఠినచర్యలు తీసుకుంటామని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎస్విఎన్ భట్టితో కూడిన సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ పిటిషనర్లకు హామీ ఇచ్చింది. ప్రవేశ పరీక్షల కోసం విద్యార్థులు ఎంత కష్టపడి సిద్ధమవుతారో గుర్తించాలని ఎన్‌ఎటికి సూచించింది. అడ్డదారుల్లో ప్రవేశ పరీక్ష పాసైతే, అలాంటి విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లుగా ఎలాంటి సేవలు అందిస్తారని ఎన్‌టిఎను ప్రశ్నించింది. నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ అంశాన్ని పిటిషనర్ ప్రస్తావించగా, అది ఎన్‌టిఎకు సంబంధించిన అంశమని వ్యాఖ్యానిస్తూ, కేసును జులై 8వతేదీకి వాయిదా వేసింది

## పిఎంకిసాన్' నిధుల విడుదల..
(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. అలాగే పారాఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా పని చేసేందుకు శిక్షణ పొందిన 30వేల మందికిపైగా స్వయం సహాయ బృందాల మహిళలకు సర్టిఫికెట్‌లను ప్రధాని మోదీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ సహా పలువురు రాష్ట్రమంత్రులు హాజరు అయ్యారు.దేశవ్యాప్తంగా 732కృషివిజ్ఞాన కేంద్రాలు, లక్షకుపైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5లక్షల ఉమ్మడి సేవా కేంద్రాలతో సహా 2.5కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ తెలిపింది. నరేంద్రమోదీ ఈనెల 9న వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు పిఎంఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పిఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

## కల్పనే లక్ష్యం
(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడ్డారు. కాలనుగుణంగా మారిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిగణలోకి తీసుకుని శిక్షణ ఇవ్వాలని, పరిస్థితులకు అవసరమైన సాంకేతిక విద్య, నైపుణ్యం ఉండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి లభిస్తుందని తాను నమ్ముతునానని, తన ఆలోచనల నుంచి వచ్చిందే ఎటిసి సెంటర్స్ అని సిఎం పేర్కొన్నారు. విద్యాశాఖ తన దగ్గరే ఉందని, తానే పర్యవేక్షిస్తానని, ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తానని సిఎం చెప్పారు. ఎటిసిలలో విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. మధ్య తరగతి, దిగువ తరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. రాష్ట్రం లోని 65 ఐటీఐ లను అత్యంత అధునాతనంగా తీర్చిదిద్దుతామన్నారు. నైపుణ్యాలను నేర్పించడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పిస్తామని, విద్యార్థిని విద్యార్థులు ఐటిఐల్లోచేరాలని తెలిపారు. రాష్ట్రసాధనలో నిరుద్యోగ సమస్య కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. విద్యార్థులు, నిరుద్యోగులను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని తెలిపారు.

## ఢిల్లీనీ ముట్టడిస్తాం
(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ మాట్లాడుతూ తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించడం ద్వారా 24 లక్షలమంది విద్యార్థులకు నాయ్యం చేయడం ద్వారా వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ విద్యార్థి లోకానికి ఉద్యమాలు కొత్త కాదని, విద్యార్థులకు న్యాయం చేయపోతే ఢిల్లీని ముట్టండించడమే కాకుండా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బిజెపి ఎంపిలో ఈ ప్రాంతంలో తిరగనీయబోమని హెచ్చరించారు. తాము తలపెట్టిన రాజకీయాల కోసం తాము పోరాటం చేయడం లేదని 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయడమే లక్ష్యంగా కొనసాగిస్తున్న ఈ ఉద్యమంలో అవసరమైతే తమ ప్రాణాలను అర్పించడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీ వ్యవహారంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న టిడిపి అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.నారా చంద్రబాబు,, జనసేనా అధినేత ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే స్పందించి తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేకపోతే ఈ పేపర్ లీకేజీలో ఈ రెండు పార్టీలు కూడ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిడిఎస్‌యు తదితర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న మెడికల్ విద్య ప్రవేశాలకు సంబందించి నీట్ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని రూ.30 లక్షల నుంచి 40 లక్షలకు అమ్ముకోని విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిని కఠినగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రెండు సెంటర్లలో అవకతవకలు జరిగాయాని కేంద్ర విద్యాశాఖ మంత్రి అంగీకరించిన నేపథ్యంలో నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేసిన తక్షణమే మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### రాజ్‌భవన్ ముట్టడికి బిఆర్‌ఎస్‌వి యత్నం

నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అవకతవకలపై వెంటనే విచారణ చేపట్టాలని బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నా పత్రం లీకేజిని నిరసిస్తూ మంగళవారం బిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడికి యత్నించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు బిఆర్‌ఎస్‌వి నేతలను అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకోవడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. అప్రమత్తమైన పోలీసులు బిఆర్‌ఎస్‌వి శ్రేణులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి ఎస్‌ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచికత్తుపై నాయకులను విడుదల చేశారు. అంతకు ముందు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నా పత్రం లీకేజిపై వెంటనే ప్రధాన మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రేస్ మార్కుల పేరుతో విద్యార్థులకు మరింత అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే లీకేజి ఘటనపై విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏకపక్ష నిర్ణయం
(మొదటి పేజీ తరువాయి)

సమాఖ్య విధానానికి తూట్లు పొడిచేలా, 2019లో నేషనల్ మెడికల్ కమిషన్ చట్టాన్ని తీసుకొచ్చారని విశ్వం విమర్శించారు. దీని ద్వారా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)తోపాటు రాష్ట్ర స్థాయి వైద్య కళాశాలల్లో ప్రవేశానికి నీట్‌ను ఏకైక పరీక్షగా నిర్ణయించడాన్ని తప్పుపట్టారు. ఈ నిర్ణయం వల్ల భాష, పాఠ్యప్రణాళిక, విద్యా సంస్థలతో బోర్డు అనుబంధం వంటి పలు సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాల్లోని వైద్య కళాశాలల్లో ప్రవేశానికి కూడా జాతీయ స్థాయిలో ఒకే ప్రవేశ పరీక్షను అమలు చేయడం సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని విశ్వం విమర్శించారు. దీని వల్ల అసమానతలు పెరిగిపోతున్నాయని తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. 'ఎన్ని అభ్యంతరాలు వ్యక్తమైనా, ఎన్ని సమస్యలు తలెత్తినా, కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకొని, అమలు చేస్తున్నది. నీట్ యుజి ప్రారంభమైనప్పటి నుంచి వైద్య కోర్సులు అభ్యసించాలని కోరుకునే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చేదు అనుభవమే మిగిలింది. నీట్ అనేది విద్యార్థులకు కాకుండా, ప్రైవేటు విద్యా సంస్థలకు, కోచింగ్ సెంటర్లకు ఎక్కువగా ఉపయోగపడుతున్నది' అని విశ్వం తన లేఖలో పేర్కొన్నారు. కోచింగ్ తీసుకునే అవకాశం లేని అభ్యర్థులు నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్రాల ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షలు జరిగితే, భాషాపరమైన లేదా సిలబస్‌కు సంబంధించిన సమస్యలు ఉండవని అన్నారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి కనీస మార్కుల నిబంధన లేకపోవడంతో, సున్నా మార్కులు, నెగెటివ్ మార్కులు వచ్చిన వారు కూడా భారీగా డొనేషన్లు చెల్లించి కోర్సుల్లో చేరుతున్నారని విశ్వం పేర్కొన్నారు. '2024 నీట్ పరీక్ష మరోసారి సమస్యలను తెరపైకి తీసుకొచ్చింది. ప్రవేశ పరీక్షలను కేంద్రీకృతం చేయడం, పుస్తకాల అనువాం వంటి అంశాలు చర్చకు వస్తున్నాయి. ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ (ఎన్‌టిఎ) సమర్థతపై అనుమానాలు తలెత్తుతున్నాయి. పేపర్ లీక్‌లు, అవినీతి, విద్యార్థులపై చూపుతున్న వివక్ష ఎంతో మంది సమర్థుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి' అని ప్రధాన్‌కు రాసిన లేఖలో విశ్వం పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష వ్యవస్థ వైఫల్యాలపై చర్చకు ఇది సరైన సమయం కాకపోయినప్పటికీ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్పందించాల్సి వస్తున్నదని స్పష్టం చేశారు. ఎన్నో రకాలుగా, వైవిధ్య భరితమైన మన దేశంలో నీట్ వంటి కేంద్రీకృత పరీక్షా విధానం సరికాదని అభిప్రాయపడ్డారు. పేదలకు న్యాయం నోటిమాటలకే పరిమితం కాకూడదని అన్నారు. కేవలం ధనవంతులకు మాత్రమే ప్రవేశ పరీక్షలు పరిమితం కాకూడదని సూచించారు. రాజ్యాంగంలో నిర్దేశించిన 'సమానత్వం' హక్కుకు నీట్ విధానం వల్ల భంగం కలుగుతున్నదని విశ్వం తెలిపారు. ఇలాంటి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలంటే, వికేంద్రీకరణ అత్యవసరమని అన్నారు. రాష్ట్రాలతో చర్చించి, ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను తిరిగి రాష్ట్రాలకు అప్పగించాలని విశ్వం ఆ లేఖలో కోరారు.

## విద్యుత్ సరఫరా చేయలే
(మొదటి పేజీ తరువాయి)

చెయ్యలేదన్నారు. వెయ్యి మేఘా వాట్లు ఛత్తీస్‌గడ్ పవర్ ఒప్పందాలు జరిగితే అది సరిపడా సరఫరా కూడా చేయలేదని, అయినా మరో 1000 అదనపు మెగా వాట్ల విద్యుత్‌ను చత్తీస్‌గడ్‌తోనే చేసుకున్నారన్నారు. అనంతరం తప్పు తెలుసుకొన్న బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ వాటిని రద్దు చేసుకోవాలంటే కుదరలేదన్నారు. తెలంగాణ, చత్తీస్‌గడ్ ఇరు రాష్ట్రాల డిస్కంల ద్వారా ఒప్పందాలు ఎంఒయూ చేసుకున్నాయని, దీనిని రద్దు చేసుకోవడం కుదరదని తెలిసి మిన్నకుండి పోయారన్నారు. కాగా ఛత్తీస్‌గడ్‌తో విద్యుత్ ఒప్పందం అంశం తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ఆమోదం పొందలేదని, విద్యుత్తు కొరత, రైతులకు అందజేత సాకుతో యాదాద్రి భద్రాద్రి కాంపిటేటివ్ రూట్లో నిర్మాణం ప్రారంభించారన్నారు. కాగా ఇక్కడ సరైన మార్గాల్లో వెళ్లకపోవడం వల్ల కెసిఆర్ సర్కారుకు భారీగా నష్టం జరిగిందన్నారు. అటు కాంపిటేటివ్ బిడ్డింగ్‌లో హైదరాబాద్‌లోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిహెచ్‌ఈఎల్ 2013–2014లో 88 శాతం ముందుంటే ... తరువాత ప్రభుత్వ అసమర్ధత వల్ల అది జీరో కు పడిపోయిందని విద్యుత్ రఘు ఆరోపించారు. కాగా అప్పట్లోనే బిహెచ్‌ఈఎల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ పై కాగ్ కూడా స్పష్టమైన రిపోర్టును ఇచ్చిన అంశాన్ని జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మూడేళ్లలో పూర్తి కావలసిన ప్రాజెక్టులు తొమ్మిదేళ్లు అవుతున్నా యాదాద్రి, భద్రాద్రి లాంటివి పూర్తి కాలేదన్నారు.

భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌లో సబ్ క్రిటికల్ టెక్నాలజీ అనేది రాష్ట్ర ప్రభుత్వం ఛాయిస్ కాదు అని విద్యుత్ రఘు తెలిపారు. 2010లో తయారు చేసుకున్న పలు విద్యుత్ యంత్రాలను టెక్నాలజీని బిహెచ్ఇఎల్‌పై ప్రభుత్వం ఓ ఆరేళ్ల తర్వాత బలవంతంగా రుద్దారని, భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావన్నది తమ అభిప్రాయం అని వివరించామన్నారు. గోదావరిలో ఫ్లడ్ ఎక్కువైతే భద్రాద్రిపై ప్రభావం పడే అవకాశం ఎక్కవగా ఉంటుందని, ఇలాంటి సాంకేతికపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకోకుండా భద్రాద్రి నిర్మాణం చేయడం సరి కాదు అన్నారు. అది .సరైన లొకేషన్ కూడా కాదు అని తెలిపామన్నారు. యాద్రాద్రీ పవర్ ప్లాంట్ లోకేషన్ వల్ల రవాణా చార్జీల భారం ఎక్కువగా పడుతుందన్నారు. పర్యావరణ అంశాలను లెక్క చెయ్యకుండా భద్రాద్రి నిర్మాణం మొదలు పెట్టారంటే తెలంగాణకు ఎంత నష్టమో ఆలోచించాలన్నారు. కాంపితేటివ్ బిడ్డింగ్‌లో రేటు తక్కువ అయ్యే అవకాశం ఉండేదని ..కానీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం అలా చెయ్యలేదన్నారు. తెలంగాణ వచ్చాక 2016లోనే తాము ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మా అభ్యంతరాలను రెగ్యులేటరీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అప్పుడే కమిషన్ పిపిఎ చేయమంటే 7 ఏళ్లుగా చెయ్యలేదన్నారు.

# అక్రమాలు జరగకపోతే భయమెందుకు

### మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిలకు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి.వినోద్‌రెడ్డి ప్రశ్న
### విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణంపై చర్చకు సవాల్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలలో అక్రమాలు జరగలేదంటున్న మాజీ సిఎం కెసిఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి విద్యుత్ కమిషన్ ముందుకు రావడానికి ఎందుకు భయపడుతున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి.వినోద్‌రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఉందని, వాటిని రుజువు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బిఆర్‌ఎస్ నాయకులు చర్చకు రావాలని సవాల్ చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ జాతీయ కోఆర్డినేటర్ సి.దామోదర్‌రెడ్డితో కలిసి వినోద్ రెడ్డి మాట్లాడారు. వినోద్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్‌ల నిర్మాణం, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవకతవకలు ప్రజలకు తెలియాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యుత్ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి కమిషన్ వేయాలని అసెంబ్లీలో కోరారని ఆయన అన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్‌ల నిర్మాణ అంచనా వ్యయం వేల కోట్ల పెరిగాయని, ఏడేళ్ల గడిచినా నేటికీ అవి పూర్తి కాలేదని దామోదర్‌రెడ్డి అన్నారు. విద్యుత్ సంక్షోభం అని చెబుతున్న బిఆర్‌ఎస్ నాయకులు రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేసి మార్వా పవర్ ప్లాంట్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఎలా చేసుకుంటారని ఆయన ప్రశ్నించారు.

**కెసిఆర్ భయంతోనే కమిషన్‌పై ఎదురుదాడి**

మాజీ సిఎం కెసిఆర్ భయంతోనే కమిషన్ అడిగిన వివరాలను ఇవ్వకుండా లేఖల పేరుతో పవర్ కమిషన్‌పై ఎదురు దాడి చేస్తున్నారని దామోదర్‌రెడ్డి అన్నారు. కేంద్ర చట్టం ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కమిషన్ ఏర్పాటు చేసిందని, కమిషన్ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా కెసిఆర్ లేదా ఎవరు మాట్లాడినా చట్టంలోని 10ఎ సెక్షన్ ప్రకారం శిక్షార్హులని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో భాగస్వాములైన అధికారులు సమాచారం ఇవ్వాలని 25 మంది అధికారులను కమిషన్ కోరిందని, అందులో భాగంగా మాజీ సిఎం కెసిఆర్‌కు కూడా లేఖ రాసిందని, నోటీసులు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంత పెద్దపెత్తున విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, విద్యుత్ సరఫరాకు టెండర్లు పిలవకుండా వేల కోట్ల ఒప్పందాలు ఎలా చేసుకుంటారని, ప్రజాధనాన్ని ఎలా చెల్లిస్తారని ఆయన ప్రశ్నించారు.



# కెసిఆర్‌పైన బురద జల్లేందుకే విచారణ కమిషన్లు

### రూ.6 వేల కోట్ల నష్టంజరిగిందనడం అబద్ధం: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, కెసిఆర్‌పైన బురద జల్లాలన్న స్వార్థ రాజకీయాతోనే కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్లను ఏర్పాటు చేసిందని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి ఆరోపించారు. రూ.6వేల కోట్ల నష్టం అన్న కథనాల్లో వాస్తవం లేదని, పూర్తి అబద్ధమని ఖండించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణ కమిషన్‌కు అంగీకరించి ఉం డాల్సింది కాదని, కెసిఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని గుర్తించి, ప్రభుత్వం మీడియాకు లీకులను ఇస్తుందని ఆరోపించారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందంతో రూ.ఆరువేల కోట్ల నష్టం జరగలేదని, పైగా అంతకు మించి లాభం జరిగిందని వివరించారు. 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్ ఘడ్‌కు రూ.7వేల కోట్లను చెల్లిస్తే రూ.6వేలకోట్ల దుర్వినియోగం ఎలా అవుతుందని ప్రశ్నించారు.నాడు ఛత్తీస్‌గడ్ నుంచి రూ.3.90లకు యూనిట్ విద్యుత్ కొనకముందు మార్కెట్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ.17లకు కొనుగోలు చేసే వాళ్ళమన్నారు. ఈఅంశాలపైన కోదండరాం సూటిగా సమాధానం చెప్పాలని, డొంక తిరుగుడుగా మాట్లాడొద్దని డిమాండ్ చేశారు. ఆయన దొంగలతో చేతులు కలిపి తన ఈర్ష్యను చాటుకుంటున్నారని, కోదండరాం చిన్న పదవి కోసం ఆశ పడి దొంగలకు మద్దతు పలుకుతున్నారని మండిపడ్డారు. బండి సం జయ్ తెలివి తక్కువతనం, మూర్ఖత్వంతో మాట్లాడుతున్నారన్నారు. మణుగూరు విద్యుత్‌తో హైదరాబాద్‌లో విద్యుత్ కోతలు పోయి, జెనరేటర్లు బంద్ కావడంతో ఎంత మేలు జరిగిందో ప్రజలు ఆలోచించుకోవాలని కో రారు. ఎక్కడో నాలుగు కిలోల బొగ్గు ఎక్కువ అయి పొగ ఎక్కువ వస్తే, ఇక్కడ లక్షల మంది ఆరోగ్యాలు కాపాడలేదా అని అన్నారు. గతంలో యాదాద్రి విద్యుత్ కేం ద్రంను బంద్ చేయిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రోషం ఉంటే , యాదాద్రి విద్యుత్ ప్రారంభోత్సవానికి వెళ్లకూడదన్నారు.కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే,తెలంగాణ లేకుండా చేయాలని,తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, వారి పదవుల్లో ప్రతి అక్షరంలో కెసిఆర్ పేరు ఉన్నదని చెప్పారు. నల్లగొండ జిల్లాలో విద్యుత్ కేంద్రం ఎందుకు పెట్టారని ఎవరైనా ప్రశ్నిస్తే చెప్పుతో కొడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు.

# దోస్త్ రెండవ దశలో 41,533 సీట్ల భర్తీ

### ఈనెల 19 నుంచి జులై 2 వరకు మూడవ దశ షెడ్యూల్
### జులై 15 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్:'దోస్త్2024' రెండవ దశలో మొత్తం 41,533 సీట్లను భర్తీ చేశారు. అత్యధికంగా కామర్స్ సబ్జెక్ట్‌లో 14,012 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలను దృష్టిలో పెట్టుకుని దోస్త్2024 మూడవ దశ అడ్మిషన్ షెడ్యూల్‌ను సవరించారు. ఈనెల 19 నుంచి జులై 2 వరకు మూడవ దశ అడ్మిషన్లను చేపట్టనున్నారు. జులై 15 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభంకానున్నాయి. దోస్త్ 2024 రెండవ దశలో మొత్తం 41,533 అభ్యర్థులకు సీట్లను కేటాయించినట్టు ఉన్నత విద్య ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యా ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి వెల్లడించారు. మొదటి ప్రధాన్యత ద్వారా 28,838 సీట్లను కేటాయించగా, రెండవ ప్రధాన్యత, ఇతర ప్రధాన్యత ద్వారా 12,695 సీట్లను కేటాయించారు. చాలా తక్కువ వెబ్ ఆప్షన్ ఇచ్చిన నేపథ్యంలో 3270 అభ్యర్థులకు సీట్లను కేటాయించలేదు. రెండవ దశలో 29,707 అభ్యర్థులు నమోదు చేసుకోగా, ఆధార్ అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా 26,620 మంది ,అలాగే దోస్త్ యాప్, టి యాప్, మీసే కేంద్రాల ద్వారా నమోదు చేసుకున్నారు. రెండవ దశలో మొత్తం 44,803 అభ్యర్థులు ఆప్షన్లను ఎంపిక చేశారు. సీటు పొందిన విద్యార్థులు రూ.500 లేదా రూ.1000లను చెల్లించి ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటును రిజర్వ్ చేసుకోవాలని సూచించారు. అయితే ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని అభ్యర్థులు సీటును కోల్పోతారని , దోస్త్‌లో రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని ఉన్నత విద్యా మండలి స్పష్టం చేసింది. మూడవ దశ కేటాయింపుల తర్వాత జులై 8 నుంచి 12వ తేదీ వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఒక వేళ కాలేజీకి రిపోర్ట్ చేయడంలో విఫలమైతే వారికి కేటాయించిన సీటును కోల్పోతారు.

**మూడవ దశ అడ్మిషన్ షెడ్యూల్**

మూడవ దశ రిజిస్ట్రేషన్ (రూ.400 రుసుముతో) : ఈనెల 19 నుంచి జులై 2
వెబ్ ఎ ంపిక : ఈనెల 19 నుంచి జులై 3
సర్టిఫికెట్ల ధృవీకరణ :జులై 2
మూడవ దశ సీట్ల కేటాయింపు : జులై 6
ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ : జులై 7 నుంచి 11వ తేదీ వరకు
మొదటి, రెండు, మూడవ దశ కళాశాలల రిపోర్టింగ్ : జులై 8 నుంచి 12వ తేదీ వరకు ఓరియెంటేషన్ : జులై 10 నుంచి 12వ తేదీ, మొదటి సెమిస్టర్ తరగతుల బోధన ప్రారంభం: జులై 15

## వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ పోటీని స్వాగతిస్తున్నాం

* టి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వయనాడ్ నుంచి కాంగ్రెస్ తరపున ప్రియాంక గాంధీ పోటీ చేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని టి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రజలు అంత ఈ విషయంలో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రియాంకని చూస్తే వారి నాయనమ్మ ఇందిరమ్మ ను చూసినట్టు అనిపిస్తుందన్నారు. ప్రియాంక గాంధీ లోక్ సభలో అడుగు పెట్టాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రియాంక, రాహుల్‌లు కలిస్తే ఒక దేశంలోనే అత్యధిక మెజారిటీతో ఆమె గెలుస్తారు అని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో చేసిన పర్యటనలు ప్రధాని మోడీ వెన్నులో చలి పుట్టించాయన్నారు. ఇప్పుడు మరో సారి రాహుల్, ప్రియాంకలు లోక్ సభలో అడుగుపెడితే మోడీకి వణుకు పుట్టడం ఖాయమన్నారు. ఇప్పటికే ఆర్‌ఎస్ఎస్ నాయకులు ప్రధాని మోడీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఎన్నికలు అంటూ వస్తే కాంగ్రెస్ విజయా న్ని సాధించడం ఖాయమన్నారు. మధ్యంతర ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ధీమా వ్యక్తం చేశారు.

### బివరేజ్ కార్పొరేషన్ తప్పుడు నిర్ణయాల వల్ల
# ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖకు చెడ్డపేరు

### ఎక్సైజ్ శాఖపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ బివరేజ్ కార్పోరేషన్ తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖకు చెడ్డ పేరు వస్తుందని, కీలకమైన బాధ్యతల్లో ఉన్నవారు ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయంలో అబ్కారీ శాఖపై సుధీర్ఘంగా నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇటీవల ఎక్సైజ్ శాఖలో చోటు చేసుకున్న పరిణామాలపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల స్వంత నిర్ణయాల వల్ల ఎక్సైజ్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిందని, దీని వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అన్నారు. మద్యం కంపనీల అనుమతుల వ్యవహారంలో ప్రభుత్వ దృష్టికి తీసుకురాకుండా బివరేజ్ కార్పోరేషన్ అధికారులు ఎలా విధివిధానాలు ఖరారు చేస్తారని మండిపడ్డారు. దీనిపై సంజాయిషీ ఇవ్వాలని, విచారణ జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఎండి ఇ.శ్రీధర్, బ్రూవరీస్ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహంను మంత్రి జూపల్లి ఆదేశించారు. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం సరఫరా, కల్తీ కల్లు, గుడుంబా, గంజాయి తదితర తయారీ, సరఫరా, అమ్మకాలపై నిరంతర నిఘాను పెట్టాలని, ఉక్కుపాదంతో డ్రగ్ మాఫియాను అణిచివే యాలనే కృతనిశ్చయంతో సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దీనిపై సీయం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. తయారీదారులు, సరఫరాదారులు, విక్రేతలు, సప్లయర్ నెట్ వర్క్ జాబితా తయారు చేసి డాటా బేస్ తయారు చేయాలని దిశానిర్ధేశం చేశారు. తరచుగా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో, పోలీసు శాఖ సమన్వయంతో ఎక్సైజ్ శాఖ అధికారులు పని చేయాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. సాంకేతికను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు మీడియా, సోషల్ మీడియా, దియేటర్లలో ఆడియో, వీడియోలో రూపంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశాలు నిర్వహించాలని వారిలో అవేర్నెస్ తీసుకురావాలని వెల్లడించారు. మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టేందుకు మరింత నిఘా పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంప్లాయ్ ఫ్రెండ్లీ అని , ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్, ఎండి ఇ.శ్రీధర్, అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, బ్రూవరీస్ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహం, ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్లు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు భర్తీ చేయడం బిఆర్‌ఎస్‌కు ఇష్టం లేదా?

### మాజీ మంత్రి హరీశ్ రావు సమాధానం చెప్పాలి
### ఎంఎల్‌సి, కాంగ్రెస్ సీనియర్ నేత టి. జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయడం బిఆర్‌ఎస్‌కు ఇష్టం లేదా మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పాలని ఎంఎల్‌సి, కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ పది సంవత్సరాలు యువత జీవితాలతో బిఆర్‌ఎస్ చెలగాటం ఆడి oదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో ఒక్కగ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేదన్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారంపరీక్షలు ఉంటాయన్నారు. ఇష్టానుసారం మా ర్చడానికి ఉండదన్నారు. ఆరు నెలలో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. కెసిఆర్ నిర్ణయంతో విద్యుత్ శాఖపై రూ. 40,000 కోట్ల ఆర్థిక భారం పడిందని చెప్పారు. కమిషన్‌ల కోసం కక్కుర్తి పడి ఎక్కువ పైసలు పెట్టి విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భారం అవుతుందని అప్పుడే చెప్పామన్నారు. అప్పటి ప్రభుత్వం వినలేదన్నారు. బొగ్గు ఉత్పత్తి అయ్యే చోట పవర్ ప్లాంట్‌లు పెట్టాలి కానీ దామరచర్లలో ఎందుకు పవర్ ప్లాంట్ పెట్టారని మాజీ సిఎం కెసిఆర్‌ను జీవన్ రెడ్డి నిలదీశారు. విద్యుత్ శాఖ లో జరిగిన అవినీతి కెసిఆర్ మెడకు చు ట్టుకుటుందన్నారు. అందుకే హరీశ్ అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని దుయ్యబట్టారు.రాష్ట్రాన్ని మొత్తం అప్పుల్లోకినెట్టిఇప్పుడు పనులు చేయండి అంటే ఎట్లా అని ప్రశ్నించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత ప్రభుత్వం ఆర్టిజన్లుగా గుర్తించిన విద్యుత్ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగంలోని 22 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సబ్ స్టాండర్డ్ రూల్స్ తీసుకొచ్చి ఆర్టిజన్లుగా గుర్తించి వారికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వీరందరూ ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న ప్రయోజనాలలో ఏ ఒక్కటి కూడ పొందలేకపోతున్నారని తెలిపారు. తక్షణమే 22 వేల మంది విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని రుద్రమ దేవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణిలో 607 దరఖాస్తులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 607 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్యతో పాటు పలువురు అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 607 దరఖాస్తులు, అత్యధికంగా రెవెన్యూ సమస్యలకు సంబంధించి 176దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా హౌసింగ్ 58 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖ 54, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ 36, హోంశాఖ 62 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి221 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## రెండు రియర్ సంస్థలకు రెరా షోకాజ్ నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రెరా' నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడిన సోనెస్టా ఇన్ఫినిటి, హస్తినా రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు 'రెరా' అథారిటీ తెలిపింది. ఈ మేరకు మంగళవారం ప్రకటనలో విడదల చేశారు.సొనెస్టా ఇన్ఫినిటీ ప్రమోటర్, గచ్చిబౌలి లోని జయభేరి పైన్ కాలనీలో స్కై విల్లాస్ నిర్మాణాలకు 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా సోషల్ మీడియా ద్వారా బ్రోచర్ విడుదల చేసి ప్రచార నిర్వహించందని పేర్కొంది. అదే విధంగా హస్తినా రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్స్ 'బ్రిస్సా' ప్రాజెక్టు పేరుతో శ్రీశైలం హైవే సమీపములోని కడ్తాల్ టౌను ఫార్మా సిటీ వద్ద 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుంబనే సోషల్ మీడియా ద్వారా బ్రోచర్ విడుదల చేసి వెబ్‌సైట్, సోషల్ మీడియా ద్వారా ప్రజలను, కొనుగోలుదారులను ఆకర్షించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం 'రెరా' అథారిటి దృష్టికి రావడంతో ఈ రెండు ప్రాజెక్టులకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వెల్లడించింది. వారం రోజులలోగా సంజాయిషి సమర్పించాలని ఆదేశించినట్లు అథారిటి తెల్పింది.ఇళ్లు, ఫ్లాట్లు కొనలకునేవారు 'రెరా' రిజిష్టర్డ్ ప్రాజెక్టులలో మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రీలాంచ్ ఆఫర్లు, మోసపూరిత ప్రకటనలు నమ్మి మోసపోరాదని 'రెరా' అథారిటీ విజ్ఞప్తి చేసింది.

## మెట్రో లైన్ విస్తరించాలని వినతి పత్రం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పటాన్ చెరువు వరకు మెట్రో రైలు లైన్‌ను పొడిగించాలని బిజెపి సీనియర్ నాయకులు మెదక్ ఎంపి రఘునందన్ రావు మెట్రో రైలు ఎండి ఎన్‌విరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ండవ దపా మెట్రో లైన్ విస్తరణలో భాగంగా పటాన్ చెరు వరకు పొడిగించాలని కోరుతూ మంగళవారం రఘునందన్‌రావు మైట్రోరైలు ఎండిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల నియోజవర్గం ప్రజలకు ఇచ్చిన హామి మేరకు మొదటి విడుతగా పటాన్ చెరు వరకు మెట్రో రైలు లైన్‌ను పొడింగించాలని మెట్రో రైలు ఎండిని కోరినట్లు చెప్పారు.

**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నం. 08743-232428

ఆర్.సి.నం.డి4/323/2024 | ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన | ది.08.06.2024

ఈ దేవస్థానము నందు (1) ది: 01.07.2024 నుండి ది: 30.06.2025 వరకు ఒక సం.ర కాలమునకు శ్రీస్వామి వారి సేల్స్ ప్రసాదములు తయారు గావించి కౌంటర్లకు పంపుటకు, (2) ది: 01.09.24 నుండి ది: 31.08.25 వరకు అవసరమైన పూలు సరఫరా, (3) ది: 16.07.2024 నుండి ది: 15.07.2025 వరకు పూజాద్రవ్యములు మరియు (4) ది. 16.07. 2024 నుండి ది: 15.07.2025 వరకు నిత్యకళ్యాణ వస్త్రములు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్లోడ్ తేది:** 18.06.2024 ఉదయం గం.11.00ల నుండి, **టెండరు దాఖలు చేయు చివరి తేది:** 27.06.2024 ఉదయం గం.11.00 వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 27.06.2024 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 27.06.2024 మధ్యాహ్నం గం. 12.00లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- యల్.రమాదేవి,
కార్యనిర్వహణాధికారి.

DIPR R.O. No. : 780-PP/CL/ADVT/1/2024-25 Date: 18-06-2024

తెలంగాణ ప్రభుత్వం
**ఫారం -VII**
స్పెషల్ కలెక్టర్ (ఎల్ఏ) & కమిషనర్ కార్యాలయం, జిహెచ్ఎంసి, హైదరాబాద్
(చట్టం 30/2013లోని నిబంధన 25లోని ఉప నిబంధన (1) సెక్షన్ 19(1) చూడండి)
**ప్రకటన**

గెజిట్ నెం.జిహెచ్ఎంసి-123 తేది: 07-06-2024
నెం.సి/191/2005 తేది: 07-06-2024

తెలంగాణ ప్రభుత్వము / స్పెషల్ కలెక్టర్, ఎల్ఏ & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారు షాహర్-ఇ-హైదరాబాద్ (గ్రా), బహదూర్‌పురా (మం), హైదరాబాద్ జిల్లాలో మొత్తం 303.40 చ.గజాల విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా చార్మినార్ నుండి ఫలక్‌నుమా వరకు ప్రతిపాదిత సవరించిన 80'00" వెడల్పు రోడ్డు కోసం కావలసి ఉందని భావిస్తున్నారు.

కావున పైన తెలిపిన ప్రాజెక్టు నిర్మాణమునకు షాహర్-ఇ-హైదరాబాద్ (గ్రా), బహదూర్‌పురా (మం), హైదరాబాద్ జిల్లాలో భూముల విస్తీర్ణం సుమారు 303.40 చ.గజాల విస్తీర్ణం గల ప్రామాణిక కొలతలు గల భూమి కొద్దిగా ఎక్కువ లేదా తక్కువ గల సేకరణ కోసం ప్రతిపాదించడమైనదని తెలియజేయడమైనది. దాని యొక్క వివరణాత్మక వివరణ ఈ దిగువ విధంగా ఉన్నాయి.

| 1 | 2 | | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 87 / 88 | ఎ / ఎ | 217 / 217 | యజమాని | పట్టా | 32.56 | 16.56 / 16.00 | మహమూద్ బిన్ మహమూద్ 23-1-1032& 23-1-1033 | 23-1-1034 | రోడ్డు | లేన్ | రోడ్డు | - | - | - | - |
| 2 | 86 | ఎ | 217 | 18.88 | పట్టా | 18.88 | 17.34 | విజయ్‌కుమార్, దశరథ్ రామస్వామి 23-1-1034 | 23-1-1035 | 23-1-1033 | పొరుగు వారు | రోడ్డు | - | - | - | - |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | | | | 314.86 | 303.40 | | | | | | | | | |

సం/- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఏ, జిహెచ్ఎంసి, హైదరాబాద్
సం/- స్పెషల్ కలెక్టర్ (ఎల్ఏ) & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్
DIPR Ro.No.49/LA-PP/Agency/advt-1/2024-25

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (ఎల్ఏ) శాఖ
జిల్లా కలెక్టర్ :: మహబూబ్‌నగర్
ఫారం-VII డిక్లరేషన్
(చట్టం 30/2013 లోని సెక్షన్ 19(1) మరియు రూల్ 25 లోని సబ్ రూల్ (1)ని చూడుము)

నెం. Rev/G1/LAG/0002/2022-G-Section తేది: 15.06.2024

మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల నీటిపారుదల పథకం కింద గల ఘనపూర్ బ్రాంచ్ పంపిణీ కాలువలో 2.406 కి.మీ నుండి 5.350 కి.మీ వరకూ మరియు 6.250 కి.మీ నుండి 7.210 కి.మీ వరకూ మహబూబ్‌నగర్‌జిల్లా అడ్డకల్ మండలంలోని కందూరు గ్రామంలో డిస్ట్రిబ్యూటరీ-13 కు ప్రజా ప్రయోజనాల నిమిత్తం మొత్తంగా ఎ॥ 20.17 గుంటల భూమి అవసరం అవుతుందని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టరేట్‌కు గోచరించుచున్నది.
అందువల్ల ప్రామాణిక కొలతల ప్రకారం పైన పేర్కొన్న ప్రాజెక్టు నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో వంచుమించుగా ఎ॥ 20.17 గుంటల భూమి సేకరణకు ఈ క్రింద పేర్కొన్న వివరణాత్మకమైన సమాచారంతో ప్రకటన చేయబడినది.

గ్రామం : కందూర్ మండలం : అడ్డాకల్ జిల్లా : మహబూబ్‌నగర్

| క్ర.సం. | సర్వే నెం. | మెట్ట/తరి | భూమి రకం | విస్తీర్ణం | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 719 | మెట్ట | పట్టా | 0.04 | వంగూరు చిన్నా వెంకటయ్య తండ్రి చిన్నయ్య | 710 | 716/1 | 716/7 | 754 | | |
| 2 | 754 | మెట్ట | పట్టా | 0.19 | వంగూరు చిన్నా వెంకటయ్య తండ్రి చిన్నయ్య | 753 | 716/1 | 719 | 755 | | |
| 3 | 754 | మెట్ట | పట్టా | 0.15 | వంగూరు మన్యంకొండ తండ్రి శాంతన్న | 753 | 716/1 | 719 | 755 | | |
| 4 | 754 | మెట్ట | పట్టా | 0.05 | వంగూరు బాలకొండయ్య తండ్రి పెద్ద వెంకటయ్య | 753 | 716/1 | 719 | 755 | | |
| 5 | 754 | మెట్ట | పట్టా | 0.07 | ఆకులవోని వెంకటమ్మ భర్త రాములు | 753 | 716/1 | 719 | 755 | | |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 74 | 805 | మెట్ట | పట్టా | 0.06 | లంబాడి గోపాల్ తండ్రి లక్ష్మయ్య | 802 | VB | 784 | 804 | | |
| 75 | 805 | మెట్ట | పట్టా | 0.06 | జె.శ్రీను తండ్రి గోపాల్ | 802 | VB | 784 | 804 | | |
| 76 | 806 | ID | పట్టా | 0.11 | పి.దాదెన్న తండ్రి వెంకటయ్య | 807 | 806 | 805 | VB | | బోర్ |
| 77 | 806 | ID | పట్టా | 0.07 | ఆంజనేయులు తండ్రి కె.గాలెన్న | 807 | 806 | 805 | VB | | బోర్ |
| 78 | 806 | ID | పట్టా | [illegible] | [illegible] | 807 | 806 | 805 | VB | | |
| 79 | 806 | ID | పట్టా | 0.07 | కుమ్మరి బజ్జన్న తండ్రి గాలెన్న | 807 | 806 | 805 | VB | | |
| 80 | 806 | ID | పట్టా | 0.20 | కుమ్మరి బదేన్న తండ్రి బజన్న | 807 | 806 | 805 | VB | | |
| 81 | 806 | ID | పట్టా | 0.12 | పి. నర్సిములు తండ్రి వెంకటయ్య | 807 | 806 | 805 | VB | | |
| 82 | 806 | ID | పట్టా | 0.12 | కృష్ణయ్య తండ్రి వెంకటయ్య | 807 | 806 | 805 | VB | | |
| | | | మొత్తం: | 20.17 | | | | | | | |

2013వ సంవత్సరంనాటి నెంబర్ 30 చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం ఈ విషయంలో ఆసక్తిగల సంబంధిత వ్యక్తుల అభ్యంతరాలను విని చేసిన విచారణకు అనుగుణంగా ఈ ప్రకటన చేయడమైనది. భూసేకరణ చేసినందుకుగాను ఏ ఒక్క కుటుంబానికీ పునరావాసం కల్పించవలసిన అవసరం లేదు.
పైన పేర్కొన్నవిధంగా సేకరించిన సదరు భూమిలోపల లేదా సంబంధిత భూమి లోపల ఏదో ఒక భాగంలో గానీ బొగ్గు గనులు, రాతి ఇనుము, పలకరాయి లేదా ఇతర ఖనిజాలు ఉన్నట్లయితే ఈ విధమైన గనులు, ఖనిజాలున్న భాగాలను ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అవసరాల మేరకు మాత్రమే తవ్వితీయబడును లేదా తొలగించబడును.
ఈ మేరకు మహబూబ్‌నగర్ నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ, పునరావాసం మరియు పునఃపరిష్కార కార్యాలయం యూనిట్-2 నందు సిద్ధంగా ఉంచబడిన ఈ భూమి తాలూకూ ఒక ప్రణాళికను కార్యాలయం పనిదినముల యందు తనిఖీ చేసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎల్ఏ ఆర్&ఆర్ యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మహబూబ్‌నగర్
ఆమోదించినవారి సంతకం జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్
DIPR RO NO. 59/LA/PP/Advt/Pub/2024-25

ప్రజాపక్షం
బుధవారం, జూన్ 19

# మానవ తప్పిదం వల్లే విషాదం

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలాంగ్ జిల్లా జల్పాయిగురి సెక్షన్‌లో రంగపాణి–చత్తార్ హాట్ రైల్వే స్టేషన్‌ల మధ్య సిగ్నల్ వద్ద ఆగివున్న రైలు నెం.13174 అగర్తలా–సీల్దా కాంచన్‌జుంగ్ ఎక్స్‌ప్రెస్‌ను వెనుకనుంచి వచ్చిన గూడ్స్ రైలు గుద్దిన ప్రమాదానికి పూర్తిగా మానవతప్పిదమే కారణమని ప్రాథమిక సమాచారం తెలుపుతోంది. ఈ ప్రమాదంలో ఇద్దరు రైల్వే కార్మికులు సహా 9 మంది మృతి చెందారు. 32 మందికి స్వల్పగాయాలయ్యాయి. ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక భాగంలో గార్డ్ బోగి, సరుకుల బోగీ ఉన్నందున ప్రాణనష్టం తక్కువగా ఉంది. ఎక్స్‌ప్రెస్ రైలు కోచ్‌లు నాలుగు, గూడ్స్ వ్యాగన్‌లు ఐదు పట్టాలుతప్పి చెల్లాచెదరయ్యాయి. 2023 జూన్ 2న ఒడిశాలోని బాలసోర్‌లో బహనగ బజార్ స్టేషన్ వద్ద నిలిచివున్న గూడ్స్‌రైలును అతివేగంగా వచ్చిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ వేగంగా ఢీకొట్టిన ప్రమాదంలో మొత్తం 296 మంది ప్రయాణీకులు మృత్యువాతపడ్డారు. 1200 మంది క్షతగాత్రులైనారు. ఎక్స్‌ప్రెస్ రైలు వేగానికి దాని 21 కోచ్‌లు చెల్లాచెదరుకాగా వాటిలో మూడు మరోలైన్‌లో వస్తున్న బెంగళూరు –హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను గుద్దుకున్నాయి. భారత రైల్వేల చరిత్రలో ఇది రెండవ అతిపెద్దప్రమాదం.

జల్పాయిగురి సమీపంలో తాజా ప్రమాదం పూర్తిగా మానవ తప్పిదం. ఆ మార్గంలో కొంత దూరం సిగ్నలింగ్ వ్యవస్థ పనిచేయటంలేదని ఉదయం 5.50 గంటలకు కనుగొన్నారు. టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది త్వరగానే దాన్ని సరిదిద్దుతారని భావించిన అధికారులు దాన్ని ఎక్కువ సమయం పట్టే సమస్యగా ప్రకటించలేదు. అందువల్ల రెడ్ సిగ్నల్ కనిపించిన స్టేషన్నిటినీ దాటుకుంటూ వెళ్లవచ్చునని రంగపాణి స్టేషన్ మాస్టర్ లోక్ పైలెట్‌కు ట్రావెల్ అథారిటీ (టిఎ. 912) ఇచ్చారట. అది అలా ఎన్ని స్టేషన్‌లు దాటవచ్చునో జాబితా ఇచ్చారట. ప్రమాదం జరిగిన స్టేషన్ కూడా వాటిలో ఉంది. అంతకుముందు కాంచన్‌జుంగ్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్‌కు కూడా అటువంటి అథారిటీ ఇచ్చారట. ఆటోమెటిక్ బ్లాక్ వ్యవస్థపనిచేస్తున్నందున ఏడురైళ్లకు రెడ్‌సిగ్నల్ దాటేందుకు పేపర్ ట్రావెల్ ఉత్తర్వు జారీచేశారని చెప్పబడుతున్నది. అయితే సమస్య ఎలా ఎదురైంది? ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉన్నందున విధించిన వేగం పరిమితిని గూడ్స్ రైలు పాటించకపోవటం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక నిర్ధారణ తెలియజేస్తున్నట్లు రైల్వే బోర్డు సోమవారం ఉదయం ప్రకటించింది. 15 కెఎంపిహెచ్ వేగంతో ప్రయాణ అనుమతికి రూల్సు అనుమతిస్తాయి. అయితే గూడ్స్ అంతకుమించిన వేగంతో ప్రయాణించినందున అంతకు ముందు వెళ్లి ఆగివున్న ఎక్స్‌ప్రెస్ రైలును గుద్దుకుంది. రైల్వేల నిర్వాహణ పట్ల గత 10 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి, ప్రాణాలు పోతున్నాయని ప్రతిపక్షాలు విమర్శించాయి. ప్రత్యేక బడ్జెట్‌తో డిపార్టుమెంట్‌గా పనిచేస్తున్న రైల్వేలకు ఆ ప్రత్యేకతను మోదీ ప్రభుత్వం రద్దుచేసింది. హంగామా, పటాటోపం పెరిగి నిర్వహణ, మౌలిక వసతుల పట్ల శ్రద్ధ తగ్గింది. 'వందేభారత్' రైళ్లు, స్టేషన్స్‌లో మోదీ బొమ్మతో సెల్ఫీ సెంటర్ల ప్రచారంపై ఉన్న శ్రద్ధ సాధారణ పాసింజర్ రైళ్లపై లేకుండా పోయింది. వ్యక్తిగత జవాబుదారీతనం సన్నగిల్లింది. రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ కాలంలో రెండు పెద్ద ప్రమాదాలు జరిగినా ఒక్కసారి కూడా ఆయన బాధ్యత స్వీకరించలేదు. 1999లో గైశాల్ వద్ద అతిపెద్ద రైలు ప్రమాదంలో 285 మంది ప్రయాణీకులు మరణించిన విషాదానికి అప్పటి రైల్వే మంత్రి తమ నితీశ్ కుమార్ (బిహార్ ముఖ్యమంత్రి) పదవికి రాజీనామా చేశారు. అటువంటి నైతికత ఇప్పుడు కరవైంది.

# అయోధ్యలో కాషాయం ఎందుకు మసకబారింది?

**అయోధ్య అంతర్భాగంగా ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఓడిపోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీని కారణాలన్వేషిస్తూ 'ది హిందూ' పత్రికలో ఇషితా మిశ్రా క్షేత్రస్థాయి వాస్తవాలతో రాసిన వ్యాసం స్వేచ్ఛానువాదం.**


అయోధ్య రామమందిరం తరువాత పక్కనే అత్యంత ప్రజాదరణ కలిగిన పురాతన హనుమాన్ మందిరం ఉంది. ఆ మందిరం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ముందు ఒక యువతి నిలబడి తదేకంగా చూస్తోంది. అక్కడకు వచ్చే భక్తులు కొంత మంది రామతిలక్ సెల్ఫీ పాయింట్ వద్ద తమ ఫోటో తీయాలని కోరుతున్నారు. అయితే, ఆమె మందిరం వైపు చూస్తూ పదే పదే ఏడుస్తుంది. 'రామమందిరం ప్రాజెక్టులో భాగంగా కూల్చే వరకు మా ఇళ్ళు, షాపు ఇక్కడే ఉండేది. మా నాన్న బాధతో చనిపోయాడు. మా అమ్మ ఇప్పటికీ కోలుకోలేదు. ఆమె తన భర్తను, ఇంటిని, షాపును, మొత్తాన్ని కోల్పోయింద'ని ఆ 21 ఏళ్ళ యువతి కళ్లు తుడుచుకుంటూ చెబుతోంది. రెండేళ్ళ క్రితం 30 X 30 అడుగుల షాపు, ఇంటిని కూల్చేశారు. ఆ కుటుంబానికి అధికారులు రూ.1.95 లక్షలు పరిహారంగా ఇచ్చారు. కొత్తగా, షాపు ఇళ్ళు కట్టుకునేందుకు ఆ మొత్తం ఏ మాత్రం సరిపోదు. తమకు జీవనోపాధి కల్పించే షాపు, ఇల్లు కంటే సెల్ఫీ పాయింటే ఎందుకు ముఖ్యమో ఆమెకు అర్థం కావడం లేదు. రామ మందిరం వద్ద సెల్ఫీ పాయింట్ , రోడ్ల వెడల్పు, సుందరీకరణ కోసమే 10–15 ఇళ్ళను కూల్చివేశారు.

రామ మందిర నిర్మాణం 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి చేసిన వాగ్దానాలలో ఒకటి. దీని కోసం ఆర్‌ఎస్‌ఎస్ 1986లో తీర్మానం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ సాధారణ ఎన్నికలకు ముందు అట్టహాసంగా మందిరాన్ని ప్రారంభించారు. తదనంతరం దేశవ్యాప్తంగా వేలాది మందిని అయోధ్య దర్శనానికి ప్రత్యేక బస్సులు, రైళ్ళలో తరలించ్చారు. మందిర విజయ నినాదాన్ని సజీవంగా ఉంచేందుకే ఈ ప్రయత్నం. తద్వారా అబ్ కీ బార్ చార్ సౌ పార్ (ఈ సారి 400లకు పైగా సీట్లు) అనే రాజకీయ నినాదాన్ని తీసుకువచ్చారు.

ఫలితాలు ప్రకటించిన తరువాత బిజెపికి దేశవ్యాప్తంగా 240 స్థానాలే వచ్చాయి. ఫైజాబాద్ పార్లమెంటు స్థానాన్ని ఆ పార్టీ కోల్పోయింది. దీని పరిధిలోనే అయోధ్య ఉంది. 2020 నుండి మూడేళ్ళలో భక్తుల కోసం అయోధ్య పట్టణాన్ని సిద్ధం చేసేందుకు వందలాది దుకాణాలను కూల్చివేశారు. సుప్రీం కోర్టు 2019లో వివాదాస్పద స్థలానికి సంబంధించి ఇచ్చిన తీర్పులో బాబ్రీ మసీదును కూల్చివేసిన ప్రాంతాన్ని రామ జన్మభూమి మందిర నిర్మాణానికి ట్రస్టుకు ఇవ్వాలని ఆదేశించింది. అలాగే మసీదు నిర్మాణానికి ఐదు ఎకరాలు కేటాయించాలని కూడా ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. కానీ, ఇప్పటి వరకు అనేక ఆటంకాల కారణంగా ముస్లిం సముదాయం మసీదును నిర్మించుకోలేకపోయింది.

"అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసాక, రాజకీయ లబ్ది కోసం రాముడి పేరును వాడుకున్నప్పటికీ ఫైజాబాద్‌లో బిజెపి ఇబ్బందికరమైన ఓటమి చవి చూసిందని, తన పేరుతో లూటీ, వేధింపులు, ప్రజలను మోసం చేయడంపై భగవాన్ రాముడు కూడా వారికి హెచ్చరిక చేసినట్లు అనిపిస్తోందని సునీల్ కుమార్ (42) అన్నారు. మందిరానికి దారి తీసే రామ పథం నిర్మాణం కోసం ఆయన షాపును కూడా కూల్చివేశారు. కుమార్, ఆయన కుటుంబ సభ్యులు బిజెపి మద్దతుదారులుగా ఉండేవారు. ఈసారి మాత్రం వారు సమాజ్‌వాదీ పార్టీకి ఓటు వేశారు. ప్రస్తుతం ఆయన రోడ్డు వెంబడి షాపు పెట్టుకుంటున్నప్పటికీ, తరచూ పోలీసులు ఖాళీ చేయిస్తుండడంతో జీవనం కష్టంగా మారింది.

తొమ్మిది సార్లు ఎంఎల్‌ఏగా గెలిచి, ఆరు సార్లు మంత్రిగా చేసిన సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవదేశ్ ప్రసాద్ ఇప్పుడు ఫైజాబాద్ కొత్త ఎంపి. ఈ స్థానం నుండి 2014 నుండి రెండు సార్లు వరుసగా గెలిచిన బిజెపి అభ్యర్థి లల్లూ సింగ్‌ను ఓడించాడు. తమ లాగే చాలా మంది ఈసారి బిజెపికి ఓటు వేయకపోవడమో లేదా అసలు ఓటు హక్కునే వినియోగించుకోకపోవడమో జరిగిందని, అందుకే రామ మందిరం భూమిలోనే ఆ పార్టీ ఓడిపోయిందని నందన్ శర్మ అన్నారు. ఆయన దేవుళ్ళ బొమ్మలు ముద్రించిన దుస్తులను తన షాపులో అమ్మేవాడు. షాపులు కూల్చివేయబడిన వారికి కొత్త స్థలం ఇస్తామని జిల్లా అధికార యంత్రాంగం చెప్పిందని, కాని అందుకు రూ.25 లక్షలు డిపాజిట్ చేయాలని చెప్పిందన్నారు. అంతే కాకుండా 20 ఏళ్ళ తరువాత తాము నిర్మించుకున్న షాపును కూడా తామే తీసుకుంటారని తెలిపారని, పేద వాళ్ళు ఎక్కడి నుండి రూ.25 లక్షలు తీసుకువస్తారని నందన్ శర్మ ప్రశ్నించారు. ఆ మొత్తాన్ని 20 ఏళ్ళలో ఎలా తిరిగి చెల్లించగలుగుతామని, ఆ తరువాత షాపును సైతం వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందని, దీంతో షాపును కూడా కోల్పోతామని వాపోయారు. ఇది అన్యాయమని, ఘోరమైన విధానమని ఆగ్రహంగా అన్నారు.


అవదేశ్ ప్రసాద్
ఫైజాబాద్ ఎం.పి

## జనరల్ సీట్లో గెలిచిన దళితుడు

ఫైజాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో దరియాబాద్, రుదౌలీ, బికాపూర్, అయోధ్య అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. 2019 సుప్రీం కోర్టు తీర్పు వచ్చాక జరిగిన ఎన్నికల్లో బిజెపి వాటిలో 4 అసెంబ్లీ స్థానాలలో గెలుపొందగా, మిల్కీపూర్ ఎస్‌సి రిజర్వుడు స్థానం నుండి అవదేశ్ ప్రసాద్ గెలిచారు. అదే అవదేశ్ ప్రసాద్ (77)ను ఫైజాబాద్ లోక్‌సభ స్థానం నుండి ఎస్‌పి తమ అభ్యర్థిగా ప్రకటించింది. 'న మథుర, న కాశీ, అబ్ కీ బార్ అవదేశ్‌పాసి' (మథుర, కాశీ కాదు, ఈ సారి అవదేశ్ పాసీ(పాసీ అనేది ఆయన కులం పేరు)) అనే నినాదాన్ని ఎస్‌పి విస్తృతంగా ప్రచారం చేసింది. ఈ నినాదం సమాజ్‌వాదీ పార్టీకి అద్భుతాలు చేసిందని, మందిరాన్ని ఆలంబన చేసుకొని హిందూత్వ కోటను బలోపేతం చేసుకోవాలనుకున్న కాషాయా పార్టీకి మందిర పట్టణంలోనే ఎదురుదెబ్బ తగిలిందని ఫైజాబాద్ పిజి కాలేజీలో హిందీ లెక్చరర్ అనిల్ సింగ్ వ్యాఖ్యానించారు.

అవదేశ్ ప్రసాద్ విజయం చాలా కీలకమైనదని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇక్కడ జనరల్ సీటులో తొలిసారి ఒక దళితుడు పోటీ చేసి, బిజెపిని ఓడించి, 54,567 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం ప్రాధాన్యత సంతరించుకున్నదని ఆయన వివరించారు. ఫైజాబాద్‌లో ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం, ఒబిసిల జనాభా 50 శాతానికి పైగా ఉండడాన్ని గమనిస్తే, అవదేశ్ ప్రసాద్ అద్భుతమైన అభ్యర్థి అని అన్నారు. ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల ప్రచార సభలో బిజెపి ఎంపి లల్లూ సింగ్ మాట్లాడుతూ కొత్త రాజ్యాంగం కోసం తమ పార్టీకి మూడింట రెండొంతుల మెజారిటీ కావాలని చేసిన ప్రసంగం వీడియో వైరల్ అయింది. దీంతో బహుజన సమాజం భయానికి గురైందని, తమకు రక్షణ ఉండబోదని అనుకున్నారని మిల్కీపూర్ అసెంబ్లీ పరిధిలో ఉండే జీతన్ రామ్ పాసీ అన్నారు. ఆ వీడియో బిజెపి పాలిట శరాఘాతంగా మారిందని, ఫైజాబాద్‌లో అగ్రకులాల వారంతా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై బిజెపికి ఓటేయాలని నిర్ణయించుకున్నారని, దీంతో బహుజనులు కూడా అధికార పార్టీని ఓడించేందుకు ఓటెయ్యాలని నిర్ణయించుకున్నారని చెప్పారు.

రామ జన్మ భూమిలో ఇప్పటికీ హిందూత్వ కొనసాగుతున్నదని ఎంపి అవదేశ్ ప్రసాద్ అంటున్నారు. తాను హిందువునే అని, తాను గెలిచినప్పుడు హిందూత్వ ఎలా ఓడిపోయినట్లు అవుతుందని ప్రశ్నించారు. తన తండ్రి పేరు దుఖీ రామ్, తాత పేరు రామ్ నావల్, తమ్ముడి పేరు రామ్ అవధ్, మామ పేరు రామ్ సేవక్ అంటూ వివరిస్తూ పోయాడు అవదేశ్ ప్రసాద్. తమ ఇళ్ళలో చాలా మంది పేర్లలో రాముడు ఉన్నాడని, తాను కేవలం రాముని వల్లే గెలిచానని, తన పేరుతో అన్యాయం చేయవద్దని బిజెపి వాళ్లకు రాముడు చెప్పదలిచాడని అన్నారు.

ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ ఎంపి లల్లూ సింగ్ ప్రజాజీవితంలో ఏ కార్యక్రమలో పాల్గొనడం లేదు. ఆయన తన ఓటమికి కారణాలు తెలుసుకునేందుకు బూత్ స్థాయి సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారు. నియోజకవర్గ ప్రజలకు మాత్రం ఆయనపై బలమైన అభిప్రాయాలే ఉన్నాయి. 'ఆయన ఎంపిగా ఉన్నప్పుడు దురుసుగా ప్రవర్తించేవారు. ఆయన ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదు. ఏదైనా సమస్యలతో ఆయన వద్దకు వెళ్తే, మా పట్ల అమర్యాదగా వ్యవహరించేవారు. అయోధ్య ప్రజలు నరేంద్ర మోదీని చూసి ఓటేసారే తప్ప నన్ను చూసి కాదని, మీకేదైనా సమస్య ఉంటే మోదీని వెళ్ళి కలవండి అని ఆయన ఒకసారి అనడం తనకు ఇప్పటికీ గుర్తుంది' అని మధ్య వయస్కుడైన రైతు నిరంజన్ పాండే అన్నారు. ఆయనకు కుస్మాహ గ్రామంలో ఒక ప్లాటు ఉంది. అయోధ్య విమానాశ్రయం కోసం ఆ ఊళ్ళో పెద్ద ఎత్తున భూమిని సేకరించారు. షాపులు, ఇళ్ళను కోల్పోతున్న తమ లాంటి వారంతా పరిహారం సరిపోవడం లేదని నాడు ఎంపిగా ఉన్న లల్లూ సింగ్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఒకటి రెండు గ్రామాల ఓట్లు వేయకపోయినా తనకు తేడా ఏమి లేదని లల్లూ సింగ్ తమతో అన్నారని రోడ్డు విస్తరణలో పాక్షికంగా షాపును కోల్పోయిన సునితా దేవి అన్నారు.

## రామమందిరం వార్డులో/ముస్లిం ఎన్నిక

టీ కొట్టు నడుపుతున్న మహ్మద్ నయీం బిజెపి ఓటమిపై ఏమాత్రం ఆశ్చర్యం వ్యక్తం చేయలేదు. 2023లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం రామ మందిరం నిర్మించిన రామ్ అభిరామ్ వార్డులో సుల్తాన్ అన్సారీ గెలిచారని ఆయన చెప్పాడు. బిజెపి సృష్టించిన హిందూ–ముస్లిం రాజకీయాల పట్ల ప్రజలు అలిసిపోయారనడానికి ఆ విజయం సంకేతామన్నాడు.

ఒకవైపు బిజెపి తన ఓటమికి కారణాలను విశ్లేషిస్తుండగా, హనుమాన్ గడీ మందిరంలో ప్రధాన పూజారీ రాజు దాస్ మాత్రం జనానికి ప్రధాని మోదీ లేదా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ పట్ల ఎలాంటి ఫిర్యాదులు లేవని, తప్పంతా అధికారుల దేనని అన్నాడు. అయోధ్యలో మందిరం అభివృద్ధి పేరుతో జనాలను అధికారులు లూటీ చేశారని, వేధించారని మోదీ, యోగీలు గుర్తించలేకపోయారని దాస్ అన్నారు. బిజెపికి అయోధ్యలో గతం కంటే 4వేల ఓట్లు అదనంగా వచ్చినప్పటికీ, ఇతర నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓట్లు తగ్గాయన్నారు. ఫలితాలు వచ్చిన జూన్ 4వ తేదీ తరువాత అయోధ్య ప్రజలను తిడుతూ సోషల్ మీడియాలో వరదలాగా మెసేజ్‌లు వచ్చాయి. అయోధ్యకు వెళ్ళే భక్తులు స్థానిక వ్యాపారులు, దుకాణదారులు వద్ద కొనుగోళ్ళు చేయవద్దని, హోటళ్ళకు వెళ్లవద్దంటూ, 'బాయ్‌కాట్ అయోధ్య' పేరుతో 'ఎక్స్'లో ట్రెండ్ అయింది. దీనిపై ఎంపి అవదేశ్ ప్రసాద్ మాత్రం వాస్తవిక దృక్పథంతో స్పందించారు. అయోధ్యను బహిష్కరించే వారు రామ భక్తులు కారు అని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ప్రజాస్వామిక హక్కులను గౌరవించని వారు ఎన్నటికీ రామభక్తులు కాలేరని వ్యాఖ్యానించారు.

# గనుల్లో పనులకు మహిళలు!




రష్యాతో యుద్ధం వల్ల ఉక్రేన్ భారీగా నష్టపోతునే ఉంది. కానీ, కాల్పుల విరమణ దిశగా అడుగులు ముందుకు వెయడం లేదు. ఈ యుద్ధం మొదలై రెండేళ్లు దాటిపోయింది. చాలా మంది తమతమ ప్రాంతాలు విడిచిపెట్టగా, ఎంతో మంది మణించడం లేదా గాయపడడం జరిగింది. దీనితో వివిధ కంపెనీల్లో పురుష వర్కర్ల సంఖ్య తగ్గింది. ఈ కొరతను భర్తీ చేసేందుకు బొగ్గు గనుల్లోకి మహిళలను పంపుతోంది ఉక్రేన్ ప్రభుత్వం. వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాన్ని అనుసరించి, నిన్నమొన్నటి వరకూ పురుషులకు మాత్రమే పరిమితం అనుకున్న వివిధ రంగాల్లో క్రమంగా మహిళలు చేరుతున్నారు. అయితే, అత్యంత శారీరక శ్రమతో కూడిన గనుల్లోనూ మహిళలను పంపడం ద్వారా జెలెన్‌స్కీ ప్రభుత్వం తన అప్రజాస్వామిక విధానాలను బయటపెట్టుకుంది. కొద్ది మంది మాత్రమే, ఎక్కువ జీతభత్యాల ఆశతో గనుల్లో పనులకు ముందుకొస్తుండగా, చాలా మంది బలవంతంగా పనులు చేస్తున్నారు. కార్మికుల్లో ఎక్కువ మందిని సైనిక సేవల నుంచి మినహాయించాలని వ్యాపారులు, వాణిజ్యవేత్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ ఫలితం లేకుండాపోతున్నది. యుద్ధాన్ని కొనసాగించడానికి బలమైన ఆర్థిక వ్యవస్థ అవసరమని, అందు కోసం శ్రామిక శక్తి అందుబాటులో ఉండాలని వారు అంటున్నారు. కానీ, ఉక్రేన్ తూర్పు, ఉత్తర ప్రాంతాల్లో పట్టు కోల్పోతున్న నేపథ్యంలో, కీవ్ తదితర ప్రాంతాల నుంచి ఎక్కువ సంఖ్యలో పురుషులను ఆయా ప్రాంతాలకు తరలిస్తున్నారు. దేశ అవసరాల కోసం నిర్బంధ సైనిక సేవలు చేయాలన్న రాజ్యాంగ నిబంధనను ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమలు చేస్తున్నాడు. దీనితో పురుషుల సంఖ్య తగ్గింది. పలు వ్యాపారాలు దెబ్బతిన్నాయి. గనుల్లో ఉత్పత్తి తగ్గినా లేదా ఏకంగా గనులే మూతపడినా, దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని జెలెన్‌స్కీకి తెలుసు. అందుకే, మహిళలతో అన్ని రంగాల్లోనూ, చివరికి గనుల్లోనూ పనులు చేయించుకోవడానికి అనుమతులిచ్చాడు.



రష్యాతో యుద్ధానికి ముందు, అంటే, 2021లో ఉక్రేన్ శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం 47.8 శాతం. ఇప్పుడు ఇది 60 శాతాన్ని మించిందని అంచనా. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం అమెరికాలో ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల కోసం ఇళ్లు విడిచి బయటకు వెళ్లారు. ఇప్పుడు ఉక్రేన్‌లో అలాంటి పరిస్థితే నెలకొంది. ఉపాధి కోసం కొందరు... ప్రభుత్వ ఒత్తిడికి లోబడి మరికొందరు గనుల్లో పనులు చేస్తున్నారు. ఏదిఏమైనా, యుద్ధం వల్ల నష్టమే తప్ప లాభం ఉండదు. గెలిచినా... ఓడినా... రెండు దేశాలూ ఆర్థకంగా నష్టపోవడం ఖాయం. అంతర్జాతీయ సమాజం సూచనలను పాటించి, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ఇరు దేశాలు ప్రయత్నించాలి. యుద్ధాన్ని విరమించాలి.

# రాయితీ వడ్డీ రుణాలపైనా వడ్డీనా?

యాజమాన్యాల నుంచి రాయితీ వడ్డీ రుణాలపైన కూడా ఆదాయపన్ను చెల్లించాల్సిరావడంపై బ్యాంకు ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాంటి రుణాలపై చెల్లించాల్సిన వడ్డీని ఆదాయపన్ను నుంచి మినహాయించేవారు. కొన్ని సందర్భాల్లో మినహాయింపు ఉండేది. కానీ ఇటీవల సుప్రీం కోర్టు తన తీర్పులో, రాయితీ రుణాలపైన కూడా పన్ను చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఫలితంగా బ్యాంకు సిబ్బందికి ఇకపై ఆదాయ పన్ను పోటు తప్పదు. యజమాని నుంచి రాయితీ వడ్డీకి రుణాలు తీసుకున్నప్పుడు, ఆ మొత్తాలకు చెల్లించే వడ్డీని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని బ్యాంకు ఉద్యోగులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఆదాయపన్ను శాఖ అలాంటి ప్రత్యేక మినహాయింపులు ఏవీ ఉండవని స్పష్టం చేయడంతో, బ్యాంకు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మద్రాసు హైకోర్టు కూడా ఆదాయపన్ను శాఖ వాదనతో ఏకీభవిస్తూ, పన్ను పూర్తిగా చెల్లించాల్సిందేనని స్పష్టం చేయడంతో, ఉద్యోగులు సుప్రీం కోర్టుకెక్కారు. 2007జులై మాసంలో ఒక సర్క్యులర్ ద్వారా రిలీజైన ఫైనాన్స్ యాక్ట్ సవరణ ఈ సమస్యకు మూమని తెలుస్తోంది. ఉద్యోగులు యజమాని నుంచి పొందే రుణాల వడ్డీ రేటు, ఎస్‌బిఐ ప్రధాన రుణ రేటు మధ్య వ్యత్యాసంపై ఉద్యోగులు ఆదాయపన్ను చెల్లించాలి. కానీ, సాధారణంగా రుణగ్రహీతలు పొందే లోన్లపై




వాస్తవ వడ్డీ రేటు కంటే ఎస్‌బిఐ రుణ రేటు గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. అయితే, వడ్డీ తేడాను చెల్లించాలన్న నిబంధనను ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ 2008లో సవాలు చేసింది. మద్రాసు హైకోర్టు ఇరు పక్షాల వాదన విన్న తర్వాత, వడ్డీ రేట్లలో ఉన్న వ్యత్యాసానికి అనుగుణంగా ఆదాయపన్ను చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ తీర్పుపై కాన్ఫెడరేషన్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అక్కడ కూడా ఉద్యోగులకు ప్రతికూలమైన తీర్పే వెలువడింది. యజమాని నుంచి రాయితీ వడ్డీ రేటుతో రుణం పొందిన ఉద్యోగులు కచ్చితంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సిందేనని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. బ్యాంకు ఉద్యోగులు ఈ పద్ధతిలో లోన్స్ తీసుకోవడం సర్వసాధారణం. కాగా, సుప్రీం కోర్టు తాజా తీర్పు వారిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇలావుంటే, ఈ ఆదాయపు పన్ను రూల్ రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేయాలని కాన్ఫెడరేషన్ నిర్ణయించింది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవశ్యం

ప్రతి రోజు రెండు తెలుగు రాష్ట్రాలలో 6150 దాక సైబర్ నేరాలు నమోదవుతున్నాయి, కనీసం పది కోట్ల నుండి నలభై కోట్ల వరకు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎయిమ్స్ సఫ్దర్జంగ్ హాస్పిటల్ మొదలుకొని రాష్ట్ర సంస్థల పై సైబర్ దాడుల సంబంధించి వార్తలు నిత్యం వింటూనే ఉన్నాం, వార్తల్లోకి రానివి కోకొల్లలు. ప్రస్తుతం మనం సైబర్ కాలంలో జీవిస్తున్నాం. మన కార్యకలాపాలు అన్నిటిలోను డిజిటల్ సాంకేతికతలు సాయం చేస్తున్నాయి. ప్రత్యేకించి కోవిడ్ నేపథ్యంలో, ప్రతి ఒక్క రంగం డిజిటల్ మాధ్యమం పై ఆధారపడిపోవడాన్ని మనం గమనించాం. పరిస్థితి ఎలా ఉందంటే సైబర్ సెక్యూరిటీ కీలకమైంది, అంతేకాక సైబర్ క్రిమినల్స్, మోసగాళ్ళు, హ్యాకర్స్ బారి నుంచి డేటా ను, నెట్వర్క్, సిస్టమ్స్ ను, వ్యక్తిగత గోప్యత ను కాపాడుకోవాలంటే అందుకు సైబర్ సెక్యూరిటీ ఎంతో అవసరమైంది గా మారిపోయింది. సమాజంలో ప్రతిఒక్క వర్గానికి చెందిన, సమాజంలోని ప్రతి ఒక్క రంగానికి చెందిన డిజిటల్ యూజర్‌లు సైబర్ దాడులు చాలా వరకు ఏయే రకాలుగా జరుగుతూ ఉంటాయనేది తెలుసుకోవడం ముఖ్యం. అలాగే, వాటిని వారు కాపాడుకోవడానికి భద్రమైన ఆన్ లైన్ అభ్యాసాల గురించిన అవగాహనను కూడా ఏర్పరచుకోవలసి ఉంది. అంతేకాదు, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ సిఫారసు చేసిన మేరకు దేశంలో సైబర్ సంబంధిత దృఢత్వాన్ని కూడా పెంచుకోవలసి ఉంది. సైబర్ సెక్యూరిటీ విషయంలో జాగృతిని వ్యాప్తి చేయాలనే ఆలోచన మన ప్రభుత్వాలకు లేదనిపిస్తుంది. భద్రత డొల్లతనం, అధికారుల నిర్లిప్తత సామాన్య ప్రజలకు కంటకంగా మారింది. నగదు లేకుండా డబ్బులు చెల్లించుకునే ప్రక్రియ మీద అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా కసరత్తు చేస్తోంది అని ప్రచారం జరుగుతుంది కానీ ప్రజలకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఏమాత్రం లేక భారీగా నష్టపోతున్నారు. పైగా వాటిల్లో భద్రత డొల్లతనం ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే బ్యాంకర్‌లకీ బ్యాంకులకీ తగిన హెచ్చరికలు జారీ చేయాలి. బ్యాంకుల వెబ్ సైట్‌ల మీద సైబర్ దాడులు, డెబిట్ కార్డ్ మోసాలు, సర్వర్‌లలోకి అనధికార యాక్సిస్‌లూ జరుగుతూ ఉండడం కామన్ అయిపోయింది, వాటిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి. సైబర్ సెక్యూరిటీ పరంగా ఎలాంటి సంఘటన జరిగినా బ్యాంకులు ఆర్బీఐకి రెండు నుంచి ఆరు గంటల్లోగా సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేసిన వాటిని బుట్టదాఖలు చేసారు. సకాలానికి రిపోర్ట్ చేయకపోయినా, రుణ మోసాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించినా బ్యాంకర్లపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి. నా పేస్బుక్ హ్యాక్ అయినది, ఎవరో నా స్నేహితులను, బంధువులను, పరిచయస్తులను డబ్బు అడుగుతున్నారు, దయచేసి ఎవరూ డబ్బు పంపొద్దు అన్న సమాచారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా పాపులర్ అయ్యింది. మీ అకౌంట్లో డబ్బు జమ అవుతున్నది మీకు జమ అయిన కొద్ది సేపటికి ఓటిపి వస్తుంది అది మీరు ఎవరూలేని చోటికి లేదా ఏకాంత ప్రదేశంలో మాకు చేరవేస్తే మరింత డబ్బు పంపడం వీలుపడుతుంది అని ఒక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫోన్‌చేసి నిమిషాల్లో ఓటిపి తెలుసుకొని మూడు లక్షల పైగా డబ్బు డ్రా చేసిన వారు కొందరు. ప్రతిరోజు లక్షాఎనభైవేల పేస్బుక్ అకౌంట్లు హ్యాక్ అవుతున్న విషయం తెలిసిందే. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఎక్కువ మంది మోసపోతున్నారు. వారిలో బాగా చదువుకున్న మేధావులు అధికంగా ఉంటున్నారు. ఎప్పుడో మీరొక పాలసీ చేశారు మీరు ఆ పాలసీ ఆరు సంవత్సరాల క్రితం విత్ డ్రా చేసుకున్నారు కానీ ఇంకా ఆ పాలసీ క్లోజ్ కాలేదు కొంత సొమ్ము అలాగే ఉండి పోయింది మీ ఖాతా వివరాలు ఆధార్ నంబర్, పాన్ నంబరు తదితర వివరాలు పంపండి అలాగే నామినేషన్ వివరాలు కూడా పంపండి అని పక్కా ప్రణాళికతో బురిడీ కొట్టించే మేధావులున్నారు. మీకు వంద గజాల స్థలం ఉందా మీరు ఈ నెంబరుకు పట్టా పేపర్లు, పాస్ బుక్, పంపితే మేము ఇరవై లక్షలు ఇచ్చి అక్కడ సెల్ టవర్ ఏర్పాటు చేస్తాము అలాగే మీ ఖాతాలోకి ప్రతి నెల నలభై వేలు జమ చేస్తాము అని ప్రాసెసింగ్ ఫీజుకేవలం పదివేలు కడితే చాలు, మీరుపదిసంవత్సరాలపాటునిశ్చింతగా ఉండొచ్చు.

# కల్తీ ఆహారం... అనారోగ్యాలకు కారణం

కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది, కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలు సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిది.దేశంలో రోజు రోజుకు ఆహార కల్తీ ఎక్కువ అయిపోతుంది. ఏది కొనాలి అన్న.. తినాలి అన్న భయపడే రోజులు వచ్చాయి. వారి వ్యాపారం పెంచుకోవాలి అని ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు, దీంతో వారి వ్యాపారమే కాదు ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది అనే చెప్పాలి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరకులపై న్యాయస్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే ఆపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు కూడా కల్తీ ఆహార వస్తువులేవీ, అసలువేవో తెలుసుకోవడం అవసరం. ఇందుకు 'భారతీయ ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ' కొన్ని చిట్కాలు సూచిస్తోంది. త్వరగా కల్తీని గుర్తించే పరీక్ష (డీ.ఏ.ఆర్.టి) పేరున వీటిని కరదీపిక పొందుపరిచింది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలిపాప్, పకోడీలో చికెన్ వేస్ట్ అయిన కాళ్ళు, స్కిన్, ప్రేగులు కలపడం సాధారణం. హై వే డాబాలో మాంసంలో కుళ్ళినవి పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని ఇలా చాల వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్ని కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాపీ టీ స్టాల్స్‌లో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు. ఫ్రూట్ సలాడ్ ఐస్ క్రీమ్, ఐస్, నూడుల్స్ తయారు చేసే ప్రదేశాలలో శుచి శుభ్రత పాటించక అవి తిన్న వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని, కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. మన చేతిలో లేని పరిష్కారాల విషయానికి వస్తే రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేకపోతే వ్యవసాయం చేసే సంఖ్య తగ్గి, కల్తీ ఇంకా పెరుగుతుంది, అలాగే రేట్లు ఇంకా ఇంకా పెరుగుతాయి. కల్తీ మీద ప్రచారం విస్తృతంగా పెరగాలి. వాటి వల్ల కీడు ప్రజలకు తెలియజేయాలి. ఫెర్టిలైజర్స్ వాడ కం, కాన్సర్ కారణం అనే విషయాన్ని కూడా తెలియజేయాలి. ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి, వారి అధికారాలు పెరగాలి, కఠిన శిక్ష పడాలి. ప్రభుత్వం సేంద్రియ ఆహారాన్ని చౌకగా ఉండేట్లు చూడాలి మంచి ఆహార అలవాట్లు, ఆరోగ్య అలవాట్లు వాటి వల్ల లాభాలు చెప్పి ప్రోత్సహించాలి, అప్పుడు ప్రజలు సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతుంది, రేట్లు తగ్గుతాయి. ఇండ్ల లో, డాబాల మీద, పెరటి తోటల పెంపకాన్ని, ఆర్గానిక్ కూరగాయలు పండ్లు పెంచుకోవాలి. బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు సంవత్సరంలో రెండు సార్లు పెద్ద మొత్తంలో కొంటే కల్తీ బారి నుండి తప్పించుకోవచ్చు , నిలవ చేసుకోవడం కష్టంగా భావించి వాటికి చీమల మందు, లక్ష్మణ రేఖలు ప్రయోగించి కలుషితం చేస్తున్నారు.

**డా. ఎం. సురేష్ బాబు**

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు కె. శ్రీనివాసరెడ్డికి టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఖమ్మం ఉషా హరి కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర మూడవ మహాసభల్లో పాల్గొనేందుకు మంగళవారం ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస రెడ్డితో పాటు టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరహత్ అలీలతో పాటు పలువురు అతిథులకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యూనియన్ బాధ్యులు, జర్నలిస్టులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

### పువ్వాడను కలిసిన శ్రీనివాస్‌రెడ్డి



**ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి మంగళవారం మాజీ శాసన స భ, శాసన మండలి సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ యన పువ్వాడ ఇంటికి వెళ్లి పువ్వాడ నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులను కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పువ్వాడ నాగేశ్వరరా వు శ్రీనివాసరెడ్డి మంచి మిత్రులన్న విషయం అందరికి విధితమే. రాష్ట్రంలో పరిస్థితులు ఇతరత్రా వ్యవహారాలపై కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భం గా మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని పువ్వాడ అభినందించారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న మంత్రి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నేడు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు మంత్రి కార్యాలయం ద్వారా సమాచారం అందించారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ.40కోట్లతో నిర్మించనున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులకు, చింతలపాలెం మండలం దొండపాడులో రూ.20కోట్లతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి రెండవ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపై రైతులకు చర్చ నిర్వహిస్తారు.హుజూర్‌నగర్ మండలం లింగగిరిలో రూ.20 కోట్లతో నిర్మించే డబుల్‌రోడ్డు పనులకు, నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలో రూ.20కోట్లతో నిర్మించే చిల్లేపల్లి సోమారం డబుల్ రోడ్డు పనులకు, అనంతరం కోదాడ నియోజకవర్గంలో చిలుకూరు నుండి జెర్రిపోతులగూడెంకు రూ.16కోట్లతో నిర్మించే డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు, గణపవరంలో రూ.10 కోట్లతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు, గరిడేపల్లి మండలం కీతవారిగూడెం నుండి మునగాల వరకు రూ.10కోట్లతో నిర్మించే డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు శంకస్థాపనలు చేయనున్నారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనన్నట్లు తెలిపారు.

## గత కలెక్టర్ వల్లూరు క్రాంతిపై ఫిర్యాదు



**ప్రజాపక్షం/గద్వాల :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కలెక్టర్‌గా పని చేసిన వల్లూరు క్రాంతి తన తండ్రితో కలసి జోగులాంబ జిల్లాలో పలు భూ రికార్డులు మార్చి అవకతవకలకు పాల్పడి కోట్ల రూపాయలు కొల్లగొట్టింది ఇంత అవినీతికి పాల్పడిన ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తగిన ఆధారాలతో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్‌కు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శెక్షావలి ఆచారి, మాజీ ఆర్‌డిఎస్ చైర్మెన్ తనగల సీతారాం రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాకు, తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్, జిల్లా అధ్యక్షులు వెంకటేష్,రాష్ట యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాసంపీర్ దర్గా ఉర్సు



**ప్రజాపక్షం/అయిజ :** పట్టణంలో వెలసిన మాసుం పీర్ దర్గా ఉత్సవం మంగళవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. నేడు జార్తులు ఉంటాయి ఈ సందర్భంగా ముస్లి సోదరులు మాట్లాడుతూ పట్టణంలో ఉర్సు ఎంతో ప్రతిష్టాత్మకంగా నమ్మకాలతో తెలంగాణ,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్టాల నుండి ప్రజలు వచ్చి ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు.

## భువనగిరి ఖిల్లాను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్లు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్/యాదగిరిగుట్ట :** తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఏడుగురు అసిస్టెంట్ కలెక్టర్స్ మంగళవారం జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలను, పర్యాటక స్థలాలను సందర్శించారు. ఇందులో భాగంగా కమారి ఎన్.ఉమా హారతి, ఆజ్మీరా సంకేత్ కుమార్, కమారి గరిమా నరుల, అభిజ్ఞాన్ మాలవీయ, అజయ్ యాదవ్, మృణాల్ శ్రేష్ట, ఐఇఎస్ఎస్‌డి మనోజ్ (ఐఎస్ 2023 బ్యాచ్) జిల్లాలోని భువనగిరి కోటను సందర్శించి విశేషాలను తెలుసుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ్మాస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి కొలనుపాకలోని జైన దేవాలయం, సోమేశ్వరాలయం సందర్శించారు. వారి వెంట స్టేట్ నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి.సురేష్, ఆలేరు తహశీలుదారు శ్రీనివాస్, టూరిజం డిపార్టుమెంటు గైడ్ వినోద్ వెంట ఉన్నారు.

# మెరుగైన ప్రగతికి కృషి

**కరీంనగర్ పట్టణంలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ప్రగతి సాధించేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అడిషినల్ కలెక్టర్‌లతో కలిసి కరీంనగర్ మున్సిపాలిటీపై సమీక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ కార్పోరేషన్‌లో చేపట్టిన స్మార్ట్ సిటీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్, అడిషినల్ కలెక్టర్‌లను కార్పోరేషన్ పరిధిలోని వివిధ అభివృద్ధి పనుల నివేదిక కోరడం జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ పనులు, శానిటేషన్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, పన్నుల వసూలు, తాగు నీటి సరఫరా వంటి అంశాలను సమీక్షిస్తూ ఇంజనీరింగ్, సీఎం అసూరెన్స్ ద్వారా 80 పనుల్లో జరిగినటువంటి పనులు, ఇంకా ప్రారంభం కాని పనులు, ఒకటే పనికింద రూ.37 కోట్ల ప్రతిపాదన చేసిన పనులపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుంచి పరిశీలించాలన్నారు. డంపు యార్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కార మార్గం అన్వేషించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా అనేక అంశాలో పట్టణంలోని 22 వైవై హాట్ స్పాట్‌లు ఉండగా అవి ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద రూ.98 కోట్లతో సాంకేతికతను భవిష్యత్తులో ప్రజలు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెద్ద పెద్ద సంస్థలు, మాల్స్ నిర్వాహకుల నుంచి ఎప్పటికప్పుడు పన్నులు వసూలు చేయాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుంచి ప్రతి వారం ఒక విభాగంపై సమీక్ష జరపాలని కోరారు. మహిళా సంఘాలకు సంబంధించిన వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్లో జమయ్యాయని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ ఫేజ్ 2 పనుల్లో డ్రైనేజీ సిస్టంను త్వరగా ప్రారంభించాలన్నారు. టూరిజం ప్రాజెక్టుకు గతంలో 100 కోట్ల నిధులు విడుదల చేశారని, అందులో 30 కోట్లు నిధులు విడుదల కాగా రూ.5 కోట్లు మాత్రమే ఖర్చయ్యాని నివేదిక ఇచ్చారు. స్మార్ట్ సిటీలో భాగంగా ఇందిరా చౌక్‌లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు. అధికారికంగా అనుమతులు తీసుకుని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. సీఎం అస్యూరెన్స్ కింద 132 కోట్లు మంజూరు కాగా 60 కోట్ల పనులు పూర్తయ్యాయని, మరిన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కె.మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, తదితరులున్నారు.




### టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగంపై

# మంత్రి పొన్నం సీరియస్

**ప్రజాపక్షం కథనాలపై ఆరా..**

**అనుమతి లేని భవన నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ నగర పాలక సంస్థలో జరుగుతున్న అనుమతులు లేని నిర్మాణాలు, అవినీతిపై ప్రజాపక్షం దినపత్రిలో వచ్చిన వరుస కథనాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. నగరపాలక సంస్థలో టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని అద్దం పట్టేలా 'ఆరంతస్తుల భవనానికి అనుమతి ఏదీ' ? అనే శీర్షికన, అదే విధంగా ఈ నెల 18న 'కరీంనగర్ కార్పోరేషన్‌లో ఇంటి పన్నుల దొంగ లు ' శీర్షికన ప్రజాపక్షంలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే.



కథనాల సారాంశంలో భాగంగా కరీంనగర్ పద్మనగర్ శివారులో 999 చదరపు అడుగుల గృహ నిర్మాణానికి అనుమతులు పొందగా సుమారు లక్ష చదరపు అడుగుల ఆరంతస్తుల భవన సముదాయం నిర్మించి ఓ పేరున్న ప్రైవేట్ పాఠశాల కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో లక్షల్లో చెల్లించాల్సిన పన్నును కేవలం రూ.33 వేలు చెల్లిస్తూ భారీగా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. కరీంనగర్‌లో భవన నిర్మాణాల అసెస్‌మెంట్‌లోని లోపాలే ఆదాయ వనరుగా మార్చుకున్న ఓ మున్సిపల్ రెవెన్యూ అధికారి పదేళ్లుగా మున్సిపల్ కార్యాలయంలోనే తిష్టవేసి అక్రమంగా నాన్ రెసిడెన్షియల్ భవనాలకు రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లించే విధంగా భవన నిర్మాణాల యజమానుల నుంచి మామూళ్లు వసూలు చేసి మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈ కథనాలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ నగర పాలక సంస్థ ప్రగతిపై సమీక్షించారు. ఈ సంధర్భంగా ప్రత్యేకంగా టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను మందలించారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకుని అనధికారిక, అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి నివేదిక తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ తరపు ఆర్డీవో ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని భవన నిర్మాణాలపై సమగ్ర విచారణ చేయాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, డ్రింకింగ్, మహిళా సంఘాల బలోపేతం, రెవెన్యూలో ఆదాయం తక్కువ అవుతుందని, పెద్ద పెద్ద సంస్థల నుంచి వ్యవస్థల నుంచి రావాల్సిన పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్పు తీసుకొస్తామన్నారు. అన్నింటిపై సమగ్రంగా విజిలెన్స్ విచారణ జరుగుతోందని, తప్పు చేసిన అధికారులపై చర్యలు తప్పవన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలకు సర్వం సిద్ధం

**మహాసభలను ప్రారంభించనున్న సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**హాజరు కానున్న మంత్రి తుమ్మల, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**

**10 రాష్ట్రాలు, తెలంగాణలోని 33 జిల్లాల నుంచి హాజరు కానున్న ప్రతినిధులు**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు బుధవారం ఖమ్మంలో అమర్‌నాథ్ ప్రాంగణంలో ప్రారంభం కానున్నాయి. మహాసభలకు సర్వం సిద్దమైంది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహాసభలను ప్రారంభించనుండగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐజెయు నాయకులు దేవులపల్లి అమర్, ఎస్‌కె సిన్హా, బల్విందర్ సింగ్ జమ్ము, మజీద్, వై.నరేందర్‌రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ మహాసభలకు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఐజెయు నాయకత్వం, 10 రాష్ట్రాల నుంచి సౌహార్ధ ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొననున్నారు. 24 సంవత్సరాల తర్వాత రాష్ట్ర మహాసభలకు ఖమ్మం నగరం అతిథ్యమివ్వనుంది. మహాసభలకు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేశారు. నగరం మొత్తాన్ని ఫ్లెక్సీలతో అలంకరించారు. మహాసభలు జరుగుతున్న ఉషాహరి కన్వెన్షన్ హాల్‌కు జర్నలిస్టు ఉద్యమ నేత అమర్‌నాథ్ ప్రాంగణంగా నామకరణం చేశారు. మహాసభల్లో పాల్గొనేందుకు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, ఐజెయు నాయకులు బల్విందర్ సింగ్ జమ్ము, దేవులపల్లి అమర్, ఎస్‌కె సిన్హా, వై. నరేందర్ రెడ్డి, మజీద్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, విరహత్ అలీ తదితరులు ఇప్పటికే ఖమ్మం చేరుకున్నారు. ఈ మహాసభలు భవిష్యత్తు జర్నలిస్టు ఉద్యమానికి దశ దిశ నిర్దేశం చేయనున్నాయి. దేశంలో మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లు, మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న ఆటంకాలు తదితర విషయాలను చర్చించనున్నారు. బుధ, గురువారాల్లో ఈ మహాసభలు జరగనున్నాయి. ముగింపు సభకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క హాజరు కానున్నారు. మహాసభలకు అతిథులుగా రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, ఎంఎల్‌సి తాతా మధు, కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు హాజరు కానున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, కృష్ణమురారి తో పాటు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా బాధ్యులు సబ్ కమిటీలుగా ఏర్పడి సభల విజయవంతానికి కృషి చేస్తున్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నూతన విధానం

**రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్‌రెడ్డి**



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జర్నలిస్టుల సంక్షేమానికి నూతన విధానాన్ని త్వరలో రూపొందిస్తామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఖమ్మంలో జరిగే టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర మహాసభలకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాత్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు కె సత్యనారాయణ, హర్యానా, బీహార్ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి వెళ్తున్న ఆయన మార్గమధ్యలోనే సూర్యాపేటలో కాసేపు ఆగారు. స్థానిక జర్నలిస్టులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏళ్ళ తరబడి నుండి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మ కం ఏర్పడిందన్నారు. వరుసగా ఎన్నికలు రావడంతో పాలనపై దృష్టి కేంద్రికరించడంలో ఆలస్యంమైందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల పట్ల సానుభూల భావన కలిగి ఉన్నారని చెప్పారు. హెల్త్ కార్డుల్లో తలెత్తిన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఇప్పటికే జర్నలిస్టుల సంక్షేమం, విధి విధానాలు చర్చించడం జరిగిందని తెలిపారు. విధి విధానాలు రూపొందిస్తే అమలుకు సిద్ధమని సిఎం రేవంత్‌రెడ్డి కూడా చెప్పడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24వేల మంది అక్రిడేషన్ కార్డులు కలిగి ఉన్నారని, అనర్హులకు అక్రిడేషన్లు అందకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన కుటుంబ ఆత్మహత్య సంఘటనలో జర్నలిస్టులు బ్లాక్‌మెయిల్‌తోనే జరిగిందన్న విషయం బాదాకరం అన్నారు. ఇది జర్నలిస్టుల వృత్తికే మచ్చ అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెలతో అక్రిడేషన్ల గడువు ముగుస్తుందని మరో మూడు నెలల పాటు గడుపు పొడిగించిన అనంతరం నూతన కార్డులను జారీ చేస్తామన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలి : ఎఐటియుసి



**ప్రజాపక్షం/చింతపల్లి:** అంగన్వాడీ టీచర్‌లకు పది లక్షల రూపాయలు, హెల్పర్లకు ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు జి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో సిడిపిఒ లావణ్య కుమారికి అంగన్‌వాడీలు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అంగన్వాడీలకు నెలకు రూ. 18000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రస్తుతం హెల్పర్లకు 50 వేలు, టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయం అన్నారు. గతంలో చేసినటువంటి 24 రోజుల సమ్మె కాలంనాటి వేతనం నేటీకి చెల్లించలేదని రమణ ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాలు పెరుగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెబ్సైట్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము పెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడీ టీచర్లను, ఆయాలను అర్హులుగా ప్రకటించాలన్నారు. నూతన ప్రభుత్వం తక్షణమే అంన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు ఆర్ పద్మావతి. జి అంజలి. ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌బిసి కల నెరవేర్చబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే బాలునాయక్**

**ప్రజాపక్షం/దేవరకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బిసి కల సాకారం కానుందని, నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంఎల్ఏ మాట్లాడుతూ పదవుల కన్నా నియోజవర్గ ప్రజలు, రైతాంగమే ముఖ్యమని ప్రజల సమస్యలు తీర్చినప్పుడు కలిగే ఆనందం ఏ పదవిలో లేదు రాదని అన్నారు. జూన్ 28 న డిండి ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని, భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. డిండి కాలువల ఆధునికరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. దేవరకొండకు చుక్కనీరు ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ చేతులు దులుపుకున్నారని, ఈ రోజు నాకేం తెల్వదు నేనేం చేయలే అంతావాళ్లేనని ఆరోపించడం సరికాదని అన్నారు. గత పదేండ్లలో నల్గొండ జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యం అని సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురుపోసుకుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా పాలనలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈలు, ఈఈలు, డిఈలు, ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నీట్ అవకతవకలపై ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** నీట్‌లో జరిగిన అవకవతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రత్యేక బృందంతో దర్యాప్తు జరిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాలలోని అఖిలపక్ష బృం టదాలతో సమావేశాలు నిర్వహించి జాతీయ స్థాయిలో విద్యార్థి సంఘాల సూచనల సలహా మేరకు పరీక్ష నిర్వహించాలని, నీట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారంలో ఉన్న యూపిఏ ప్రభుత్వంపై ఈ నిందలు మోపేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. కానీ యూపిఏ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. సిబిఐతో దర్యాప్తు జరిపితే అధికారులను కాపాడే అవకాశాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసే స్వతంత్ర దర్యాప్తు బృందంతో లేదా ప్రభుత్వంతో సంబంధం లేని నిపుణులతో దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.పేపర్ లీకేజిపై మోదీ బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్‌టిఏను రద్దు చేయాలని, నీట్ పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు.బాధిత విదార్థులకు సత్వరమే న్యాయం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మరాజు వెంకట్‌లు ఉన్నారు.


## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** వేములపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ వసతి గృహాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వసతులను, మధ్యాహ్న భోజన సదుపాయాలు, టీచర్స్ రిజిస్టర్ పరిశీలించి నిర్లక్ష్యం ఉంటే వెంటనే వారిని తొలగిస్తామని సూచనలు చేశారు.అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. సదుపాయాలు సరిగాలేని చోట సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందిస్తే వారు ప్రభుత్వ పాఠశాలలపై మొగ్గు చూపుతారని అన్నారు. అధికారులకు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# డిఇఓ ఎక్కడా?

**విచారణ పేరుతో కాలయాపన**



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలోని సీతా మెమోరియల్ స్కూల్‌పై గత కొన్ని రోజులుగా వివిధ పత్రికల్లో వస్తున్న వార్త కథనాలపై విచారణ అంటూ మండల విద్యాధికారి సైదానాయక్ వచ్చి తూతూ మంత్రంగా వచ్చి నోటీస్ ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది.అనంతరం మంగళవారం నాడు విచారణకు డిఈవో, ఎంపిడివో వస్తానని చెప్పడం విచారణ సక్రమంగా చేస్తామని చెప్పడం అన్ని తెలిపోయాయని కాసులకు కక్కుర్తిపడ్డారని గ్రామస్తులు భావిస్తున్నారు. ఒక స్కూల్ విషయంలో ఇంత జరుగుతుంటే ఇంకా ఫ్యాక్టరీ విషయంలో ఎన్ని కాసులకు అమ్ముడుపోయారో అర్థం కావట్లేదని నోటీసుల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని స్పష్టంగా తెలిసి పోతుంది అని స్కూల్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఇన్ని రకాల డిపార్టుమెంట్ మోసం చేసిన అధికారులు సైతం వారివైపే ఉంటున్నారని ఇంకా ఎక్కడ న్యాయం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జిల్లాను అభివృద్ధిలో ముందుంచాలి : జెడ్‌పి చైర్మన్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుండే విధంగా చూడాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. భువనగిరిలోని జెడ్పి కార్యాలయంలో జెడ్పి చైర్మన్ అధ్యక్షతన 4 వ స్థాయి కమిటీ (విద్యా, వైద్య సేవలు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందజేయాలన్నారు. జిల్లాలో ఉన్న పిహెచ్‌సిలకి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సదుపాయం కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశములో జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి శోభారాణి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఆలేరు జడ్పిటిసి డాక్టర్ కుడుదుల నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం** గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయం లో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని, వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్య వేక్షణ ఉండాలని, కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బం దులు ఎదుర్కున్నారు. అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డిడి పోచాం, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్, ఓ రాజ్ కుమార్, జిసిసి జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన, ఐటీడీఏ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

**జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** అధి కారులు, సిబ్బంది సమయ పాలన పాటిం చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళ వారం ఐడిఓసి కార్యాల యంలోని అన్ని శాఖలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ కార్యా లయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రత లేకుంటే పరిశుభ్రంగా ఉం చాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును కలెక్టర్ పరిశీలించారు. మొదటి విడతగా ఏర్పాటు చేసిన 100 కిలో వాట్స్ సామర్థం, కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా కలెక్టర్ కార్యాలయం వరకు సోలార్ విద్యుత్ వినియో గిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క రోజు దాదాపు 429 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పొదుపు చేయాలనే లక్ష్యంతో ఐడిఓసి కార్యాలయంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, విడతల వారిగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ మహేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బేషరతుగా రుణమాఫీ అమలు చేయాలి

బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతాయి. కానీ చేతలు గడప దాటవని మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసింది. ఇప్పుడు రేషన్ కార్డులు ఉన్నవారికే, పన్ను కట్టిన వారికే అంటూ సవాలక్ష మెలికలు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చిన విధంగా రైతులందరికి వెంటనే రుణమాఫీ బేషరతుగా చేయాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి ప్రభుత్వ పథకాన్ని అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులకు ముడిపెట్టడం సమంజసం కాదన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ముందుగా ప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేసి ఆ తర్వాతే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే రుణమాఫీ చేసి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి 7500 రైతుల ఖాతాల్లో జమ చేయాలని బిఆర్ఎస్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## సబ్సిడీ అందక లబ్దిదారుల ఆందోళన

**ప్రజాపక్షం/నెక్కొండ:**రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికలలో ఆరు గ్యారెం టీలు అనే హామీలతో గ్యాస్ సిలిండర్‌కి సబ్సిడీ ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు వరకు గ్యాస్ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం 374, 470 చొప్పున కొందరికి మాత్రం, 2024 మార్చి నెల వరకు చెల్లించింది. ఆ తర్వాత ఏ ఒక్క లబ్దిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌పై చెల్లిం చలేదు. కేంద్ర ప్రభుత్వం మాత్రం రూ.47 రూపాయల 38పైసలు ఎన్నికల కోడ్ అనంతరం సైతం నేటి వరకు చెల్లిస్తూ ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల కోడ్ విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న సబ్సిడీ ఆగిపోయింది. ఎన్నికల కోడ్ ఎన్నికల సంఘం ఎత్తివేసింది. నాటి నుండి నేటి వరకు నిత్యం గ్యాస్ వినియోగదారులు గ్యాస్ డీలర్‌ను, మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బందిని, సబ్సిడీ డబ్బులు ఎప్పుడు వస్తాయంటు నిత్యం వేధించడంతో మండల పరిషత్ సిబ్బంది, గ్యాస్ డీలర్ సిబ్బంది, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాపాలనలోని దరఖాస్తు గ్యాస్ డీలర్ల వద్ద అప్‌లోడ్ చేయించుకున్న కానీ నేటికి సబ్సిడీ రాకపోవడం ఆరంభ శురత్వమేనా ఆచరణలో ఉంటుందా లేదా అనేది ప్రభుత్వం, అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంది.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మాలతి

**ప్రజాపక్షం/భూపాలపల్లిటౌన్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవే రుస్తుందని, భూపాలపల్లి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేసిన అనుచిత వ్యాఖ్య లను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కడారి మాలతి అన్నారు. మంగళ వా రం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో కడారి మాలతి పాల్గొని మాట్లాడుతూ నిన్న భూపాల పల్లి అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అను చిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావిళ్ళ కోమల, అర్బన్ ప్రధాన కార్యదర్శి జంబోజు పద్మ, బట్టు శ్రీలత, ఎద్దు పుష్ప, నాలిక పరమేశ్వరి, పద్మ, శారద, మంగ సారక్క, మహిళా కౌన్సిలర్లు రేణుక, రజిత, తదితరులు పాల్గొన్నారు.


# విద్య, వైద్యమే ప్రధాన లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తాం

రూ.కోటి 35 లక్షలతో బాలికల కళాశాల ప్రారంభోత్సవం

అభివృద్ధికి సేవకుడిలా పనిచేస్తా

ఎంఎల్ఎ జిఎస్ఆర్



**ప్రజాపక్షం/చిట్యాల:** విద్యా వైద్యమే ప్రభు త్వం ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ బడులను పటిష్టం చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కోటి 35 లక్షలతో నూతనంగా నిర్మిం చిన కళాశాల భవనాన్ని మంగళవారం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై వస్తుండగా విద్యార్థులు పూలు చల్లుతూ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆత్మీయ పలకరింపుతో స్వాగతం పలికారు. అనంతరం జిఎస్ఆర్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి శాసనసభ్యులు జిఎస్ఆర్ మాట్లాడుతూ మండలంలోని కస్తూ ర్బా గాంధీ పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. విద్యాశాఖలు 700 కోట్లతో పెద్ద పీఠం వేస్తుందని విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు గాను డీఎస్సీ ఏర్పాటు చేసి పోస్టులు భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నాడని గత పాలకులు 10 సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని దుర్భర స్థితిలోకి నెట్టిసారని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య విధానం పట్ల దృష్టి సారించి వైద్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో 35 వేల కోట్లతో రైతులకు 2లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు అందిస్తామ ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందస్తు అడుగు లు కదుపుతున్నాడని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం అప్పుల కుప్పగా తయారు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి ని అన్ని రంగాలలో పరుగులు పెట్టే విధంగా భవిష్యత్తులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచే విధం గా ప్రజాసేవకుడిగా పని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఖాజా మొహిద్దిన్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, పాఠశాలల ప్రిన్సిపాల్స్ సుమలత, శేఖర్, ఉపాధ్యాయులు శనిగరపు భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయ కొమురు, యూత్, టౌన్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు



జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

**ప్రజాపక్షం/వరంగల్‌ప్రతినిధి :** నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి అన్నారు. వరంగల్ నగరంలోని పలు విత్తనాలు విక్రయించే డీలర్ షాపులను, అగ్రో సెంటర్‌లను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయల్ కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాలు, యూరియా,స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు నకిలి విత్తనాలు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని, సబంధిత షాపును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం విత్తనాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రసిద్ధి లేని విత్తనాలు కొనుగోలు చేయకూడదని రైతులకు సూచించారు. తహసీల్దార్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** శానిటేషన్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. మంగళవారం హన్మ కొండ శానిటేషన్ సర్కిల్ నెంబర్ 9 పరిధి అశోక థియేటర్ సమీపంలో గల శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, అమృత థియేటర్ పాయింట్ వద్ద 5 గంటలకే పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బంది గైర్హాజరుకు గల కారణాలను గత రెండు రోజులుగా ఎక్కడ పనిచేశారు? ఏఏ పనులు చేశారో అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందస్తు సమాచారం ఇవ్వకుండావిధులకు గైర్హాజరైతే జీతంలో కోతవిధించాలని, సుదీర్ఘకాలం విధులకు రాకుంటే తొల గించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాంలో భాగంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లకు చెత్త తొలగింపు, డ్రైన్‌లలో డిసిల్టేషన్, రోడ్లను శుభ్రంగా ఉంచడం సంబంధిత అంశాలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. కుమార్‌పల్లి ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ చెత్త తొలగించకపోవడం పట్ల జవాన్‌పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో చెత్త రోడ్డుపై వేసే వారిపై లిట్టర్ పెనాల్టీలు విధించాలని సిఎంహెచ్ఓను ఆదేశించారు. అమృత థియేటర్ సమీపంలో అటెండెన్స్ పాయింట్ వద్ద సిబ్బంది అటెండెన్స్‌ను కమిషనర్ పరిశీలించారు. అనంతరం మచిలీ బజార్ ప్రాంతంలో శానిటేషన్ తీరును పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ పనితీరు మెరుగు పడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ నిర్వహణ తీరుపై స్థానికంగా నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్‌వైజర్ పసునూరి భాస్కర్, సానిటరీ ఇన్స్‌స్పెక్టర్ అనిల్, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పనిలో కాదు..బడిలో ఉండాలి

చదువుతోనే మనిషికి సమాజంలో గుర్తింపు

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/దుబ్బాక:** బడి ఈడు పిల్లలందరు ఖచ్చితంగా బడిలో ఉండేలా చూడాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తల్లి దండ్రులకు సూచించారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని కాశగుడిసెల కాలనీలో మంగళవారం ఆయన పర్యటించి కాలనీ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.5లక్షల మంజూరైన్నట్లు తెలిపారు. తాగు నీటి సమస్య పరిష్కారం కోసం గతంలోనే 40వేల నీటి సామర్థ్యం గల ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం కోసం 30లక్షలు, బోర్ మోటార్‌కోసం 2లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తొగుట మండలంలో పలు అభివద్ధి పనులకు సుమారు 3కోట్ల రూపాయాల నిధులు మంజూరైన్నాయి. జిల్లా మంత్రుల సహాయ సహకారంతో తొగుట మండలం అభివృద్ధికి నిధులు తెస్తానని మండల ప్రజలకు హామి ఇచ్చారు. నూతన బోర్ మోటార్‌ను కాలనీవాసులకు అందజేశారు. కాలనీలోని పిల్లలు ఖచ్చితంగా బడికి పంపాలని సూచించారు. చదువుతోనే మనిషికి సమాజంలో గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కష్ణ, నాయకులు విజయపాల్‌రెడ్డి, ఉప్పల్యయ్య, సాయికుమార్, స్వామి, గోపాల్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** నిర్దేశించిన గుడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబందిత అధికారులను ,గుత్తేదారులను ఆదేశించారు. మంగళవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోనిఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ జిల్లా పరిషత్ ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాల పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల్లోగా పనులు పూర్తి చేసి , ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. నూతన భవనాలు పూర్తియితే విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ , మాజీ కార్పోరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ రెడ్డి , నగేష్ యాదవ్ ,మండల విద్యాధికారి రాథోడ్ , జిహెచ్ ఎంసీ డిప్యూటీ కమీషనర్ సురేష్, పంచాయతీరాజ్ డి.ఈ సురేష్,, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్ ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా బీరు తాగుతు విధుల నిర్వహణ

మానుకోట రవాణా శాఖ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిర్వాకం

కార్యాలయంలో ఇటీవలే ఎసిబి అధికారుల దాడులు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** దర్జాగా తన చల్లటి బీరు పెట్టుకొని.. అప్పుడప్పుడు సిప్ చేస్తూ ఆనందంలో ముగిగిపోతూ.. గాలిలో తేలిపోతూ విధులు నిర్వ హిస్తున్నా..ఎవరూ పట్టించుకోలేరనే ధీమా.. మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిర్వాకమిది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనపై కొందరు రహస్యంగా ఈ దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోసింగు పెట్టడంతో వైరల్ అవుతుంది. జిల్లా రవాణాధికారి కార్యాలయంలో గత కొద్ది నెలలుగా ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా సురేష్ తన బార్‌గా మార్చుకుని బీర్ బాటిల్ పెట్టుకుని తననేవరూ ఏమీ చేయలేరనే ధీమాతో కార్యాలయ పని వేళల్లోనే బీర్ తాగుతూ దర్శనమిచ్చాడు. తాను పనిచేస్తున్న కార్యాలయాన్నే బార్‌గా మార్చుకుని యథేచ్ఛగా మద్యం సేవిస్తూ విధులు నిర్వర్తించిన ఆ ప్రభుద్ధుడి వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జిల్లా రవాణా కార్యాలయంలో నిత్యం రద్దీగా కిక్కిరిసి కనిపి స్తోంది. అయితే జిల్లా అధికారి చాంబర్‌ను ఆనుకొని ఉన్న దర్జాగా బీర్ బాటిల్‌ను ఏకంగా పెట్టుకుని తాగుతూ చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తూ ఎంచక్క విధులు నిర్వహిస్తున్నాడంటే ఆ కార్యాలయంలో ఈ వ్యవహారం ఆయన హవాను ప్రస్ఫుటం చేస్తోంది. తనకు ఈ కార్యాలయంలో ఎవరూ ఎదురు చెప్పరనే ధీమాతోనే అందరూ చూస్తుం డగానే సురేష్ బీర్ తాగుతూ కనిపించాడంటే ఉన్నతాధికారికి, ఆయనకు మధ్య ఉన్న సత్సంబంధాన్ని స్పష్టం చేస్తోంది. అయితే ఈ సంఘటనతో తనను ఎవరూ ఏమీ చేయలేరనే ఆయన అత్యుత్సాహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడి యాలో పోస్టు చేయడంతో కాస్త ఆలస్యంగా మంగళవారం వైరల్ అయ్యింది. ఈ సంఘట నపై సోషల్ మీడియాలో చిత్రవిచిత్రంగా కామెంట్స్ పెడుతున్నారు. ఈ విషయంలో ఆర్టీవో గౌస్ పాషా సురేష్‌కు ఇచ్చే ప్రాధాన్యత కారణంగానే కార్యాలయంలో పనిచేసే ఇతర ఉద్యో గులు కూడా అయన్ను ఏమీ అనలేక పోతున్నారని తెలిసింది. ఈ విషయంలో ఉన్నతాధి కారులకు సురేష్ వ్యవహారంపై ఫిర్యాదుల అందాయని తెలుస్తోంది. కార్యాలయ పనివేళల్లో బార్‌ను తలపించే రీతిలో బీర్ పెట్టుకొని దర్జాగా తాగిన వ్యవహారం ఉన్నతాధికారులు కూడా సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది. ఇటీవలనే ఈ కార్యాలయంపై ఎసిబి అధికారులు కూడా దాడులు చేసిన విషయం కూడా విధితమే. అసలు ఈ కార్యాలయంలో ఏమి జరుగుతుంది అనే అంశంపై అధికారులు గరంగరంగా ఉన్ననేపథ్యంలో సురేష్ వ్యవ హారం జిల్లా రవాణాధికారి గౌస్ పాషాకు తలనొప్పిగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తి స్థాయిలో సురేస్ వ్యవహారంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆర్టీఓ గౌస్ పాషా మాత్రం ఈ ఘటనపై నోరు విప్పడం లేదు.

## ముడుపులు ముట్టందే.. ముందడుగు వేయరు?

భూమి సర్వేకు లక్షల్లో వసూళ్లు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** దేశానికి వెన్నుముక రైతు అంటారు. కానీ రైతు భూమికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులను ఆశ్రయిస్తే ఆయన వెన్నుముకను అధికారులు విరుస్తున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో రైతుల భూమి సర్వే చేయాలని ఆర్ఐ, సర్వేయర్‌ను ఆశ్రయిస్తే లక్షల్లో వసూలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మండలానికి చెందిన బొల్లవేన వీరస్వామికి చెందిన భూమి సర్వేకై రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తే లక్షల్లో అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సాదా బైనామా అనే దాని పేరుతో రాష్ట్రంతో ప్రతి రైతుకు భూమి పట్టాలుఇప్పించడం జరిగింది. అలా కొంత మంది రైతులు పట్టాలు రాకపోవడంతో తహసీల్దార్ల వద్దకు రైతులు పోయినా భూమికి పట్టా కాలేదని అడుగుతున్నారు. అయినా గాని పట్టా అయిన భూములకే కొందరు ఒకటే భూమిపై గొడవ కావడంతో ఏ పాసుబుక్కు పట్టా వచ్చిన రైతుల మీద కూడా కొంతమందికి గొడవ అవుతుంది. అది ఆశగా తీసుకున్న ఆర్ఐ, సర్వేయర్ రైతుల వద్ద నుండి ఒక లక్ష నుండి రెండు లక్షలు వసూలు చేస్తూ సర్వేలు చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు ఎవరికి తెలవకుండా డబ్బులు వసూలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఇరువర్గాల మధ్య డబ్బులువసూలు చేస్తూ వారికే గొడవలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. వెంటనే అనుభవం లేని సర్వేయర్, రెవెన్యూ అధికారులపై రైతులు కోరుతున్నారు.

## ఆశ్రమ భవనాలు త్వరగా పూర్తి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధిః** బాలరక్ష భవనం, వృద్ధుల ఆశ్రమం భవనాలు త్వరితగతిన పూర్తి చేయా లని, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని బాల సదనం శిశుగృహ ,సఖి కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సందర్శించారు. ఎస్‌పి కార్యాలయం ఎదురుగా ఉన్న బాల సదనం సందర్శించి అక్కడ కొత్తగా నిర్మాణం జరుగుతున్న బాలసదనం పనులను పరిశీలిం చారు. జరుగుతున్నా నిర్మాణ పనులను గురించి జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారిని, డిసిపిఓ రత్నం ,ఏఈలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడ ఉన్న విద్యా ర్థులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా ప్రాంగణం లోని శిశు గృహాన్ని సందర్శించి అక్కడ ఉన్న చిన్నారులు ఎక్కడి నుండి వచ్చారని, పిల్లలు దత్తతకు తొందదరగా వెళ్లేలా చూ డాలని, 03,05 సం వత్సరాల పిల్లలను అంగన్వాడీ కేం ద్రానికి పంపాలని వారికి మంచి పౌష్టికాహారం ఇవ్వా లని అక్కడ అందుతున్న సేవలు బాగున్నాయని కొని యాడారు. సఖీ కేంద్రాన్ని సందర్శించి అక్కడకు వచ్చే మహిళలకు ఆడపిల్లలకు ఏలాంటి సేవలు అంది స్తున్నారని తెలుసుకున్నారు.181వకు వచ్చే కాల్స్‌కు స్పందించి వారికి అన్ని విధాల సేవలు అందించాలని తెలిపారు.మహిళా ప్రాంగణంలో నిర్మాణం జరుగుతన్న బాలరక్ష, భవనం ,వృద్దుల ఆశ్రమం భవనాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా సంక్షేమా ధికా రిని ఆదేశించారు. జిల్లా సంక్షేమాదికారిణి లలిత కు మారి, డిసిపిఓ రత్నం డాచక్రపాణి పబ్లిక్ హెల్త్ డిపార్మె ంట్ ఏఈడిసిపియు సఖి ఎస్ఎస్ ఏసిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత అల్ప్రాజోలం డ్రగ్ తయారీ కేంద్రంపై దాడులు

సుమారు రూ.1 కోటి విలువగల 2.6 కిలోల అల్ప్రాజోలం ,తయారీ ముడి పదార్థాలు సీజ్

జిల్లా ఎస్పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి :** షేదిత అల్ప్రాజోలం డ్రగ్ తయారీ కేంద్రంపై టిజిఎన్ఎబి సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్త దాడులు నిర్వహించి సుమారు రూ.1 కోటి విలువగల 2.6 కిలోల అల్ప్రాజోలం ,అల్ప్రాజోలం తయారీ ముడిపదార్థాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మంగళవారం టిజిఎన్ఎబి సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో బాగంగా గుమ్మడిదల పోలీసు స్టేషన్ పరిధిలో గల కొత్తపల్లి గ్రామ శివర్లలో సర్వే నెం. 174/28లో నిషేదిత అల్ప్రాజోలం తయారీ కేంద్రం గుర్తించి సుమారు 1 కోటి విలువల అల్ప్రాజోలం అల్ప్రాజోలం తయారీ ముడిపదార్థాలు అందుకుఉపయోగించన యంత్రాలు సీజ్ చేసినట్లు వివరించారు. నిందితులు. గొనుకొండ అంజిరెడ్డి, ప్రభాకర్‌గౌడ్, క్యాసారం రాకేష్ ముగ్గురు వ్యక్తులు కలసి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలను నిర్ణయించుకొని గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో గల వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని అందు కోళ్ల పారం నడుపుతూ అందులో గుట్టు చప్పుడు కాకుండా అంజిరెడ్డి బాలనగర్‌లో అల్ప్రాజోలం తయారికి కావలసిన ముడిపదార్థాలను కొనుక్కొని కెమిస్ట్రీ అయినటువంటి క్యాసారం రాకేష్ సహాయం అల్ప్రాజోజలం తయారు చేయగా ప్రభాకర్ గౌడ్, అట్టి అల్ప్రాజోలంను లోకల్ కల్లు దుకాణాలలో అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు.

జిల్లా ప్రజలకు విజ్ఞప్తి : అల్ప్రాజోలం కలపిన కల్లు స్లో పాయిజన్ వంటిది. అనేక మంది యువకులు విద్యార్థులు డ్రగ్స్ గంఆయి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వివిద రకాల నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడడం జరుగుతుంది. ఈ డ్రగ్ మహామ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. యువత విద్యార్థులు డ్రగ్స్ గంజాయి బారిన పడవద్దని సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ టిజిఎన్ఎబి పోలీసుల విజ్ఞప్తి చేస్తున్నారు. అల్ప్రాజోలం కలిపిన కల్లు తాగే వ్యక్తులు దానికి బానిసలై కిడ్నీ కాలేయం, ఉపిరితిత్తులు సమస్యలతో తీవ్ర అనారోగ్యం పాలై చనిపోయే అవకాశం కలదని వీరు తెలుపుతున్నారు.



# బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి

వేలం వేయొద్దు...

కొరిమి రాజ్ కుమార్ డిమాండ్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ లో బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి కృషి చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజకుమార్ పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ఓసిపి 5 లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లో గనులను వేలం వేస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విధంగా ప్రకటన చేయడాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఎన్నికల ముందు సింగరేణి ని ప్రైవేటీకరణ చేయమని, గనులను వేలం వేయమని చెప్పిన మోడీ ప్రభుత్వం, ఎన్నికలు కాగానే తెలంగాణ లో ఉన్న గనులను వేలం వేస్తామని ప్రకటన చేయడం సింగరేణి కార్మికులను, రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన కేంద్ర ప్రభుత్వం పై మండి పడ్డారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా కంపెనీకి ఇవ్వాలని 2015 నుండి ఏఐటియుసి పోరాటం చేస్తుందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు గనులను వేలం వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని సింగరేణి కి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు ఏఐటియుసి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వాటిపై పోరాటాలు చేసి సాధిస్తామని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడం జరుగుతుందని, గుర్తింపు పత్రం ఇవ్వాలని యాజమాన్యం ను అడిగితే వారం రోజుల లోపు ఇచ్చేందుకు యాజమాన్యం చర్యలు ప్రారంబించిందని, భవిష్యత్తులో సంస్థ అభివృద్ధి చెందాలంటే, కార్మికుల మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు అవసరం అని, పాత గనులు 2035 లో మూతపడుతాయని, గుర్తింపు పత్రం ఇవ్వనప్పటికిని కార్మికుల కు ఇచ్చిన హామీల ప్రకారం గుర్తింపు కార్మిక సంఘం గా ఈ ఐదు నెలల కాలంలో డిపెండెంట్ ల వయసు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని, బ్యాంకు లలో ఇంటి ఋణం తీసుకుంటే వడ్డీ పొందేందుకు ఆంక్షలు తొలగించడం జరిగిందని, రామగుండం లో కార్మికుల కుటుంబాలకు శుద్ధి చేసిన త్రాగు నీరు అందించేందుకు 20 కోట్ల రూపాయల తో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మెడికల్ అన్ ఫిట్ ఐన సూపర్వైజర్ స్టాఫ్ కి సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గుర్తింపు పత్రం రాగానే కార్మికుల సమస్యల పై స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేయించి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడారు. ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, మాదన మహేష్, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, రవి, తిరుపతి, సత్యనారాయణ, అంజయ్య, శ్రీనివాస్, పెద్దెల్లి శంకర్, మల్లేశ్, అంజయ్య, ఏవిఎస్ ప్రకాశ్ పాల్గొన్నారు.

## హరీశ్‌రావు త్వరలోనే బిజెపిలోకి వెళ్తారు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అడ్లూరి లక్ష్మణ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : సిద్ధిపేట ఎంఎల్ఎ హరీశ్ రావు త్వరలోనే బిజెపికి లోకి వెళ్తారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోర్లు దండాలు పెట్టిన హరీశ్ రావుకు బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఇవ్వరన్నారు. బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారన్నారు. హరీశ్ రావు పిచ్చెక్కి మాట్లాడుతున్నాడని విమర్శించారు. హరీశ్ రావు తన స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. హరీశ్ చిల్లర మాటలు మనకపోతే ప్రజలు ఉరికించి కోడుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలను కడుక్కోవాలన్నారు. మీడియా ముందు మాట్లాడకపోతే మామకి అనుమానం వస్తుందని హరీశ్ రావు భయపడుతున్నాడని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోయినప్పటి నుండి కెసిఆర్, కెటిఆర్ గాయబ్ అయ్యారన్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తగినగుణపాఠం చెప్పిన బిఆర్ఎస్ నేతలకు సిగ్గు రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కోసం బిఆర్ఎస్ అవయవదానం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలన కంటే తమ పాలన బాగుందని ప్రజలు చెబుతున్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. జూలై 17 నుండి రుణమాఫీ చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ సిద్ధిపేట, సిరిసిల్ల తమ అడ్డా అంటారని, మీ అడ్డాలో మీ పార్టీ పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. రఘునందన్, హరీశ్ రావు మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపించారు. హరీశ్, రఘునందన్ చెట్టా పట్టాల్ వేసుకొని తిరుగుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండవ స్థానం ఉన్న బిఆర్ఎస్ పార్టీ, పార్లమెంట్ ఎన్నికల్లో మూడవ స్థానానికి ఎందుకు దిగజారిందని ప్రశ్నించారు. అబద్ధాన్ని నిజమని నమ్మించడంలో హరీశ్ రావు నేర్పరని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వం బలపడుతుందనే భయంతోనే బిఆర్ఎస్ బిజెపి ఒక్కటైయ్యాయని ఆరోపించారు. బిజెపికి ఓటేయాలని బిఆర్ఎస్ నేతలు తమ క్యాడర్‌కి చెప్పారని ఆరోపించారు.

## రియల్ ఎస్టేట్ కంపెనీలకు 'రెరా' షోకాజ్ నోటీసులు

సోనెస్టా ఇన్ఫినిటీ, హస్తిన రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు నోటీసులు


'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండానే బ్రోచర్ విడుదల

వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రెండు రియల్ ఎస్టేట్ కంపెనీలకు 'రెరా' అథారిటీ అధికారులు మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సోనెస్టా ఇన్ఫినిటీ, హస్తిన రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. సోనెస్టా ఇన్ఫినిటీ ప్రమోటర్ గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి వెనుక జయభేరి పైన్ కాలనీలో స్కైవిల్లాస్ నిర్మాణాలకు రెరా రిజిస్ట్రేషన్ పొందకుండానే సోషల్ మీడియా ద్వారా బ్రోచర్ విడుదల చేసింది. హస్తిన రియాల్టీ ప్రమోటర్స్ 'బ్రిస్సా' ప్రాజెక్టు పేరుతో బ్రోచర్ విడుదల చేసి కొనుగోలుదారులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయం రెరా దృష్టికి రావడంతో షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆ సంస్థలను ఆదేశించింది. 'రెరా' చట్టంలోని 3(1), 4(1) నిబంధనల ప్రకారం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఏజెంట్లు తప్పనిసరిగా తమ ప్రాజెక్టులను రెరాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రెరా అథారిటీ స్పష్టం చేసింది. ఏవైనా ప్రాజెక్టుల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సెక్షన్ 59 ప్రకారం జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించింది. ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు రెరా రిజిస్ట్రేషన్ పూర్తయిన ప్రాజెక్టుల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రీలాంచ్ ఆఫర్లు, మోసపూరిత ప్రకటనలు నమ్మొద్దని అథారిటీ అధికారులు సూచించారు.

## సహస్ర కుటుంబాన్ని ఆదుకుంటాం

కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఈ నెల 14న 6 సంవత్సరాల చిన్నారిపై జరిగిన హత్యాచార ఘటనలో మృతి చెందిన సహస్ర కుటుంబానికి అండగా ఉంటూ ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో చిన్నారి తల్లిదండ్రులు ఎల్కరి సాలక్కమహేష్ కు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సిర్పూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోనప్పతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత సహస్ర కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రభుత్వం తరపున ఇల్లు నిర్మించి ఇస్తామని, బాధిత సహస్ర తల్లి ఇంటర్మీడియట్ చదివినందున నిబంధనల ప్రకారం ఒప్పంద ఉద్యోగిగా అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పిల్లలు, మహిళల సంక్షేమం, రక్షణ దిశగా పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు ఈ ఘటనపై స్పందిస్తూ పెద్దపల్లిలోని స్థానిక శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.2.50 లక్షల చెక్ ను అందజేశారని తెలిపారు. ఇలాంటి బాధాకరమైన ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, సంబంధిత రక్షణ శాఖలను మరింత పటిష్టం చేస్తూ ప్రజారక్షణ కొరకు పకడ్బందీగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దహెగాం మండల తహసిల్దార్ కవిత, అధికారులు ఉన్నారు.

## ఆర్టీసి సిబ్బందికి మంత్రి అభినందనలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ బస్ స్టేషన్‌లో గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న ఆర్టీసి సిబ్బందికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో కాన్పు చేసిన ఆర్టీసి ఉద్యోగులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తదితర అధికారులున్నారు. ఆర్టీసి ఉద్యోగులకు సత్కారంతో పాటు ఒక్కొక్కరికి రూ. 5 వేల క్యాష్ రివార్డు మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

## బాధితులకు సత్వర న్యాయం : సిపి



పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

ప్రజాపక్షం/మంచిర్యాల క్రైం : సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలని, బాధితులకు సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి లోని డిసిపి, ఎసిపి, సిఐ, స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలకు కమీషనరేట్ లో కేసులు, లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్‌సి, ఎస్‌టి కేసులు, ఉమెన్ ఎగ్రెనెస్ట్ కేసులు, పిఒసిఎస్‌ఒ కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసుల, ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎస్‌హెచ్‌ఆర్‌సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విచారణలో ఉన్న కేసులను త్వరగా ఛేధించాలని, పోక్సో, ఎస్‌సి, ఎస్‌టి గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్), ప్రమాదాలకు గల కారణాలను గుర్తించాలని, వాటి నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో ఎస్‌ఒపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడే వారిపై నిఘా ఉంచాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి పిలిపించి మాట్లాడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పిడి యాక్ట్ క్రింద నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సైబర్ నేరాల్లో ఫ్రీజ్ అయిన డబ్బులను త్వరగా బాధితులకు ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, మంచిర్యాల జోన్ సిఐలు, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్, సిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్, సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్, ఐటి సెల్ ఇన్స్‌పెక్టర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్, ఎస్‌ఐబి ఇన్స్‌పెక్టర్, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## స్పందించిన విజయ డైరీ..

ప్రజాపక్షం పత్రికకు రైతుల కృతజ్ఞతలు ...

ప్రజాపక్షం ఎఫెక్ట్

ప్రజాపక్షం/లోకేశ్వరం : మండలంలోని రాజుర గ్రామంలోని పాల బిల్లు అందక ఇటీవల రైతులు ఆవేదన,ఆందోళన వ్యక్తం చేయడంతో పాల బిల్లు అందక అనే కథనం ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితం కావడంతో విజయ డైరీ నిర్వాకులు స్పందించి రైతులకు ఒక నెల డబ్బులు అందివ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.వర్షాకాలం కావడంతో రైతులకు విత్తనాలకు డబ్బులు సరైన సమయంలో ఇవ్వడంతో విజయ డైరీ కి,ప్రజాపక్షం పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే తనిఖీ



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : సోఫీ నగర్‌లో గల ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రజిస్టరు, తరగతి గదులను పరిశీలించారు. పదవ తరగతి. ఇంటర్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్, తదితరులు ఉన్నారు.

## జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తా : ఎంపీ నగేశ్



ప్రజాపక్షం/ఇచ్చోడ : ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానని బీజేపీ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్ అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ స్థానాన్ని బీజేపీ గెలు పొందిన నేపథ్యంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్స వ అభినందన సభను స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించా రు. ఈ సభకు ఎంపీ గోడం నగేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పని చేస్తానని పేర్కొన్నా రు. వియయోత్సవ ర్యాలీలో ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, కొమ్రం భీం, గోడం రామారావ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మా నంద్, ప్రధాన కార్యదర్శి ఆడె మానాజీ, ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, కొల్లూరి చంద్రశేఖర్, స్థానిక మండల అధ్యక్షులు కేంద్రే నారాయణ, కదం బాబారావ్, టీ రాజు, మాధవ్‌రావ్ ఆమ్టె, రమేశ్, కిష్టారెడ్డి, దేవ్‌రావ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపు ఉడకబెట్టే యంత్రాలకు టార్పాలిన్ సీట్ల పంపిణీ



ఎమ్మెల్యే రామారావు పటేల్

ప్రజాపక్షం/లోకేశ్వరం : కేంద్ర ప్రభుత్వ శాఖ అయిన సుగంధ ద్రవ్యాల బోర్డు సబ్సిడీ క్రింద రైతు ఉత్పత్తిదారుల సంస్థకు వచ్చిన పసుపు ఉడకబెట్టే యంత్రాలు,పాలిషర్ ల యొక్క ప్రారంభోత్సవానికి ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.మండలంలోని ప్రతి మహిళా రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం తీసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వం అందించే ఇలాంటి సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయంలో మంచి ఉత్పత్తిని సాధించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది.నరేంద్ర మోడీ యొక్క ప్రభుత్వం ఉత్పత్తిదారుల సంస్థలను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసి రైతుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ పంట ఉత్పత్తిని మార్కెటింగ్ అవకాశాలు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు.మహిళా అభివృద్ధి సంస్థ యొక్క ప్రాజెక్టు డైరెక్టర్ మురళి కంపెనీ యొక్క సభ్యులందరూ ఉత్పత్తిదారుల యొక్క సంస్థలను సద్వినియోగం చేసుకుంటూ పంట ఉత్పత్తిని పెంచుకోవడమే కాకుండా మార్కెటింగ్ అవకాశాలు పొందాలి.సంస్థ ద్వారా వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువులు విత్తనాలు,ప్రభుత్వాల ద్వారా వచ్చే వివిధ రాయితీలను అందుకోవాలిని చెప్పారు.ఉత్పత్తిదారుల సంస్థలలో సభ్యత్వం తీసుకున్నట్లయితే అనేక లాభాలు పొందవచ్చని తెలియజేశారు.తదనంతరం సుగంధ ద్రవ్యాల బోర్డు కింద వచ్చిన 50 టార్పాలిన్ షీట్లను సభ్యులైన రైతు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ నాగమణి,మహిళా అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వర్ సంస్థ యొక్క సీఈఓ మేఘన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆసియా,లక్ష్మి,మమత సబిత,భారతక్క,అకౌంటెంట్ గణేష్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్,ప్రజా ప్రతినిధులు,ఎంపీటీసీ జీవన్,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాలవికాస్ నీటి శుద్ధీకరణ పథకం ప్రారంభం



మండలం కిష్టాపూర్ గ్రామంలో బాల వికాస నీటి శుద్ధీకరణ పథక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య రీత్య స్వచ్చమైన నీరు అందించడమే లక్ష్యంగా,ఇది ఒక సామాజిక సేవ కార్యక్రమమని,దీనిని సద్వినియోగపరుచుకోవాలని,గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఆరోగ్యం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుందన్నారు.గ్రామ ప్రజలకు స్వచ్చమైన నీరు అందించే లక్ష్యంతో ముందుకు రావడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రాజెక్టు మేనేజర్ మధుసూదన్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ కోఆర్డినేటర్ ప్రసున్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ భోజన్న,మహేందర్ మాజీ సర్పంచ్ శైలజ నరేందర్ రెడ్డి స్థానిక ఎంపిటిసి.జై సాగర్ రావు విడిసి చైర్మన్ జీవన్ రెడ్డి,మండల,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బడి బస్సు భద్రమేనా...?




తెరుచుకున్న స్కూళ్లు, కాలేజీలు..

బస్సుల ఫిట్నెస్ పరీక్షల్లో జాప్యం...

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 10,443, జూనియర్ కళాశాలలు56, డిగ్రీకళాశాలు 28 ఉన్నాయి. బుధవారం రోజు నుంచి తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా విద్యా సంస్థల ప్రారంభానికి ముందు అంటే మే నెలలోనే అన్ని బడి బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఫిట్నెస్‌ను ధ్రువీకరించే రవాణా శాఖ ఈ సారి ఆ దిశగా దృష్టి సారించలేదు. కేవలం బస్సుల కండీషను పరిశీలించడమే కాకుండా పిల్లల భద్రతపై విద్యాసంస్థలు, తలిదండ్రులు, డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు ఆర్టీఏ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలి. కానీ బడి పిల్లల భద్రతలో ఎంతో కీలకమైన ఈ ప్రక్రియ కొంతకాలంగా మొక్కుబడిగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రతి సంవత్సరం ఎక్కడో ఒక చోట స్కూల్ బస్సులు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. బస్సుల నిర్వహణలో విద్యా సంస్థల నిర్లక్ష్యం, డ్రైవర్ల అజాగ్రత్త, అంటెడర్లు లేకపోవడం వంటి కారణాలతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి బస్సులో అటెండర్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన కొన్ని చోట్ల అమలు కావడంలేదు. బస్సు ముందూ వెనుకా ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే ముందుకు కదిలించాల్సి ఉండగా కొందరు డ్రైవర్లు ఈ చిన్న జాగ్రత్త పాటించకపోవడంతో గతంలో పలుచోట్ల ప్రమాదాలు జరిగాయి. ఇటువంటి అంశాల్లో అప్రమత్తం చేయవలసిన రవాణాశాఖ ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం శోచనీయం. వేలకుపైగా స్కూళ్లు, కళాశాలలు చదువుకొనే విద్యార్థుల రవాణా సదుపాయం కోసం సుమారు 244కు పైగా బస్సులు ఉన్నాయి. నిత్యం ఈ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కాలం చెల్లిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టినప్పటికి ఇంకా కొన్ని చోట్ల 9 ఏళ్లు దాటిన వాహనాలు ఉన్నటు సమాచారం. కొంత మంది మోటారు వాహన తనిఖీ అధికారులు నిర్వహించే ఉత్తుత్తి తనిఖీలతో కాలం చెల్లినవి కూడా యథేచ్ఛగా రోడ్డెక్కుతున్నాయి. మరో వైపు సామర్థ్యం లేని బస్సులకు సైతం ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నిబంధనలు తప్పనిసరి బస్సు పసుపు రంగులో ఉండాలి. విద్యార్థులు బస్సులోకి ఎక్కడం, దిగడం డ్రైవర్కు స్పష్టంగా కనిపించేలా కన్వెక్స్ క్రాస్ వ్యూ అద్దాలుండాలి. బస్సు లోపలి భాగంలో పెద్ద పారదర్శకమైన అద్దం ఏర్పాటు చేయాలి. దీనివల్ల లోపల ఉన్న పిల్లలు కూడా డ్రైవరు కనిపిస్తారు. బస్సు ఇంజిన్ కంపార్ట్ మెంట్లో ఒక అగ్ని మాపక యంత్రం పోడి అందుబాటులో ఉండాలి. అత్యవసర ద్వారం ఉండాలి. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి. సదరు పాఠశాల, కళాశాల పేరు, టెలిఫోన్, మొబైల్ నంబర్లు, పూర్తి చిరునామా బస్సుకు ఎడమవైపున ముందుభాగంలో రాయాలి వాహనానికి నాలుగు వైపులా పై భాగం మూలాల్లో (రూఫ్పై కాదు) బయటి వైపు యాంబర్(గాడ పసుపు పచ్చ) రంగు ఫ్లాపింగ్ లైట్లను ఏర్పాటు చేయాలి. పిల్లలు దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు ఈ లైట్లు వెలుగుతూ ఉండాలి సదరు వాహనం స్కూల్ బస్సు అని తెలిసేలా ముందుభాగంలో పెద్ద బోర్డుపై 250 ఎంఎంకు తగ్గని విధంగా ఇద్దరు విద్యార్థులు(ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) నల్లరంగులో చిత్రించి ఉండాలి. ఆ చిత్రం కింద స్కూల్ బస్సు లేదా కళాశాల బస్సు అనవి నల్ల రంగులో కనీసం 100 ఎంఎం సైజు అక్షరాల్లో రాయాలి. అక్షరాల గాఢత సైజు కనీసం 11 ఎంఎం ఉండాలి. బస్సు తలుపులు సురక్షితమైన లాకింగ్ సిస్టమ్ ఉండాలి సైడ్ విండోలకు అడ్డంగా 3 లోహపు కడ్డీలను ఏర్పాటు చేయాలి. సీటింగ్ సామర్థ్యం కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లొద్దు. **డ్రైవర్ల అర్హతలు**...డ్రైవర్ వయసు 60 ఏళ్లకు మించొద్దు, పాఠశాల యాజమాన్యం ప్రతి డ్రైవర్ ఆరోగ్య పట్టికను విధిగా నిర్వహించాలి. యాజమాన్యం తమ సొంత ఖర్చుతో డ్రైవర్లకు ప్రతి 3 నెలలకోసారి రక్త పోటు, షుగర్, కంటి పరీక్షలు చేపట్టాలి. డ్రైవర్లను నియమించేందుకు ముందు అతని అర్హతలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అంశాలపై సంబంధిత ఆర్టీఏ అధికారులను సంప్రతించాలి. బస్సు డ్రైవింగ్లో కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి. డ్రైవర్, అటెండర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి.

## ఖరారు కాని పంట రుణ ప్రణాళిక

వానా కాలం సాగు ప్రారంభం

పెట్టుబడి కోసం తిప్పలు పడుతున్న అన్నదాతలు

ఈ ఏడాది పంట రుణాలు రూ. 3420 కోట్లు ?

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో పంటల రుణ ప్రణాళిక నేటికీ ఖరారు కాలేదు. వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులు రుణాల రూపంలో రైతులకు అందించేందుకు ప్రతీ ఏటా వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేస్తారు. వానా కాలంతో పాటు యాసంగి టార్గెట్ అనుగుణంగా రుణాన్ని పంపిణీ చేస్తారు. అయితే ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అధికారులు రుణ ప్రణాళికపై దృష్టి సారించలేక పోయారు. దీంతో పెట్టుబడి కోసం రైతులు వెతుకులాట మొదలుపెట్టారు. పంటల ఆధారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడంతో పాటు టార్గెట్‌కు ఆధారంగా ఆయా గ్రామాల పరిధిలో బ్యాంకులు రుణాలను అందిస్తారు. ప్రతీ ఏటా వానా కాలంలో ఎక్కువమంది రైతులు బ్యాంకుల నుండి పెద్ద ఎత్తున రుణాలు తీసుకుంటారు. యాసంగిలో తక్కువ మొత్తంలో పంట రుణాలు తీసుకుంటారు. ప్రతీ ఏటా టార్గెట్‌లో 50 నుండి 70 శాతం వరకు రైతులకు రుణాలు అందజేస్తున్నారు. రైతులు సాగు మొదలుపెట్టినప్పటికీ ఇప్పటి వరకు రుణాలు అందించకపోవడంతో ఇతర మార్గాల ద్వారా పెట్టుబడులు సమకూర్చుకుంటున్నారు.

**5,55,685 ఎకరాల్లో సాగు** /// ఈ వానా కాలం సీజనల్లో జిల్లా వ్యాప్తంగా 555685 ఎకరాల్లో సాగు చేసే అవకాశం ఉన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది, అందుకు సంబంధించి ఏఏ పంటలు ఏ మేరకు వేస్తారో కూడా ప్రణాళికలో పొందు పరిచారు. జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటలతో పాటు ఇతర పంటలను సాగు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. వరి 165854 ఎకరాలు, పత్తి 216625 ఎకరాలు, జొన్న 60200 ఎకరాలు, మిర్చి 32168 ఎకరాలు, కందులు 8343, పెసర 288 ఎకరాలు, మినుములు 874 ఎకరాలు, వేరు శనగ 2359 ఎకరాలు, నవ్వులు 551 ఎకరాలు, ప్రొద్దు తిరుగుడు 4363, పిల్లిపెసర 1530 ఎకరాలు, ఇతర పంటలు51498 ఎకరాల్లో సాగు అంచనా వేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే సుమారు 57 వేల ఎకరాల అధికం.

# ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేయాలి

మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్‌కు ఎఐఎస్ఎఫ్ వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయాలని ఎఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ కంచె వేణుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రైవేట్ పాఠశాలల, డిగ్రీ కళాశాలలలో బస్సులు రవాణా శాఖ నిబంధనలు పాటించడం లేదని, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ బస్సు కిటికీలకు గ్రిల్స్ పెట్టకుండా బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, ఫాస్టడ్ కిట్ లేకుండా క్లీనర్లను ఉంచకుండా విధ్యార్థులను తీసుకెళ్తున్నారని, ఇలా నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం లేదన్నారు. వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సులను ఫిట్‌నెస్ తనిఖీ చేయాలని, అలాగే డ్రైవర్ల లైసెన్స్‌లను తనిఖీ చేయాలని, డ్రైవర్ల లైసెన్స్‌లను తనిఖీ చేయాలని దాదాపు 30 బస్సులకు పైగా ఉంటాయని, అందులో ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి వాటిని సీజ్ చేసి ఆయా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వెంకటేష్ కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, లంకదాసరి రాహుల్, అభిలాష తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

ఎఐటియుసి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సునీల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న కేర్, ఎఎన్ఎం. హెడ్ కుక్. అసిస్టెంట్ కుక్. వాచ్మెన్, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మోడల్ గర్ల్స్ హాస్టల్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు హాజరైన ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ మోడల్ గర్ల్స్ హాస్టల్ సిబ్బందినిప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈపీఎఫ్ ఈఎస్ఐ. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు ప్రతి నెల వేతనాలు తప్పనిసరిగా అందించాలని కోరారు. కనీస వేతనాలు చట్టాలు వీరికి వర్తింపచేయాలని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు రిలీజ్ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించే వరకు ఉద్యమిస్తామని అన్నారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి మెమోరం ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల ధనలక్ష్మి గీత. మహిత. దేవమ్మ రజిత. భారతి వసంత లక్ష్మి పాల్గొన్నారు.

# 75 ఏళ్ల స్వతంత్ర భారతంలోనూ దళితులపై ఇంకా వివక్షా?



**తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గడ్డ భువనగిరి**

**అధికారంలోకి రాకపోయినా సమాజంలో చైతన్యం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా.. సమాజంలో దళితులపై ఇంకా వివక్షత కొనసాగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తంచేశారు. దళితులపై వివక్షత పోవాలంటే లాల్, నీల్ ఒక్కటే మార్గమని, ఆ ధైర్యాన్ని ఇచ్చేది మార్స్కిజం, అంబేద్కర్ సిద్ధాంతం ఒక్కటేనని, రాజ్యాంగంలో అనేక రకాల హక్కులను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపర్చారని, హక్కులను సాధించడం కోసం పోరాట మొక్కటే మార్గమని కూనంనేని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను మొదటి రోజు కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గడ్డ భువనగిరి అన్నారు. ఎన్నికల్లో నరేంద్రమోదీకి చావుతప్పి కన్నులొట్ట పోయినట్లు ప్రజలు తీర్పునిచ్చారన్నారు. అయోధ్య పేరుతో మోదీ తప్పుడు పనులు చేశారు.. కాబట్టే అక్కడ బిజెపి ఓడిపోయిందన్నారు. మతం, దేవుడి పేరుతో మోసం చేయడం సాధ్యం కాదని, కులమతాలతో సంబంధం లేకుండా కలిసుండే గొప్ప సంస్కృతి దేశప్రజలదన్నారు. మోదీకి నీతి నైతికత లేదన్నారు. మోదీ టెక్నికల్‌గా గెలిచి ప్రాక్టికల్‌గా మోదీ ఓడిపోయాడన్నారు. మాజీ సిఎంలు జగన్, కెసిఆర్, పిఎం మోదీ ముగ్గురి వైఖరి ఒకటేనని, ముగ్గురిది నియంత పోకడలే అని విమర్శించారు. తెలంగాణలో బిజెపి తానంతట తాను గెలవలేదని, బిఆర్ఎస్‌తో లోపాయకారి ఒప్పందం వల్లే ఓట్లు పడ్డాయన్నారు. బిఆర్ఎస్‌ను చంపి బిజెపిని బతికిస్తే కెసిఆర్‌కు మంచిది కాదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ బతికే ఉండాలన్నారు. అన్ని పార్టీల సహకారంతో సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహరించాలని కోరారు. వైటిడిఎ పేరుతో రూ.1200కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేశారని కెసిఆర్ చెప్తున్నారు. కానీ ఆలయ అభివృద్ధికి చేసిన ఖర్చులకు లెక్కలు లేకుండా పోయాయన్నారు. ఆలయ అభివృద్ధి ఖర్చులపై కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా విచారణ చేపట్టాలన్నారు. సిపిఐ అధికారంలోకి రాకపోయినా సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ముందున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినోళ్లు ఎవరైనా జైలులో పెట్టాల్సిందేనన్నారు. ప్రభుత్వంలో భాగమైనా.. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలుఆపే ప్రసక్తే లేదని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, డిహెచ్‌పిఎస్ గౌరవ అధ్యక్షులు కె.ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలగానీ సత్యనారాయణ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏషాల అశోక్, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, కొల్లూరు రాజయ్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెల్లంకి మహేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, నాయకులు కళ్ళపెల్లి మహేందర్, అనేమైన వెంకటేశం, శ్రీధర్, వడ్లకొండ భారతమ్మ, పేరబోయిన బంగారు, మునుకుంట్ల నరసమ్మ ఆరే పుష్ప, ఎంజాయ్ హేమలత, మద్దూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి



అజయ్‌సారథిరెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి అజయ్‌సారథిరెడ్డి,, అంగన్‌వాడీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఎఐటియుసి అనుబంధం రాష్ట్ర సమితి పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్‌లలో వినతిపత్రాలు అందజేశారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో సిడిపిఓ రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్‌సారథి రెడ్డి, ఎల్లారీశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. హెల్పర్లకు కనీస వేతనం 21వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అద్దె, గ్యాస్ బిల్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు బానోతు లలిత కీసర సౌమ్య శ్రీ పెరుగు వరలక్ష్మి రజియా శివకుమారి పద్మ స్వప్న భానుమతి, పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇంటిపట్టాలివ్వాలి

గుడిసెలు వేసుకున్న నివాసముంటున్న నిరుపేదలకు ఇంటిపట్టాలివ్వాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని భూ పోరాట కాలనీలో సమావేశం జరిగింది. సమావేశానికి వెలుగు శ్రావన్ అధ్యక్షత వహించారు. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేయడంతోనే ప్రజలు కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇంటి నెంబర్లు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, నర్రా శ్రావణ్, వెలుగు శ్రవణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, రాగం మల్లయ్య, మిర్యాల మల్లికార్జున్ కోన సత్యం బాలాజీ హర్షవర్ధన్ భూ పోరాట కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లస్థలాలివ్వాలి : సిపిఐ



**ప్రజాపక్షం/దండేపల్లి :** పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ దండేపల్లి మండల కార్యదర్శి పెరిక రాకేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పేదలకు ఇండ్ల స్థలాలు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ పకారం ఇళ్ళ స్థలాలు ఇవ్వడంతో పాటుగా పక్కా గృహాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదని, ప్రజల కనీస అవసరాలను సైతం తీర్చలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉండటం శోచనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఎఐటియుసి నాయకులు మేకల దాసు, నాయకులు మేదరి దేవవరం, భూమన్న, మండల ప్రజలు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలపై పోరాటం

**మంచిర్యాల :** విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేసేది ఎఐఎస్ఎఫ్ మాత్రమేనని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఎఐఎస్ఎఫ్‌లో పలువురు విద్యార్థి సంఘం నాయకులు చేరగా వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ చదువు పోరాడు అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ, దేశంలో కాశాయికరణకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లా అడక్ కమిటీని ప్రకటించడం జరిగింది. జిల్లా కన్వీనర్‌గా బచ్చలి అభిరామ్, కోకన్వీనర్‌గా జిలకర సిద్ధార్థను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, ఎఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు కామెరా దుర్గారాజ్, రామగిరి కుమారస్వామి, కాసర్ల రవి, వేల్పుల సాయి నిక్షిత్, బచ్చలి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# వాయనాడ్‌లో సిపిఐ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

లేవన్నారు. సిపిఐ, ఎల్‌డిఎఫ్‌లు బిజెపికి అనుకూలమైన పనులేవీ చేయవని, కాబట్టి కచ్చితంగా వాయనాడ్‌లో తమ అభ్యర్థిని నిలబెడతామని చెప్పారు. ప్రియాంక అభ్యర్థిత్వం గురించి ప్రశ్నించగా, కాంగ్రెస్‌కు ఏ నియోజక వర్గంలోనైనా తనఅభ్యర్థిని నిలబెట్టే స్వేచ్ఛ ఉందన్నారు. వాయనాడ్‌ను ఖాళీ చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక అయితే, రాహుల్ గాంధీ వంటి ప్రముఖ నాయకుడిని దక్షిణాదికి తీసుకురావాల్సిన అవసరం లేదని వామపక్ష నేత అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వాయనాడ్ నుంచి రాహుల్‌పై సిపిఐ సీనియర్ నేత అన్నీ రాజా పోటీ చేశారు. కాగా, రాహుల్ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి లోక్‌సభ స్థానాన్ని ఉంచుకుంటారని, అతని సోదరి ప్రియాంక పోటీచేసే వయనాడ్ స్థానాన్ని ఖాళీ చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు.

# ఆ నోటిఫికేషన్లను ఉపసంహరించుకోండి

ప్రభుత్వానికి ఎఐటియుసి డిమాండ్

**న్యూఢిల్లీ:** పెన్షన్ పథకాన్ని సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈనెల 14వ తేదీన జిఎస్ఆర్ 325 (ఇ), జిఎస్ఆర్ 326 (ఇ), జిఎస్ఆర్ 327 (ఇ), జిఎస్ఆర్ 329 (ఇ), జిఎస్ఆర్ 330 (ఇ) గెజెట్ నోటిఫికేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎఐటియుసి డిమాండ్ చేసింది. ఉద్యోగుల తరపున యాజమాన్యాలు తమ వాటాను సకాలంలో చెల్లించకపోయినా లేదా చెల్లింపులు జరపకపోయినా ఇప్పటి వరకూ జరిమానా విధించేవారని, కొత్త సవరణలతో ఈ జరిమానాలను ప్రభుత్వం రద్దు చేసిందని ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రావిడెంట్ ఫండ్ పథకం, పెన్షన్ పథకం, ఇడిఎల్ఐ పథకాలకు సంబందించిన సవరణలను బయటకు రాకుండా కేంద్రం అడ్డుకుందని ఆరోపించారు. ఇపిఎఫ్ వ్యవహారాలను పరిశీలించే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌కు కూడా ఈ మార్పుల గురించి చెప్పలేదని విమర్శించారు. యామాన్యాలకు అనుకూలంగా, ఉద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా జారీ చేసిన గెజెట్ నోటిఫికేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీలకు, ఆయాలకు రూ.18వేల వేతనం

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య డిమాండ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అంగన్‌వాడీ, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి ఆద్వర్యంలో కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి 2023లో సెప్టెంబర్ నెలలో జీవో 10ని విడుదల చేసిందని, ఈ జీవో ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు 1 లక్ష, ఆయాలకు 50 వేల బెనిఫిట్ ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఈ జీవోకు వ్యతిరేకంగా 24 రోజుల పాటు సమ్మె నిర్వహించడం జరిగిందని, సమ్మెకాలంలో కాంగ్రెస్ నాయకులు దీక్షలకు సంఘీభావం తెలిపారని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఈ జీవోను జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని, దీనిని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.10 లక్షలు , ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో పాటు ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం టీచర్లకు, ఆయాలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని కోరారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మెకాలపు వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అంగన్‌వాడీ టీచర్లను ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపెడుతున్నారని, తద్వారా వీరికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పొందుతున్న వీరిని ప్రభుత్వ వెబ్‌సైట్‌లో సవరణ చేసి ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 60 సంవత్సరాల లోపు ఉన్న వారిని వాలంటరీ రిటైర్మెంట్‌కి అనుమతించాలని, అంగన్‌వాడీ టీచర్ల ఆయాల నియామకాల్లో కారుణ్య నియామకాలు జరపాలని ,అంగన్‌వాడీ టీచర్స్‌కు మిషన్ భగీరథ సర్వే పనులు అప్పగించవద్దని, పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎ.రజిత, ప్రధాన కార్యదర్శి డి.రజిత, జిల్లా నాయకురాల్లు వై.పద్మ, బి.కవిత, అంబికా దేవి, భూలక్ష్మి తదితరులున్నారు.

# అతి పెద్ద శత్రువు ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఉన్నాయి. 'ప్రియాంక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు. ఏ శక్తులను మీ పార్టీకి, దేశ ప్రజలకు అతి పెద్ద శుత్రవుగా భావిస్తున్నారు. ఫాసిస్ట్ శక్తులా లేదా వామపక్ష పార్టీలా?' అన్నీ రాజా ప్రశ్నించారు. అయితే, ఈ చర్య ఇండియా కూటమి ఐక్యతను ప్రభావితం చేయదని, మతతత్వ శక్తులను ఓడించేందుకు సిపిఐ కట్టుబడి ఉందని ఆమె అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక, సిపిఐ ఆ ఎన్నికలను విశ్లేషించిందని, ఇది సాధారణ పాలన మార్పు కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడులు జరిగే పరిస్థితికి దారితీస్తుందని భావించామన్నారు. 'ఈ దేశానికి అతిపెద్ద శత్రువు మతఫాసిస్ట్ శక్తులే అని కాంగ్రెస్ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, ఏ పార్టీ ఒంటరిగా వాటిని ఓడించలేదని, అందుకే వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక పార్టీలు ఏకతాటిపైకి రావాలని' అని అన్నీరాజా ఆకాంక్షించారు. ఇండియా కూటమి బలోపేతానికి సిపిఐ ఎల్లవేళలా కృషి చేస్తుందని, కూటమిని నిర్వీర్యం చేసేందుకు తాము చేసిందేమీ లేదన్నారు. ఫాసిస్టు శక్తులను ఓడించడమే లక్ష్యంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు గట్టిగా కలిసి రావాలని ఆమె కోరారు. తాము ఎన్నికల్లో విజయం సాధించామా, ఎందుకు అధికారంలోకి రాలేకపోయామో ఇండియా కూటమి విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పొరపాట్లను సరిదిద్దుకుని ఇండియా కూటమిని బలోపేతం చేయాలని, ఇది సిపిఐకి అత్యంత ముఖ్యమైన అంశమని ఆమె అన్నారు.

వాయనాడ్ నుంచి మళ్లీ పోటీ చేస్తారా అని అడిగిన ప్రశ్నకు, పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పోటీ చేయాలా వద్దా అనేది పార్టీ నిర్ణయిస్తుంది.. పార్టీ ఫోరమ్‌పై నా అభిప్రాయాన్ని ఉంచుతాను. జులైలో మా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం జరగనుంది. దాని కంటే ముందు కేరళ పార్టీ నాయకత్వం సమావేశము వుంది. అందులో చర్చించి నిర్ణయం తీసుకుంటాం' అని అన్నీ రాజా స్పష్టం చేశారు.

# ల్యాబ్ నుంచే ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

బెంగుళూరు,మాదాపూర్‌లలోని కన్వర్జన్స్ ఇన్నేవేషన్ ల్యాబ్ కేంద్రాలపై సిట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సర్వలు, కీలకమైన హార్డ్‌డిస్క్‌లతో పాటు కంప్యూటర్లు, పెన్ డ్రైవ్‌లు, డివైస్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.కన్వర్జన్స్ ఇన్నేవేషన్ ల్యాబ్ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)కి సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నికల్ సపోర్టు )అందిస్తుంది. ఈ క్రమంలోనే ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్‌లో సదరు ల్యాబ్ చైర్మన్ బూసిపాల్ రవికుమార్, మేనేజర్లు రాగి అనంతచారి, ఎస్ఇ సీతరామశ్రీనివాస్‌లు పూర్తిసహాయ సహకారాలు అందించారని సిట్ దార్యప్తులో తేలింది. ఈ ముగ్గురి విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఫోన్ ట్యాపింగ్ కోసం మూడు జిల్లాలలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని చెప్పినట్లుగా తెలిసింది. ఇన్నోవేషన్ ల్యాబ్ చైర్మన్ రవి కుమార్ ఇల్లు కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. రవికుమార్ ఇంట్లో దాచిపెట్టిన హార్డ్ డిస్క్‌లను స్వాధీనం పరుచుకున్నారు. ప్రతిపక్ష నేతల ఇళ్లతోపాటు మూడు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేయడంలో రవికుమార్ కీలకపాత్ర పోషించాడు. ఈ ముగ్గురి స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు రికార్డు చేశారు. ల్యాబ్ నిర్వాహకులను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. అలాగే అమెరికాలో ఉన్న ప్రధాన నిందితుడు మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు ఓ టివి ఛానల్ యజమానిని ఇండియాకు రప్పించేందుకు సిట్ అధికారులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే వీరిపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావును విచారిస్తేగాని ఈ కేసు దర్యాప్తు ఊపందుకుంటుంది. ఆ తరువాతనే అతని వాంగ్మూలం ఆధారంగానే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన అ ప్పటి ప్రభుత్వపెద్దల పేర్లు బహిర్గతం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఫోన్ రికార్డింగ్‌లు ఉన్నట్లేనా..?

ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పలువురి రాజకీయ నేతల రికార్డులను ఎస్ఐబి డిఎస్పి ప్రణీత్‌రావు ధ్వంసం చేసినా ..వాటి తాలుకూ కాపీలు ఇన్నోవేషన్ ల్యాబ్ చైర్మన్ రవి కుమార్ ఇంట్లో లభించిన హార్డ్‌డిస్క్‌లో క్షేమంగా ఉన్నట్లు తెలిసింది. ఇదే గనుక నిజమైతే ఈ కేసులో మైలు రాయి దాటినట్లే అవుతుంది. రవికుమార్‌కు చెందిన ల్యాబ్‌లో లభించిన హార్డ్‌డిస్క్‌లలో కూడలో ట్యాపింగ్‌కు పాల్పడిన రికార్డులు భద్రంగా ఉన్నట్లు సమాచారం.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## షెడ్యూల్ 9,10 సంస్థల అంశాలు పరిష్కరించండి

ప్రజాపక్షం/హైదరాబాద్ : విభజన అంశాల్లో భాగంగా ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోని 9వ షెడ్యుల్‌లోని 30 సంస్థలు, 10వ షెడ్యుల్‌లోని 102 సంస్థలకు చె ందిన అంశాలను వెంటనే పరిష్కరించాలని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ఆటంకం లేకుండా సమస్యలను పరిష్కరించి, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. రాజకీయా ప్రయోజనాలు తమకు ముఖ్యంకాదని, కొందరి ప్రయోజనాలు కోసం నిర్లక్ష్యం చేస్తే తాము ఊరుకోబోమనిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే నీళ్ళు, నీధులు, నియామకాలు అని, రాష్ట్రం ఏర్పాడినప్పటికీ కొన్ని అంశాలు ఇప్పటికీ పరిష్కారం కానివి ఉన్నాయని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## టీచర్ల ప్రమోషన్లను తప్పుబట్టిన హైకోర్టు

హైదరాబాద్ : టీచర్ల ప్రమోషన్ల వివాదం విచారణలో ఉండగానే ఆ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టడంపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పటికే జరిపిన ప్రమోషన్ల ఉత్తర్వులను వాపస్ తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ తీరు కోర్టు ధిక్కారమే అవుతుందని అభిప్రాయపడింది. టీచర్ అర్హత పరీక్ష (టెట్)తో సంబంధం లేకుండా ప్రమోషన్స్ ఇవ్వాలని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను డివిజన్ బెంచ్ నిలిపివేస్తూ జస్టిస్ అభినంద్ కుమార్ సావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశించింది. విచారణకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన హాజరయ్యారు. ఆమె చెప్పిన వివరణపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. టెట్‌కు సంబంధించి రెండు విభిన్న ఆర్డర్స్ ఉన్నందున వాటి తిరిగి సింగిల్ జడ్జి విచారణ పూర్తి చేసి తీర్పు చెప్పాలంది. ఈ ఆదేశాల తర్వాత ప్రభుత్వం ప్రమోషన్స్ ప్రక్రియ చేపట్టడంపై బెంచ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ప్రమోషన్‌కు వీలుగా ఉత్తర్వులు ఇవ్వలేమంది.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

### జిహెచ్‌ఎంసి ఇవిడిఎం డైరెక్టర్ ఎన్.ప్రకాష్‌రెడ్డి






ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని జిహెచ్‌ఎంసి ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ డైరక్టర్ ఎన్.ప్రకాష్ రెడ్డి అన్నారు. శేరిలిగంపల్లిలోని మోర్గాన్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సలార్పురియా నాలెడ్జ్‌సిటీలో తమ ఉద్యోగులకు అగ్ని ప్రమాదాలపై 'బిసెక్యూర్' అంశంపై భద్రతా వారోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అగ్ని ప్రమాద నివారణ, జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు వ్యవహరించాల్సిన అంశాలపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన అంశాలను ప్రకాష్ రెడ్డి ఉద్యోగులకు వివరించారు. ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందుకు భవనాల్లో ప్రమాద నివారణ పరికరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సులువుగా వెలుపలికి వెళ్లేందుకు వీలుగా భవనాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవిడిఎం, డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రమాదాలు జరిగినప్పుడు వినియోగించే 19, 21 పరికరాలను ప్రదర్శించారు. వివిధ రెస్క్యూ ఆపరేషన్‌లలో వినియోగించే పరికరాలు ప్రదర్శించడంతో పాటు వాటి ఉపయోగాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన ముఖ్యమైన ప్రోటోకాల్, భద్రతా చర్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి ఈ సమాచార కార్యక్రమాన్ని ప్రదర్శించారు. రోజంతా, డిఆర్‌ఎఫ్ బృందాలు స్టేషన్ ఫైర్ ఆఫీసర్, ఎమర్జెన్సీ ఆఫీసర్‌తో కలిసి వివిధ విపత్తు, సంబంధిత పరికరాలను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ప్రమాద నివారణ చర్యలు, అత్యవసర పరిస్థితులలో వ్యవహరించాల్సిన అంశాలను ఉద్యోగులు శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు.

## బాధితులకు అండగా ఉంటాం



ప్రజాపక్షం/షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ బాధితులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని మామిడిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు జినుకుంట్ల నవీన్‌గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం పిడుగుపడి ఆరు మేకలు, రెండు గొర్రెలు మృతిచెందాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బాధిత రైతు బొద్ద శంకరయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ రైతు బొద్ద శంకరయ్యకు జీవనాదారం అయిన మేకలు, గొర్రెలు పిడుగుపడి మృతిచెందడం దురదృష్టకరమన్నారు. బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం పార్టీ ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటి ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి, నేతలు వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రెబల్ చిట్టి యాదవ్, రామకృష్ణ యాదవ్, విక్రమ్, సురేందర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎపిఎంపై చర్యలు తీసుకోండి

### తహసీల్దార్, ఎంపిడిఒలకు ఫిర్యాదు చేసిన నేతలు



ప్రజాపక్షం/షాద్‌నగర్: మహిళా సమాఖ్యలో పనిచేస్తున్న మహిళలతో అసభ్యంగా వ్యవహరిస్తున్న వెలుగు ఎపిఎం రామస్వామిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకుడు మచ్చ సుధాకర్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి తహసీల్దార్‌కు, ఎంపిడిఓకు వినతిపత్రం ఇచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మహిళలకు గౌరవించాల్సింది పోయి వారిపట్ల అసభ్యంగా వ్యవహరించడంతోపాటు అనేక ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఎపిఎం రామస్వామిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడంతోపాటు విధుల నుండి సస్పెండ్ చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, కొమరంబండ శ్రీశైలం, నేతలు కోనేరు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గూడస్వామీ, అనిల్, గొల్ల మల్లేష్, గడ్డమీది రాజు, కారుకొండ సుధాకర్, విఠల్, హరీష్, రామ్, లక్ష్మణ్, శ్రావణ్, రవీందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## వాననీటిని ఒడిసిపట్టే ప్రాజెక్టు ప్రారంభించిన సహారా స్టేట్స్



ప్రజాపక్షం/హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణ, వనరుల సంరక్షణలో ఆదర్శ విధానాలు పాటించడమే కాకుండా ఆయాపద్ధతులపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తోన్న హైదరాబాద్ ఎల్‌బినగర్ సమీపంలోని సహారా స్టేట్స్ నివాసితులు వాననీటిని ఒడిసి పట్టేందుకు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 42 ఎకరాల్లో విస్తరించి, 900 కంటే ఎక్కువ కుటుంబాలతో కలిగి ఉన్న గేటెడ్ కమ్యూనిటీలో ఏడాదికి 1500 మిలియన్ లీటర్లని (15కోట్ల లీటర్లు ) సంరక్షించే ప్రాజెక్టుని ప్రారంభించారు. ఇగ్‌నైటింగ్ మైండ్స్ వాక్ ఫర్ వాటర్ ఫౌండేషన్ కన్సల్టెన్సీలో ఆ సంస్థ వ్యవస్థాపకులు, కమ్యూనిటీ నివాసి కరుణాకర్‌రెడ్డి ప్రోత్సాహంతో వర్షపు నీటిని ఒడిపిపట్టే సరికొత్త ప్రాజెక్టుని ప్రారంభించారు. ఇందులో భాగంగా గెటెడ్ కమ్యూనిటీ పరిధిలో 12 ఇంకుడు గుంతలు, 2 ఓపెన్ వెల్స్‌ను పునరుద్దరించనున్నారు. సహారా స్టేట్స్‌లో పడిన వర్షపు నీటిని ఆ ఇంకుడు గుంతలు, ఓపెన్‌వెల్స్‌లోకి మళ్లించి భూగర్భ జలాలను రీచార్జ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా పట్టణ నీటి ఎద్దడి, వాతావరణ మార్పులను సులువుగా ఎదుర్కోగలమని, నగరాల్లో ఉన్న ప్రతి గేటెడ్ కమ్యూనిటీ ఇలాంటి విధానాలను పాటించాలని సహారా స్టేట్స్ నివాసితులు సూచిస్తున్నారు. ఇటీవల కమ్యూనిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సయ్యద్ జానీ, వెల్ఫేర్ అసోసియేషన్ మేనేజింగ్ కమిటీ ఈ నీటి సంరక్షణ ప్రాజెక్ట్‌ను ఆచరణలోకి తీసుకువచ్చారు. వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులతో నీటి కోసం నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని, ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వర్షపు నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సహారా స్టేట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ జానీ అన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, నరసింహ గౌడ్, కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఎమ్‌ఆర్‌ఓ నరసింహాచారి, ఇగ్నైటింగ్ మైండ్స్ వాక్ ఫర్ వాటర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులకు గ్రీన్ ఛానల్

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్

ప్రజాపక్షం/హైదరాబాద్: ముందుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కోసం గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ తెలిపారు. వైద్య ఆరోగ్యానికి సంబంధించి మూడు రకాల టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం గవర్నమెంటు మెడికల్ కాలేజీలను ప్రాంతాల వారీగా సర్వే చేయకుం డా అవసరం లేకుండా ఇచ్చారన్నారు. జర్నలిస్టులను మంత్రి దామోదర రాజనర్సింహ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు ఆసుపత్రుల పర్యవేక్షణకు క్లినికల్ ఎస్టాబ్లిష్, ఫార్మా మెడికల్‌లో డ్రగ్స్ నియంత్రణకు, ఫుడ్ క్వాలిటీ కోసం మొత్తం మూడు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లు కూడా దొరకని పరిస్థితి నెలకొన్నదని, అందుకే మెడికల్ ప్రొఫెషన్ ఎప్పుడూ స్లోగా పెరగాలని సూచించారు. ప్రతి 35కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామని, కొత్తగా 75ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. డయాగ్నోస్టిక్ సెం టర్లను ప్రభుత్వ ఆసుపత్రులకు లింక్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఉస్మానియా ఆసుపత్రిని గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. పదేళ్లు పాలించి కనీసం ఉస్మానియా ఆసుపత్రిని కొత్తగా కట్టలేదన్నారు. హైదరాబాద్‌కు పక్కనే ఉన్న మహేశ్వరంకు మెడికల్ కాలేజీ ఎందుకు అనుమతి ఇచ్చారో తెలియదన్నారు. ఇంజినీరింగ్ కాలేజీల మాదిరిగా మెడికల్ కాలేజీలు కుప్పకూలిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కోసం రూ.9 వేల కోట్లను లోన్ రూపంలో తీసేసుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ కిట్‌లో మార్పులు చేస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ చేయూత



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు సాయం అందిస్తూ వస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలిపారు. మాదాపూర్‌లోని ప్రాంతంలోని ఓ కార్యలయంలో ఆఫిస్ బాయ్‌గా పనిచేస్తున్న చారి కుటుంబానికి చేందిన పిల్లలు శ్రీనిఖిత 8వ తరగతి చదువుతుండగా, నవ సాయి 5వ తరగతి చదువుతున్నారని వారి చదువు కొరకు అర్థిక సహాయం అందించి తమను అదుకొవాలని విద్యార్థి తల్లిదండ్రులు హోప్ ఫౌండేషన్‌ను అర్థించడంతో స్పందించిన లయన్స్ క్లబ్ హోప్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ విద్యార్థినులు ఇద్దరికి చదువులకు కావలసిన 30 వేల రూపాయలు అందజేశారు. అర్థిక సహయం అందించినందుకు విద్యార్థి తల్లిదండ్రులు ధన్యవాదాములు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ సభ్యులు సామ నాగరాజు, గాలి కృష్ణ, మధుసూధన్‌రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంపులో దండోరా కృషి మరువలేనిది



ప్రజాపక్షం/హయత్ నగర్ : దివ్యాంగుల పెన్షన్ పెరగడంలో సహకారం అందించినందుకు దివ్యాంగుల సంఘం నాయకులు, మాజీ పిసిసి చైర్మన్, ప్రస్తుత టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వర రావును మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహం మలక్‌పేట నందు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జూపాక వేణు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటులో వివిధ పార్టీలతో పాటుగా దండోరా తన వంతు సహకారం అందించడం జరిగిందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ దివ్యాంగుల పక్షాన బలంగా పోరాడుతూ అండగా నిలబడిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో క్షత్రియ సంగం ప్రధాన కార్యదర్శి శివ రతన్,ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు గోరే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ తైబజార్ వేలం దక్కించుకున్న మహమ్మద్ దస్తగిరి

ప్రజాపక్షం/నార్సింగి: మణికొండ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తైబజార్ వేలం పాట నిర్వహించారు. మొత్తం 16 మంది వేలం పాటలో పాల్గొనగా మహమ్మద్ దస్తగిరి రూ.31,05,000లతో దక్కించుకున్నారు. వేలంపాట మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు మున్సిపల్ లో నిర్వహించే ప్రాంతాలలో తై బజార్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం తైబజార్ నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రమణమూర్తి పాల్గొన్నారు.

## కాలేజీ విద్యార్థులకు గంజాయి సరఫరా

### మూడున్నర కేజీలు పట్టివేత.. ఇద్దరి అరెస్టు

ప్రజాపక్షం/హైదరాబాద్: నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, కళాశాలల విద్యార్థులకు గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి మూడున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ పోలీసుల కథనం మేరకు శామీర్‌పేట మండలం దేవరయాంజల్‌లో ఒరిస్సాకు చెందిన శంకర్ బాగ్, సిబాకిలాలు గంజాయి అమ్మకాలు చేపడుతున్నారనే పక్కా స మాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ఐ ఎం.నవినీతా సిబ్బంది కలిసి పట్టుకున్నారు. ఈగంజాయిని మేడ్చల్ ప్రాంతంలోని ఇండస్ట్రియల్ ప్రాంతాల్లోను, ఇంజనీరింగ్ కళాశాలల దగ్గర అమ్మకాలు జరుపుతున్నట్లు విచారణలో తేలింది. ఈ ఇద్దరూ నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు హజరు పరిచారు. వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బందిని డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, డిపిఇఒ షెక్ పతియాజుద్దీన్, ఎఇఎస్ మాధావయ్య అభినందించారు

## దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : దివ్యాంగులను ఉత్పాదక పౌరులుగా తీర్చిదిద్దాలని ఎఎంఎఫ్ ట్రస్టీ, బాహుబలి నిర్మాత, ఆర్కా మీడియా సిఇఒ శోబు యార్లగడ్డ తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఎఎంఎఫ్), జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జెఎన్‌వి రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహించిన జాతీయ 8వపారాస్పోర్ట్స్ ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. నవోదయ విద్యాలయ సమితి డిప్యూటి కమిషనర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రెండున్నరేళ్లలో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో మాఅనుబంధం ఒకనిర్దిష్ట రూపాన్ని సంతరించుకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రత్యేక అవసరాల పిల్లలను 185మందిని ఇక్కడకు తీసుకు వచ్చి ఆతిథ్యం ఇవ్వగలిగామని చెప్పారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా పాల్గొన్నారు.

## పదేండ్ల విద్యుత్ సమస్య పరిష్కారం

### రూ.కోటి64 లక్షల ఉప్పల్ స్టేడియం కరెంట్ బిల్లు చెల్లింపు

### హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు



ప్రజాపక్షం /హైదరాబాద్ : పదేండ్లుగా తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ (టిజి ఎస్‌పిడిసిఎల్ )తో నడుస్తున్న విద్యుత్ వివాదానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు నేతృత్వంలో కార్యవర్గం ముగింపు పలికింది. 2015లో పురుడు పోసుకున్నా ఈ విద్యుత్ జగడానికి తమ కార్యవర్గం శుభం కార్డు వేసిందని జగన్‌మోహన్ రావు వెల్లడించారు. సుమారు రూ.1.64 లక్షల విద్యుత్ బిల్లు బకాయిగా ఉండగా, ఐపీఎల్ సమయంలో తొలుత రూ.15 లక్షలు చెల్లించామని చెప్పారు. మిగిలిన మొత్తం 45 వాయిదాల్లో చెల్లిద్దామని ఆలోచన చేసినా హెచ్‌సీఏ పేరు ప్రతిష్టలను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి అంతా చెల్లించామన్నారు. మంగళవారం టిజి ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీకి రూ.1 కోటి 48 లక్షల 94 వేల 521ల మొత్తాన్ని చెక్ రూపంలో అందించినట్టు చెప్పారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ ఆధ్వర్యంలో కోటి లోని డిఎంఇ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఆశా వర్కర్ల వేతనాలను రూ.9వేల నుంచి రూ.18 వేలకు పెంచుతామని ఇచ్చినా హామిని వెంటనే నేరవేర్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆశావర్కర్లందరికీ ఈఎస్‌ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లను సమస్యను తక్షణమై పరిష్కరించాలన్నారు. ధర్నా అనంతరం డి ఎం ఈ జాయింట్ డైరెక్టర్ డాక్టర్‌పద్మజాకు వినతి పత్రం సమర్పించారు.

## యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి



ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలో, కళాశాలలో ఘనంగా నిర్వహించాలని, యోగా దినోత్సవంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యాలు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని ను పురస్కరించుకుని ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లో నిర్వహించిన కర్టెన్ రైజర్ ప్రోగ్రాంలో ఫ్లాగ్ ఆఫ్ చేసి యోగ వాక్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయుష్ డిపార్ట్మెంట్ కమిషనర్ ప్రశాంతి, డైరెక్టర్ పాణికిరణ్, నేచురపతి, హోమియోపతి విద్యార్థులు పాల్గొన్నారు..

## విద్యా హక్కు చట్టం అమలుపై వివరణ ఇవ్వండి

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం 2009లో పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యా హక్కు కల్పిస్తూ చట్ట రూపకల్పన చేసినప్పటికీ దానిని నేటి వరకు ఎందుకు అమలు చేయలేదని రాష్ట్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఉచిత నిర్బంధ విద్యా చట్టం అమలు ఏవిధంగా జరిగిందో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రాన్ని ఆదేశించింది. విచారణను 2 వారాలకు వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ డివిజన్ బెంచ్ ప్రకటించింది. ఆ చట్టంలో 121సీ ప్రకారం ప్రైవేట్ స్కూల్స్‌లో పేద విద్యార్థులకు 1 నుంచి 10 వ తరగతి వరకు 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయించాలి. ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని న్యాయవాది యోగేష్ పిల్ వేశారు. దీనిపై విచారణ ఈ నెల చివరికి వాయిదా పడింది.

## రహదారుల నిర్మాణానికి పెద్దపీట

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/షాద్‌నగర్: గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీత వేసిందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొందుర్గు మండలం ఉత్తరాస్‌పల్లి గ్రామంలో ఐదు లక్షలతో వేసిన మట్టి రోడ్డును ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు అనుసందానంగా ఉన్న రోడ్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. రీజినల్ రింగ్‌రోడ్డు ఈ ప్రాంతం మీదుగా వెళ్తుందని, దాంతో ఎంతో అభివృద్ధిసాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రోడ్డు బాగుంటే భూముల విలువలు పెరగడమే కాకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందన్నారు. రోడ్లు బాగుంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించడంతోపాటు ఉన్న వ్యవసాయ భూములకు విలువ పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలందరు సహకరించాలని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఉత్తరాస్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు సక్రమంగా రావడం లేదని, బోర్లు వేయించి తాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేయాలని గ్రామస్తులు ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్‌కు కోరారు. విద్యుత్ సరఫరాలో ఎక్కువగా కోతలు ఉన్నాయని, కోతలు లేకుండా విద్యుత్‌ను అంధించాలని రైతులు ఎంఎల్‌ఏను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, అంజిరెడ్డితోపాటు రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

## కబ్జాదారుల చెర నుంచి భూదాన్ భూమిని కాపాడండి

### సిపిఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ్మ



ప్రజాపక్షం/హయత్ నగర్ : 57 సర్వే నెంబర్ లో గల భూదాన్ భూమిని కబ్జాదారుల చెర నుండి కాపాడాలని సిపిఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ్మ అధికారులను కోరారు. మంగళవారం సిపిఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, కందుల సుధాకర్ కలిసి సరూర్‌నగర్ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. కర్మన్ ఘట్ లో 57 సర్వే నెంబర్ లో గల భూదాన్ భూమిని కబ్జాదారుల చెర నుండి కాపాడాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం మండల కార్యదర్శి బాతరాజు నరసింహ మాట్లాడుతూ ఇటీవల కాలంలో భూముల రేట్లు ఆకాశమంటిన తరుణంలో భూకబ్జాదారులు రెచ్చిపోయి ప్రభుత్వ, భూదాన్ భూములను కబ్జాలు చేస్తూ ఎదురు ప్రశ్నించిన వారిపైన దాడులకు దిగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. భూకబ్జాదారులపై తక్షణమే చట్టపరంగా చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే, ఏ విధంగానైతే అధికారులు స్పందిస్తారు. అదేవిధంగా ఇలాంటి కబ్జాదారుల పైన కూడా స్పందించాలని కోరారు. అట్టి భూమిని ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలని, లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ తరపున పేద ప్రజలకు గుడిసెలు వేయించి,వారికి నివాస వసతులు కల్పిస్తాం అని ఆయన హెచ్చరించారు.



## 53 వేల మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తాం

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**ప్రజాపక్షం / జడ్చర్ల :** జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బూట్లు అందిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిల్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం నాడు జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో సుమారు 53,000 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారందరికీ తన సోంత ఖర్చులతో ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను గుర్తించి వివరాలు సేకరించాలని ఆయన సూచించారు. కొంతమంది విద్యార్థులు కాళ్లకు చెప్పులు లేక గుడ్లు లేక అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ప్రతి ఒక్క విద్యార్థికి షూ ఇప్పిస్తానని ఆయన తెలిపారు. పాఠశాలల అభివృద్ధి గురించి దృష్టి సారించి అవసరమైన నిధులు సమకేర్చి ముందుకు నడిపిస్తానని ఆయన పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని బాలా నగర్ మిడ్జిల్ జడ్చర్ల మండలాలలో అవసరమైన ప్రాంతాల్లో బ్రిడ్జిలు ఏర్పాటు చేయనున్నట్లు రోడ్లు లేని ప్రాంతానికి రోడ్లు వేయిస్తానని ఆయన తెలిపారు . రాష్ట్ర రోడ్ల భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కలిసి సుమ 106 కిలోమీటర్ల పైగా రోడ్డు పనులు ప్రారంభించినట్టు ఆయన తెలిపారు . గతంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాతనే అభివృద్ధి ప్రారంభమైందని ఆయన ఆరోపించారు . కాంగ్రెస్ అభ్యరి వంశీ ఓడం పాలు ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు .జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు .ముఖ్యంగా ఇసుక అక్రమ రావాణా అడ్డుకోవాలనిఆయన సూచించారు .ఈ విలేకరుల సమావేశంలో నాయకులు బుర్ల వెంకటయ్య శివకుమార్ రవిశంకర్ రమేష్ అయ్యన్న యాదయ్య రాజు తదితరులు పాల్గొన్నారు .

## నిధమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ నిధమ్ గచ్చిబౌలి, హైదరాబాదులో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిదిమల్‌లో ఇంటర్, డిగ్రీ బీఎస్సీ, బిబిఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టూరిజం, హస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీ లలో పనిచేసే అవకాశం లభిస్తుంది. క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇండస్ట్రీ లో అనేక అవకాశాలు అభిస్తాయి. జాతీయ స్థాయి విద్యా విధానంతో నిధమ్ లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందింస్తున్నది. అడ్మిషన్, ఇతర వివరాలకు హైదరాబాద్ లో వున్న నిధమ్ 955370034 లేదా 955370035 నెంబర్‌లో సంప్రదించగలరు.

## కలెక్టర్‌ను కలిసిన జెడ్‌పి చైర్మన్, సిఇఒ



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయిని మంగళవారం కలెక్టరేట్‌లో కలిసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జడ్పిసిఈఓ రాఘవేంద్ర రావు, పుష్ప గుచ్చాలు అందిం చి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు, ఉద్యోగులు, నూ తన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## కొండ చిలువ పట్టివేత

**ప్రజాపక్షం / శ్రీరంగాపురం :** మండల పరిధిలో గల శ్రీ రంగనాయక స్వామి రిజర్వాయర్‌లో నుంచి చేపలు బయటికి వెళ్లకుండా కుడి కాలువ దగ్గర ఏర్పాటు చేసిన వలలో చిక్కుకున్న కొండ చిలువను గుర్తించిన స్థానిక మత్స్యకారుల టైలర్ అంజి, లోకేష్ వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలో హోం గార్డుగా పని చేస్తున్న కృష్ణాసాగర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాణికి సమాచారం ఇచ్చి వెంటనే శ్రీరంగాపురం రిజర్వాయర్ దగ్గరకు చేరుకొని వలలో చిక్కుకున్న 8 అడుగుల కొండ చిలువను కాపడటం జరిగింది. అనంతరం వనపర్తి డిఎఫ్ఓ నవీన్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం అడవి ప్రాంతంలో వదలి వేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ , గోపాల్ యాదవ్ , నవీన్ , బ్రహ్మం, బీసీ శ్రీరంగాపురం రిజర్వాయర్ మత్స్యకారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

**ప్రజాపక్షం / మల్దకల్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మంగళవారం రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.ఎన్.ఆర్ వడ్లు 25 కేజీల 30 బ్యాగులు రూ. 1094 / బి. పి.టి 25 కేజీల 150 బ్యాగులు 1083 రూపాయలకు అందుబాటులో ఉన్నాయి వడ్లు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ, భూమి పాస్ బుక్ జిరాక్స్ కాఫీలు తీసుకుని మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సంప్రదించాలని తిమ్మారెడ్డి కోరారు.

## తొందరపడి సాగుకు సిద్ధం కావద్దు

### నీటి పారుదల అధికారులు

**ప్రజాపక్షం / పెబ్బేరు :** ప్రస్తుతం జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి విడుదలవుతున్న నీరు సాగు కోసం విడుదల చేసింది కాదని నీటిపాదుల అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌కు తాగునీటి అవసరాల నిమిత్తం మిషన్ భగీరథ అధికారుల విజ్ఞప్తి మేరకు తాగునీటి కోసం నీరు విడుదల చేస్తున్నామని రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# భూగర్భగనుల్లో నిత్యం పని ప్రదేశాలు తనిఖీ

### ఆలస్యంగా వచ్చిన 32 మందికి మందలింపు

### సింగరేణి మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాలి

### సిఎండి ఎన్. బలరామ్ స్పష్టీకరణ

**ప్రజాపక్షం / హైదరాబాద్**



సింగరేణిలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా అటెండెన్స్ పడుతున్నట్లు.. మరి కొందరు అటెండెన్స్ వేసుకుని బయటకు వెళ్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలకు సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని సిఎండి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జిఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భోజన విరామంలో చాలా మంది ఎక్కువ సమయం తీసుకోవడం సరి కాదన్నారు. అలా చేయడం వల్ల కంపెనీ పనులు, ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయని ఈ విషయం తనకు పలువురి ద్వారా సమాచారం అందిందన్నారు. ఇక దీనిపై త్వరలో సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకుంటామన్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేశామని, ఇప్పుడు సమయ పాలనను పాటించని సిబ్బందిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని...ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమని హెచ్చరించారు.

ఆలస్యంగా వచ్చిన 32 మందికి మందలింపు...

సంస్థ సిఎండి బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని పిలిపించి మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేయడం జరుగుతుందని సిఎండి బలరామ్ స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జిఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో టీమ్ వర్క్

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులతో సమావేశం



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్‌తో పని చేయాలని ,కార్యక్రమాల అమలుతో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని నూతన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు . మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నూతన జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి ,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సమస్యలు ఆయా శాఖల వారీగా అధికారులు సమావేశం లో వివరించారు . అన్ని శాఖల అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల అమలు లో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు . ప్రజావాణి ద్వారా ప్రజల నుండి వచ్చే దరఖాస్తులు పరిష్కరించడంలో గుణాత్మకంగా సమస్యలను పరిష్కారం చూపాలని అన్నారు . వర్షాలు పడుతున్నందున వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్ , గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు . పారిశుధ్యం , వ్యాధుల నివారణకు అన్ని ముందస్తు కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళిక ననుసరించి చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు .జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా వానా కాలం సాగు పంటల విస్తీర్ణం , పంటల సాగు, ఎరువులు , విత్తనాల సరఫరా గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు . విత్తనాలు, ఎరువుల సరఫరా గురించి ప్రతి రోజు రిపోర్ట్ చేయాలని సూచించారు . విద్యా శాఖ ద్వారా పాఠశాలలు ప్రారంభం కాగానే ఒక యూనిఫాం , పాఠ్య పుస్తకాలు , నోట్ పుస్తకాలు సరఫరా చేసినట్లు , అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో అత్యవసర రిషేర్ పనులు 5 రకాల పనులు చేపట్టి నట్లు , మొదటి , రెండవ దశలో 642 పాఠశాలల్లో పనులు చేపట్టి నట్లు తెలిపారు. మొదటి దశలో చేపట్టిన 490 పాఠశాలల్లో పనులు పూర్తి కావచ్చినట్లు తెలిపారు .రెండవ దశలో 152 పాఠశాలల్లో పనులు పురోగతి లో నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు .ఎస్ .సి అభివృద్ధి శాఖ ,ఎస్.టి. బి.సి మైనార్టీ ఇంటర్ మీడియర్ విద్య, వైద్య ఆరోగ్య శాఖ , పరిశ్రమల శాఖ , మిషన్ భగీరథ , మున్సిపాలిటీలు ,గనులు, భూగర్భ శాఖ , వివిధ శాఖల వారీగా వివరించారు .ఎటువంటి సమస్యలను ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు .ఆయా శాఖల వారీగా ప్రతి నెల రెగ్యులర్‌గా నిర్వహించే సమావేశాలు నిర్వహించి సమీక్ష చేయాలని అన్నారు . శాఖల వారీగా కార్యక్రమాల అమలు సమీక్ష చేయడం జరుగుతుందని వివరించారు .ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## నీట్ లీకేజీలకు మోదీదే బాధ్యత : ఎఐవైఎఫ్



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నీట్ పేపర్ల లీకేజీ జరిగిందని ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో నీట్ రద్దు చేయాలని ధర్నా , పేపర్ లీకేజీకి నిరసన చేపట్టారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా , పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్ష సందర్భంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని , సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, జిల్లా ఇంచార్జీలు జె. రమేష్ , గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు వచ్చి చదివిన విద్యార్థులు జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆరోపించారు. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఒకే కేంద్రంలో ఆరుగుకి 720 మార్కులు రావడంపలు అనుమానాలకు లీకేజీ పై సిట్టింగ్ చేస్తే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి వీలైనంత త్వరగా మళ్లీ పరీక్షలు జరిపించాలన్నారు. రద్దు చేసేదాకా పోరాటం కొనసాగిస్తామన్నారు. శ్రీరామ్ , మహేష్ , చంద్రశేఖర్ , మోహన్ , రాము, ఆశోక్ పాల్గొన్నారు.

**కొత్తకోటలో..**

కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నీట్ ప్రశ్న పత్రం లీకేజ్‌కు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీలు ఎండి. అక్బర్ , కృష్ణవర్ధన్‌రెడ్డి, మున్సిపాల్టీ టౌన్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు శ్యాం, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, అసెంబ్లీ జనరల్ సెక్రటరీలు రాఘవరెడ్డి, రమేష్ , మండల ఉపాధ్యక్షులు రమేష్ , పలువురు విద్యార్థి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లింపు



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉపాధి కూలీలకు పెండిగ్ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని, మెట్ల విధానాన్ని కొనసాగించాలని .సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామకాలు చేపట్టాలని పని దినాలు 200 రోజులు పెంచాలని 600 రూపాయలు కూలి ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు ఇవ్వాలని ఉపాధి కూలీలను కార్మికులుగా గుర్తించాలని జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది .ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి ఆ యొక్క సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వడం లేదని అందులో భాగంగా ఉపాధి కూలీలను పనికి దూరం చేసే దుర్మార్గపు చర్యకు ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని ఆయన మాట్లాడారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఉపాధి కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్ కడియాల మోహన్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో మంచి నీటి సౌకర్యం కూలీ డబ్బులు పనిముట్లు సరఫరా చేసే విషయంలో ఈజీఎస్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సక్రమంగా అమలు జరిగేలా చూడాలని వారు మాట్లాడారు జిల్లా మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించని ఎడల జిల్లా ఉపాధి పిడి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలను సమీకరించి ఆందోళన చేపడతామని వారు మాట్లాడారు . ఈ యొక్క ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోపే నర్సింలు సహాయ కార్యదర్శి బి జయ రాములు, యాదయ్య, కప్పెట యాదయ్య తో పాటు ఉపాధి కూలీలు బాలమని, అంజమ్మ, చంద్రకళ దేవి, గమ్మి ముత్యాలు మన్ని, సత్యమ్మ, సుక్కమ్మ, పిట్టె లక్ష్మ మ్మ , శాంతమ్మ, నరసింహులు, శ్యామలమ్మ, ఎల్లమ్మ, బాలమ్మ, అనసూయ, లలిత, పార్వతమ్మ, ఈడికి లక్ష్మ మ్మ, మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

### డిఇఓ గోవిందరాజులకు వినతి

**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియూడబ్ల్యూజే ఐజేయూ వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డిఈఓ కార్యాలయంలో మంగళవారం డిఈఓ గోవిందరాజుకు వినతి పత్రం అందజేశారు. గతేడాది మాదిరిగా 2024 /25 విద్యా సంవత్సరానికి ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలని, ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్కులర్ జారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన డిఈఓ గోవిందరాజులు రెండు లేదా మూడు రోజుల్లో ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టియూడబ్ల్యూజే ఐజేయూ మాజీ నేషనల్ కౌన్సిలర్ సభ్యులు మల్యాల బాలస్వామి, వనపర్తి జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ కుమార్ , టియూడబ్ల్యూజేఐజేయూ పట్టణ కోశాధికారి సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య, ముంత రవి యాదవ్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుల ఆర్థికసాయం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మండలపరిధిలోని జిల్లెల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వికలాంగుల సంఘంనేత పెరుమాళ్లకృష్ణ కుటుంబాన్ని కృష్ణ పదోతరగతి మిత్రులు పరామర్శించి మృతునిభార్య అలివేలకు రూ.19వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణమిత్రులు గ్రామ హనుమాన్ దేవాలయం చైర్మన్ కొమ్మగొని రవిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ విజయభాస్కర్, మార్చాల అల్లంవంశీ, వీరెడ్డిదామోదర్‌రెడ్డి, మదనశ్రీను, కర్నాటి రవీందర్ పాల్గొన్నారు.



## సిట్టింగ్‌జడ్జితో విచారణ

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** నీట్ 2024 ప్రవేశపరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణజరిపించి నీట్‌పరీక్షనుమరల నిర్వహించి విద్యార్థులకు న్యాయంచేయాలని బిఆర్ఎస్వి జిల్లా నాయకులు శేఖర్, బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ ప్రభుత్వాలను కోరారు. కొల్లాపూర్ పిజీ కళాశాల ముందు నీట్ పరీక్షమరల నిర్వహించాలని మంగళవారం బిఆర్ఎస్వి, బిఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు, విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్‌పరీక్ష అవకతవకలపై సుప్రీంకోర్టు పరిరక్షణలో సిబిఐదర్యాప్తు నిర్వహించాలని, నీట్‌పరీక్ష రద్దుచేసి మరల నీట్‌పరీక్షజరిపి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తంకాకుండా ఈప్రభుత్వాలు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డకు అండగా ఉప్పలట్రస్టు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మండలపరిధిలోని మార్చాల గ్రామానికిచెందిన అక్షిత పైచదువులు చదివే ఆర్థికస్తోమత లేకపోవడంతో తెలంగాణరాష్ట్ర మిషన్‌భగీరథ మాజీవైస్‌చైర్మన్, బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పలచారిటబుల్‌ట్రస్టుచైర్మన్ హైదరాబాద్‌లోని కృష్ణవేణి జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించి అమ్మాయిపైచదువులకు సహకరించారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు ఉప్పలవెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కడాలసంతోష మల్లేష్, బిఆర్ఎస్వి నాయకులు తాండ్ర తిరుపతి, కృష్ణ, రాజు, లక్ష్మ య్య పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దుచేయాలి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** దేశవ్యాప్తంగా కొన్ని లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తువిషయాల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని, నీట్ పరీక్ష అవకతవకలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రంగా వ్యవహరించడం సిగ్గుచేటని వెంటనే బాద్యులైనవారిపై కఠినచర్యలు తీసుకొనిదర్యాప్తు ముమ్మరంచేసి పరీక్షరాసిన విద్యార్థులకు న్యాయంజరిగేలా చూడాలని గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏరాష్ట్రంలోనైన ప్రభుత్వాలు ఆరాష్ట్రభాషలో ప్రభుత్వమే నీట్ పరీక్షను నిర్వహించుకునేలా వెసులుబాటు అవకాశాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైన నీట్‌పరీక్ష అవకతవకలకు బాద్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.



## మురికి కాల్వలను పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/వంగూర్ :** మండలకేంద్రంతోపాటు మండలపరిధిలోని గాజర నిజాంబాద్ గ్రామాలలో మురికికాల్వలను పునరుద్దరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత 30 సంవత్సరాలక్రితం నిర్మించడంతో మురికికాల్వలు పూర్తిగా శిథిలావస్థకుచేరిమట్టితో నిండిపోయి కాల్వలో పోవాల్సిన మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామాలలో ప్రస్తుతం ప్రజాప్రతినిధులులేకపోవడంతో గ్రామాల బాధ్యతలు పంచాయతీ కార్యదర్శిలు ప్రత్యేక అధికారులు పాలన నిర్వర్తిస్తున్నారు. కాని ఇట్టి సమస్యలపై వారు దృష్టి సారించకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాజర గ్రామంలో చెన్నకేశవ ఆలయం వద్ద సిసిరోడ్డుపై కొద్దిపాటి వర్షానికే చిత్తడిగామారి రోడ్డుపైకి నీళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతోరోడ్డుపైవెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు చొరవతీసుకొని మురికికాల్వల మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## సుస్థిర ఆహారపు అలవాట్లు పాటించాలి

**ప్రజాపక్షం / పెబ్బేరు :** మానవ ఆహారపు సుస్థిర అలవాట్లను అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్ కి దూరం గా ఉండాలని , మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకొని దురలవాట్లు మానుకోవాలని సుస్థిర అహరపు అలవాట్లతో మంచి సమాజం నిర్మితమవుతున్నదని వారు వివరించారు. కూరగాయాలు , ఆకు కూరలతో పాటు పాలు, గుడ్డు ఖచ్చితంగా తీసుకోవడం ద్వారా శారీరక బలహీనతను అడిగమించవచ్చని సూచించారు. వనరులను అవసరం మేరకు వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు శ్రీ విద్య, పుష్పకుమారి, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్ , నాగంద్రం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ధ్వజస్తంబ బొడ్రాళ్ల ప్రతిష్ట

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి ధ్వజస్తంబ ప్రతిష్ట, గ్రామ దేవతలు నావిసిల బొడ్రాళ్ల ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామకృష్ణాపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ధ్వజస్తంభం గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట బొడ్రాళ్ల ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ వేడుకలను పూజా కార్యక్రమాలను గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం మహ మంగళహారతి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అధికారులు



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్‌జైన్ ను కలిసిన తెలంగాణ రేవెన్యూ అసోసియేషన్ , తహసీల్దార్ రేవేన్యూ సిబ్బంది కలెక్టర్ ను కలిసి శుభకాంక్షుల తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ట్రెస్సారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర చక్రవర్తి, అమరేందర్ కృష్ణ, జనరల్ సెక్రెటరీ విజేయందర్, ధీపక్, రమేష్, తాండూర్ డివిజినల్ సెక్రేటరీ విరేష్‌బాబు, విజయ్‌కుమార్, పురుషోత్తం, గనేష్, మురళిదర్, సురేష్, శ్రీలత పాల్గొన్నారు.

## మెట్రోలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

### మెట్రో రైల్ ఎండిని కలిసిన ఎంఎల్ఎ లక్ష్మారెడి



ప్రజాపక్షం/చర్లపల్లి: మెట్రోలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి కోరారు.మంగళవారం మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డిని ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా మెట్రోలో స్థానికులకు 30 శాతం ఉద్యోగాలను ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎన్‌విఎస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నెంబర్లు ఇవ్వడంలో జాప్యం తగదు



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ మున్సిపల్‌పరిధిలో కొత్తగా నిర్మించే ఇండ్లకు ఇంటి నెంబర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాలని అన్నారు. ఎవరైనా అవకతవకలుకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల సూచించారు. మున్సిపల్ అధికారులతో సమిక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు నిబంధనల ప్రకారం సేవలు అందించాలని సేవెన్యూ సిబ్బందికి సూచించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న ,నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంలో రేవెన్యూ సిబ్బంది అవకతవకలకు పాల్పదుతున్నారని చైర్ పర్సన్ దృష్టికి కొద్దరు తీసుకురావడంతో ఇలాంటివి ఇకపై పునరావృతం కాకుండదని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ ,తదితరులు పాల్గోన్నారు.

## మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/చర్లపల్లి: మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అందరికీ ఇల్లులాంటి భూమాతను చాలా ఆరోగ్యకరంగా ఆకు పచ్చగా ఉంచేందుకు కృషి చేద్దామని రానున్న రోజుల్లో పర్యావరణ మార్పులు,కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారబోతుందని ఈ ప్రమాదాన్ని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.స్కూల్ హెచ్‌ఎం బాపురెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిపిసిఎల్‌లో మెగా హెల్త్ క్యాంపు




ప్రజాపక్షం/చర్లపల్లి: చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్3లోని బిపిసిఎల్ గ్యాస్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రాఏఎస్ రావు నగర్,చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ఇన్‌చార్జ్ సూర్యనాయక్ ప్రారభించి తమ కార్మికులకు ఉచిత పరీక్షలు నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కంటి, దంత, జనరల్, డయాబెటిస్, ఫిజియో థెరపి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి 190 మందికి మందులను పంపిణీ చేశారు. 8 మందికి కాటరాక్టు ఆపరేషన్లు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు దినేష్,కాత్యాయిని, చాముండేశ్వరీ, అన్వేష్, అనిల్, సునీల్ క్లబ్ సభ్యులు కంతేటి విజయకుమార్, వరప్రసాద్, శ్రీదేవి, రోజీ, మేనేజర్లు నరసింహారావు, దీపేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజల్లో ఆర్‌టిసి అధికారులు



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో ఉన్న అతి పురాతన అమ్మ వారికి ఆర్టీసీ ఉన్నతాధికారులు మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధికారిక కార్యక్రమాల నిమిత్తం వచ్చిన సికింద్రాబాద్ రీజనల్ డిప్యూటి మేనేజర్ భీమ్‌రెడ్డి, డిప్యూటి ఆర్‌ఎం సురేష్ చౌహాన్, పిఓ భాస్కర్‌రెడ్డి, కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్, అసిస్టెంట్ మేనేజర్ రజిత తదితరులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బస్తీలో సమస్యల పరిష్కారానికి చర్యలు



ప్రజాపక్షం/మల్కాజిగిరి: గత కొద్ది కాలంగా తీవ్రంగా ఎదుర్కొంటున్న డ్రైనేజి సమస్య వల్ల అనారోగ్యపాలవుతున్నామని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని తారకరామానగర్ బస్తీ వాసులు వినాయకనగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తో మొరపెట్టుకొన్నారు. దీంతో మంగళవారం వాటర్‌వర్క్, సివరేజి శాఖ మేనేజర్ నవీన్‌తో కల్సి బస్తీలో పర్యటించి సమస్యను చూపించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. బస్తీవాసులు గంగాధర్, నరసింహ, నాగార్జున డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నవీన్, సాయి, సురేష్, శ్రీకాంత్, మహేష్ తదితరులు కార్పొరేటర్ ఉన్నారు.

## శిఖరస్కూల్‌లో ఘనంగా విద్యార్థిహోమం

ప్రజాపక్షం/దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలోని బౌరంపేట్ లోగల శిఖరస్కూల్ లో విద్యార్థిహోమాన్ని ఘనంగా నిర్వహించారు స్కూల్ యాజమాన్యం..ఈ విద్యార్థిహోమంలో భక్తిశ్రద్ధలతో స్కూల్ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ లో నిర్వహించిన విద్యార్థిహోమంలో ప్రిన్సిపల్ హేమలత, విద్యార్థులతో మంత్రోచ్చారణను శాస్త్రీయంగా పలికించారు.

# అంతర్రాష్ట్ర ముఠాల అరెస్టు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: గ్రేటర్ హైదరాబాద్ మహానగరంతో పాటు రాష్ట్రంలో గంజాయి, డ్రగ్ కల్చర్‌పై ఉక్కుపాదం మోపాలన్న తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశంలోనే అతి పెద్దదైన రాచకొండ పోలీస్ కమిషనరేట్ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకొంటున్నారు.ఈ మేరకు టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వేర్వేరు ప్రాంతాల్లో డ్రగ్స్‌ను తరలిస్తూ అధిక ధరలకు డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడ్డ వారిని వెతికి పట్టుకొంటూ అమ్మి సొమ్ము చేసుకొంటున్న రెండు వేర్వేరు అంతర్‌రాష్ట్ర ముఠాలను అదుపులోకి తీసుకొన్నారు. రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిషనర్ తరుణ్‌జోషి ఈ కేసులకు సంబంధించిన వివరాలను తెలియచేసారు. ఎల్‌బినగర్ జోన్ టీం, వనస్థలిపురం పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న డ్రగ్స్ పెడ్లర్స్ అయిన హయత్‌నగర్ సమీపంలోని శ్రీనివాస కాలనీ ప్రాంతానికి చెందిన విద్యార్థి అత్తాపురం భరత్‌రెడ్డి(21), వనస్థలిపురం సమీపంలోని ఎఫ్‌సిఐ కాలనీకి చెందిన విద్యార్థి చిక్యాల విక్యాత్ (19), డ్రగ్స్ వినియోగదారుడైన ప్రయివేటు ఉద్యోగం చేసే హయత్‌నగర్ సమీపంలోని పావనగిరి ప్రాంతానికి చెందిన తన్నీర్ హేమంత్‌కుమార్(25)లను అదుపులోకి తీసుకొని వీరి నుండి నాలుగు లక్షల విలువైన 26 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. స్నేహితులైన భరత్‌రెడ్డి,విక్యాత్‌లు ప్రారంభంలో డ్రగ్స్‌కు బానిసలుగా మారి నగరంలో డిమాండ్ ఉన్న డ్రగ్స్‌ను తామే అమ్మి సొమ్ము చేసుకోవాలన్న లక్ష్యంతో తమకు తెలిసిన వారి ద్వారా బెంగుళూరు నుండి రూ. 1200లకు ఒక గ్రాము చొప్పున ఎండిఎంఎ డ్రగ్స్‌ను



తీసుకొని వచ్చి చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి అవసరమైన వారిని ఎంచుకొంటూ వారికి ఒక గ్రామును రూ.4 నుండి రూ 5 వేల చొప్పున అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. ఈ క్రమంలో సోమవారం వారిద్దరూ హేమంత్ కుమార్‌కు డ్రగ్స్ ప్యాకెట్‌ను అమ్ముతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. నిందితుల్లో భరత్‌రెడ్డి పాత నేరస్తుడేనని, అతడిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ పోలీస్ స్టేషన్లలలో కేసులు నమోదై ఉన్నాయని వీటితో పాటు అవే పోలీస్ స్టేషన్లలలో మరో నాలుగు కేసుల్లో నిందితుడని కమిషనర్ తెలిపారు. మరో కేసులో..... ఎల్‌బినగర్ జోన్ టీం, భువనగిరి పోలీసు బృందాలు తమకందిన సమాచారంతో డ్రగ్స్ సరఫరా చేస్తున్న డ్రగ్స్ పెడ్లర్స్ బోరబండ సమీపంలోని గాయత్రి నగర్ ప్రాంతానికి చెందిన కార్ మెకానిక్‌గా పని చేసే దినేష్, అదే ప్రాంతానికి చెందిన కార్పెంటర్ అమర్తలూరి హానెస్ట్, డ్రగ్స్ బానిస,వినియోగదారుడైన అదే ప్రాంత నివాసి భరణిలను సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేసి వారి నుండి రూ 20లక్షల విలువైన డ్రగ్స్‌గా వినియోగించే రెండు లీటర్ల హాషిష్ ఆయిల్, మూడు మొబైళ్లు, ఒక కారు, రూ.2,500 నగదు స్వాధీనం చేసుకొన్నారు. గంజా, హాషిష్ ఆయిల్‌లకు బానిసలుగా మారి విలాసజీవితానికి అలవాటు పడ్డ నిందితులు సులభంగా సంపాదించుకోవాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ సమీపంలోని నర్సీపట్నం నుండి కారులో వెళ్లి రూ.50 వేలకు ఒక లీటరు హాషిష్ ఆయిల్‌ను రెండు లీటర్లు కొనుగోలు చేసి తీసుకొని వస్తుండగా పోలీసులు వలపన్ని అరెస్టు చేసారు. నిందితుల్లో దినేష్ పాత నేరస్తుడేనన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరా చేసే వారితో పాటు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని, తమ పిల్లలు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే తమకు 8712661111కు సమాచారం అందించాలని కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు.

**తక్కువ ధరకు బంగారం అంటూ స్వాహా-నలుగురు అరెస్టు :** తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ నమ్మించి పలు దఫాలుగా మోసం చేసి నకిలీ బంగారం విక్రయిస్తున్న నలుగురు అంతర్జాతీయ ముఠా సభ్యులను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కు పంపారు. రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి, డిసిపి పద్మజలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా కావాలి నివాసి విజయ్‌కుమార్, గుంటూరు జిల్లా తెనాలి నివాసి నంబూరి డేవిడ్, అదే ప్రాంతానికి చెందిన బోగిరి సునీల్, గవాస్కర్, నెల్లూరు నివాసి ఓమ్ సాయి కిరీటిలు అరెస్టయిన వారిలో ఉన్నారు. నిందితుల నుండి మూడు కార్లు, ఒక నకిలీ పోలీస్ కానిస్టేబుల్ యూనిఫారం, రూ.6,86వేల నకిలీ కరెన్సీ, 5 కిలోల నకిలీ బంగారు బిస్కెట్లు, రూ.51 లక్షల నగదు స్వాధీనం చేసుకొన్నారు. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన స్నేహితులైన సింగిరెడ్డి సురేష్, దిలీప్‌లు బంగారం చవకగా లభిస్తోందన్న సమాచారంతో గత మే నెలలో బెంగుళూరు వెళ్లి విజయ్‌కుమార్, హరీష్‌లను కల్సి ముందుగా ఆరు లక్షలు తీసుకొని 81 గ్రాముల చవక ధరలోనే బంగారం అందచేసారు. వారిద్దరూ తిరిగి నగరానికి చేరుకొన్న నాలుగు రోజుల్లోనే బెంగుళూరు నుండి హరీష్ నగరానికి వచ్చి మరో 20 గ్రాముల బంగారం ఇచ్చాడు. దీంతో ఆశ పెరిగిన సురేష్, దిలీప్‌లు 2 కిలోల బంగారం కావాలంటూ రెండు విడతలుగా రూ.90 లక్షల నగదు చెల్లించారు. తమకు చెప్పిన విధంగా ఎంతకూ బంగారం సరఫరా చేయక పోవటంతో తాము మోసపోయామని అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసారు. ఈ క్రమంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేసారని కమిషనర్ తెలిపారు.

## ఫర్టిలైజర్స్ ఎరువుల అమ్మకాలు నిలిపివేత

### నోటీసులు అందించిన వ్యవసాయ అధికారి

ప్రజాపక్షం / కొడంగల్ : కొడంగల్ పట్టణంలోని ఓ ఫర్టిలైజర్స్ దుకాణం యజమాని రైతులను నమ్మించి మోసం చేసిన ఘటనలో వ్యవసాయ అధికారిని రాజకీయ ఒత్తిళ్లను పక్కనబెట్టి ఫర్టిలైజర్స్ ఎరువుల మందులు కొనుగోలు, అమ్మకాలు నిలిపివేయాలని మంగళవారం షాపు యజమానికి నోటిసులు అందించినట్లు కొడంగల్ వ్యవసాయ అధికారిని లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు కొడంగల్ పట్టణంలోని ఓం ట్రెడింగ్ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ యజమానులు అధిక లాభాలను ఆర్జించేందుకు గత సంవత్సరం జనవరిలో ఓ పంక్షన్ హాల్‌లో రైతుల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జియోలైఫ్, విజయదుర్గ కంపెనికి సంబందించిన ఎరువులు, విత్తనాలు వాడితే అధిక దిగుబడులు వస్తాయని రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై గత నెల రోజులుగా రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతు పిర్యాధులు చేయడంతో అట్టి దుకాణంలో ఉన్న విత్తనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. కాగా విత్తనాలు సరైనవే కావున షాపు యజమానులు అధిక దిగుబడులు అంటు మోసం



చేయడం రైతులను మభ్యపెట్టడం లాంటి కార్యకలపాలకు పాల్పడటంతో ఉన్నతాధికారుల అదేశాల మేరకు షాపు, గోదాంలను తనిఖీలు చేసి అందులో ఉన్న ఫర్టిలైజర్స్ యూరియా 102 మెట్రిక్ టన్నులు, 55 మెట్రిక్ టన్నుల డిఏపి, 78 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువుల అమ్మకాలు కొనుగోలు 21 రోజుల పాటు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. కంపెని గైడ్‌లెన్స్ ప్రకారం రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని వెల్లడించారు. జియోలైఫ్, విజయదుర్గ కంపెనీల మందులు అమ్మకాలు కొనుగోలు చేయరాదని అట్టి కంపెని విత్తనాలు, ఎరువులు సీజ్ చేయడం జరిగిందన్నారు. అధికారులు జారీ చేసిన నోటీసులను దుర్వినియోగం చేసి అమ్మకాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మంచినీటి ట్యాంకుల పరిశీలన



ప్రజాపక్షం/నాగారం :మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాజ్‌సుఖ్ నగర్ కాలనీలోని వాటర్ ట్యాంకును మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు.వాటర్ మెన్‌లు ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని సకాలంలో అందించాలని,ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్‌మెన్‌లుతదితరులు పాల్గొన్నారు.

**నివాసయోగ్యంలేని ఇళ్లు పరిశీలన:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో నివాసయోగ్యం లేనటువంటి ఇళ్లను కమిషనర్ రాజేందర్‌కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున ఇళ్లను ఖాళీ చేయాలని,ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని కోరారు.ఇందులో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర, శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ బోనాల సమర్పణ, జాతరాలను నిర్వహించడం ద్వారా అమ్మవారి కృపా కటాక్షాలు మ నపై సంపూర్ణంగా ఉంటాయని నమ్ముతూ తెలంగాణ ప్రజలు అమ్మవారికి వేడుకలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, దాసరిపల్లి ఆనంద్, ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, దేవాలయ చైర్మన్ ఈదులకంటి నరసింహ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బిక్షపతి గౌడ్, తురాయి పాండుగౌడ్, డైరెక్టర్ ఈదులకంటి యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఈదుల కంటి శ్రీనివాస్ గౌడ్, ఎం. సుధాకర్ గౌడ్, ఎల్. అరుణ్ గౌడ్, నర్సింగ్ రావ్ గౌడ్, ఎం. జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాల్‌గారూ కనికరం చూపరా!

### ఎస్ఐ శిక్షణ పూర్తి చేసి నాలుగేళ్లు
### నేడోరేపో రిటైర్డ్ కానున్న ఎఎస్ఐలు

ప్రజాపక్షం/హైదరాబాద్: పదోన్నతి రావడం అనేది ప్రభుత్వ ఉద్యోగి చిరకాల కోరిక. అలాంటి కోరికకు అర్హత ఉన్నా పలువురు ఎఎస్ఐలు పదోన్నతులు పొందకుండానే పదవీ విరమణ కాబోతుండడం వారిని దుఖఃసాగరంలో ముంచింది. నాలుగేళ్ల క్రితం ఎస్ఐగా శిక్షణ పూర్తిచేసుకున్న వీరికి ఇప్పటి వరకు ఎస్ఐలుగా పదోన్నతి కల్పించకపోవడం విడ్డూరంగా ఉంది. వీరిలో ఇద్దరు ఎఎస్ఐలు ఇటీవలే పదవీవరమణ కూడా చేశారు. కొత్వాల్ గనుక వీరిపై కనికరం చూపకపోతే వీరి సంగతి కూడా అంతేసంగతులు. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ల పరిధిలో చోటుచేసుకున్న ఈ వింత ఉందంతానికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 1984 మార్చి హైదరాబాద్ బ్యాచ్‌కు చెందిన 160 కానిస్టేబుళ్లకు 26 ఏళ్ల పదవికాలం తరువాత 2010లో హెడ్‌కానిస్టేబుళ్లగా పదోన్నతులు పొందారు. ఆ తరువాత 2017లో ఎఎస్ఐలుగా పదోన్నతులు పొందారు. వీరిలో సబ్‌ఇన్‌స్పెర్లుగా అర్హత కలిగిన 45 మందికి 2021లో పోలీసు అకాడమీలో ఎస్ఐ శిక్షనకు పంపారు.శిక్షణ పూర్తి చేసుకున్న 45 మంది ఎఎస్ఐలలో 33 మందికి ఎస్ఐ పదోన్నతులు కల్పించారు. మిగతా 12 మందికి ఇంత వరకు కూడా పదోన్నతులు కల్పించలేదు. పలితంగా ఎస్ఐ పదోన్నతి పొందాల్సిన వీరిలో మాదన్నపేట్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గోపికృష్ణ, ఫలక్‌నూమా పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రామచంద్రారెడ్డిలు ఎఎస్ఐగానే పదవీవిరమణ పొందారు. ఇక మిగిలింది 10 మంది మాత్రమే వీరు కూడా ఒకటిరెండు నెలలలో పదవీవిరమణ కావాల్సి ఉంది. వీరు ఎస్ఐలుగా శిక్షణ పూర్తి చేసుకున్నా ఇంత వరకు పదోన్నతులు కల్పించకపోవడంతో ఎఎస్ఐలుగానే పదవీవిరమణ పొందాల్సి వస్తుందనే తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా వీరిపట్ల హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి దృష్టి సారించి వారికి అర్హత మేరకు ఎస్ఐలుగా పదోన్నతి కల్పించాలి.సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో 1987లో కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి 2019లోనే ఎస్ఐలుగా పదోన్నతులు లభించాయి.

## డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన




ప్రజాపక్షం/మల్కాజిగిరి: వర్షాకాలం దృష్ట్యా ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ అధికారులను కోరారు. మంగళవారం జిహెచ్‌ఎంసి డిఇ లౌక్య, ఏఇ శ్రీకాంత్, వర్క్ ఇనస్పెక్టర్ రజనీకాంత్‌లతో కల్సి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్‌లోని సత్తిరెడ్డినగర్ ప్రాంతంలో వర్షానికి డ్రైనేజి ఓవర్ ఫ్లో అయి రహదార్లపై పొంగి పొరులుతుందని, దీని వల్ల అనారోగ్యాలకు గురికావల్సి వస్తోందని స్థానికులు వాపోయారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలంటూ కార్పొరేటర్ వెంట ఉన్న అధికారులను కోరారు. అదే విధంగా ఎక్కడా రహదార్లపై నీరు నిలిచి పోకుండా చూడాలని, గుంతల్లో నీరు నిలిస్తే వెంట వెంటనే తొలగించాలని కోరారు. మ్యాన్‌హోల్స్ మూతలు తెరచి ఉండకుండా చూడాలని, అవసరమైన చోట్ల ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీ వాసులు సునీల్, సురేందర్, కృష్ణరావు, భాస్కర్, శ్రీనివాసరెడ్డి, అశోక్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో సాధారణ సమావేశం



ప్రజాపక్షం/దమ్మాయిగూడ:దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఎంఎల్‌సి శ్రీవాణి నిధుల నుండి సిసి రోడ్డుకు 50 లక్షలు,మంత్రి శ్రీదర్‌బాబు ఫండ్ నుండి సిసి రోడు,ఇతర పనులు,సాధారణ నిధుల నుండి నాలాలో హిటాచితో శుభ్రం చేయులకు,పారిశుధ్య సామాను కొనుగోలుకు సాధారణ నిధులు 5.29 లక్షలు,18 వార్డులకుగాను మురికి కాలువాల రిపేర్లకు 10 లక్షలు,నీటి సరఫరా పైప్ లైన్లు,మోటార్ల రిపేర్లకు 20 లక్షలు,జెట్టింగ్ మిసన్ల రిపేర్లకు 5 లక్షలు,స్మశాన వాటికల అభివృద్ధికి 60 లక్షలు,క్యూఆర్ కోడ్ రిజిష్టర్ అభివృద్ధి పనులు,మున్సిపల్ భవనాలు,పార్కు అభివృద్ధి పనల కొరకు 14.70 లక్షలు,వాకింగ్ ట్రాక్‌కు,మొక్కలు పెంచుట నిమిత్తం 9.16 వేలు పలు అభివృద్ధి చేయులకు గూర్చి తీర్మానం చేశారు.ఇందులో వైస్‌చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్‌లో జెసిబిని ప్రారంభం**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జెసిబికి చైర్మన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కమిషనర్‌లు పూజలు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/తాండూరు: శ్రీగురు మల్లికార్జున అప్పాజీ సేవా సమితి ఆద్వర్యాంలో అప్పాజీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అప్పాజీ జన్మదినాన్ని పురష్కరించుకుని తాండూరు మండల పరిధి కరణ్‌కోట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆర్ఒబిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్‌రెడ్డి ఆద్వార్యన విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకున్న తమ లక్ష్యాలను సాదించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందుతుందన్నారు. మాజీ ఎంపిపి శరణుబసప్ప,రాజ్‌కుమార్, బంటు వేణు, పిఆర్‌టియు ఉపాధ్యా సంఘాల నేతలు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు పిహెచ్‌సి సమావేశం బి.లింగస్వామి అధ్యక్షతన మంగళవారం షాపూర్ నగర్ లో ని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పిహెచ్‌సి లలోపనిచేస్తున్న ఆశా వర్కర్లకు నెలనెల వేతనాలు రాక ఎప్పుడు వస్తాయో ఎదురు చూడటం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురికావలసి వస్తుందని రాష్ట్రంలో సుమారు 30 వేల మంది ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి ఎన్ హెచ్ ఎం స్కీం ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులు ఉన్నారు.

క్రీడ

# టీ20 వరల్డ్ కప్ మొదటి ఫైనలిస్ట్‌గా భారత్?




టి20 వరల్ కప్‌లో టీమ్ ఇండియా ఆటతీరును, నిర్ణయాలను న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రశంసించాడు. భారత్‌కి ఫైనల్ చేరే అర్హత ఉందని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని కొనసాగించాలనే భారత జట్టు నిర్ణయానికి ఫ్లెమింగ్ మద్దతు ఇచ్చాడు. ప్లేయింగ్ 11 నుంచి యశస్వి జైస్వాల్ వంటి ఓపెనర్‌ను పక్కన పెట్టడం కూడా జట్టుకు కష్టమైన పనని తెలిపాడు. 'మీకు స్పష్టమైన ప్రణాళిక ఉన్నప్పటికీ, జైస్వాల్ వంటి అత్యుత్తమ క్వాలిటీ ప్లేయర్‌ని పక్కన పెట్టడం కష్టమైన నిర్ణయం. స్క్వాడ్‌ని మేనేజ్ చేయడంలో సవాళ్లు ఉన్నప్పటికీ, సెలెక్టర్లు తమ ప్రణాళికకు కట్టుబడి, కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు' అని తెలిపాడు. ఉత్తమ స్పిన్నర్లు, స్పిన్ అద్భుతంగా ఆడే బ్యాటర్లతో టీమ్ ఇండియా ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించేందుకు సిద్ధంగా ఉందని ఫ్లెమింగ్ అభిప్రాయపడ్డాడు. 'నా దృష్టిలో ఈ జట్టు ఫైనల్స్‌కు బాగా సరిపోతుంది. ఆధిపత్యం చెలాయించే నైపుణ్యం కలిగిన స్పిన్నర్లు ఉన్నారు. భారత బ్యాటర్లు ఇతర జట్ల స్పిన్నర్లపై కూడా పరుగులు చేయగలరు. వెస్టిండీస్ పిచ్‌లపై స్పిన్ ముఖ్యమైన పాత్ర పోషించడం మనం చూశాం. కాబట్టి భారత్ సెమీఫైనల్, ఫైనల్స్‌కు చేరుకోవడమే లక్ష్యంగా చురుకైన గేమ్‌ప్లాన్‌తో సన్నద్ధమైందని నేను నమ్ముతున్నాను. రాహుల్, ఇతర మేనేజ్‌మెంట్ ప్లేయింగ్ కండిషన్స్‌ని సరిపోతుందనుకునే జట్టునే ఎంపిక చేశారు. సక్సెస్ కావడానికి ఉత్తమమైన అవకాశాన్ని ఇస్తారని విశ్వసించే బ్యాలెన్స్‌డ్ టీమ్‌ని సెలక్ట్ చేశారు. మారుతున్న పరిస్థితుల కారణంగా జట్టును ఎంపిక చేయడం కొంత ట్రయల్ అండ్ ఎర్రర్‌ను కలిగి ఉన్నప్పటికీ, వారు తమ ఎంపికపై నమ్మకంగా ఉన్నారు. ఓవరాల్‌గా, పెద్ద టోర్నీని టీమ్ పాజిటివ్‌గా ఎదుర్కొంటోందని, మంచి ఫలితాలు రాబడుతుందని కెప్టెన్ నమ్మకంగా ఉన్నాడు.' అని ఫ్లెమింగ్ వివరించాడు.

**సూపర్ 8లో కుల్దీప్ ఎంట్రీ**

కొందరు క్రికెట్ నిపుణుల ప్రకారం, సూపర్ 8 మ్యాచుల్లో కుల్దీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లో ఒకరు చోటు కోల్పోతారు. వెస్టిండీస్ పిచ్‌లు, గత రికార్డులను పరిశీలిస్తే జడేజా కంటే అక్షర్ మెరుగ్గా ఉన్నాడనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో జడేజాని తప్పించి కుల్దీప్‌ని ఎంపిక చేయవచ్చని భావిస్తున్నారు.

# అభిమానిపై దాడికి దిగిన పాక్ క్రికెటర్



పాకిస్థాన్ జట్టు స్టార్ క్రికెటర్ హారిస్ రవూఫ్ తాజాగా ఓ అభిమానితో వాగ్వాదానికి దిగాడు. తన సతీమణి వద్దని వారిస్తున్నా ఆమె మాట వినకుండా ఆ వ్యక్తిపైకి దూసుకెళ్లాడు. దీంతో అక్కడ కాసేపు వరకు గందరగోళ వాతావరణం నెలకొంది. అయితే వాగ్వాదానికి సంబంధించిన అసలు కారణం తెలియనప్పటికీ, ఆ వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు కోపొద్రిక్తుడై హారిస్ రవూఫ్ ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.


**ఇదీ జరిగింది!**

టి20 ప్రపంచకప్ 2024లో భాగంగా జరిగిన మ్యాచుల్లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే ఘోర పరాజయం పాలైంది. దీంతో సూపర్ 8కి చేరుకోకుండానే నిష్క్రమించింది. దీంతో పాక్ ప్లేయర్లందరూ ఇంటిబాట పట్టగా, హారిస్ రవూఫ్‌తో పాటు మరో ఐదు మంది ప్లేయర్లు మాత్రం ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వాళ్లందరూ కొన్ని రోజులు అక్కడే గడిపిన తర్వాత పాక్‌కు వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాలో తన ఫ్యామిలీతో కలిసి తిరుగుతున్న హారిస్‌ను ఓ అభిమాని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కనిపించాడు. దీంతో ఆగ్రహించిన రవూఫ్ అతడిపై దాడికి యత్నించాడు. అయితే అక్కడే ఉన్న తన సతీమణి, ఇంకా మిగతా పర్యటకులందరూ హారిస్‌ను ఆపేందుకు యత్నించారు. అయినప్పటికీ అతడు తగ్గలేదు. కానీ కాసేపటికే గొడవ సద్దుమణిగింది. ఇదిలా ఉండగా, సదరు అభిమాని భారత్‌కు చెందినవాడని భావించి హారిస్ రవూఫ్ తనతో గొడవకు దిగినట్లు వీడియో చూస్తే అర్థమవుతోంది. కానీ తాను పాకిస్థాన్ వ్యక్తినంటూ చెప్పడం కూడా ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది. అయితే హారిస్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చేంతవరకూ అసలు నిజం బయటపడదు.

# టీ20 ప్రపంచ కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం!



టీ20 ప్రపంచ కప్ 2024లో మ్యాచ్ ఫిక్సింగ్ ఉదంతం తెరపైకి వచ్చింది. మ్యాచ్ ఫిక్సింగ్ కోసం కెన్యా మాజీ క్రికెటర్ ఉగాండా జట్టు ఆటగాడిని సంప్రదించాడట. ఈ విషయాన్ని ఉగాండా ఆటగాడు వెంటనే ఐసిసి అవినీతి నిరోధక విభాగానికి తెలియజేసినట్లు సమాచారం. టీ20 ప్రపంచ కప్‌లో గయానాలో ఉగాండా మూడు లీగ్ దశ మ్యాచ్‌లు ఆడింది. అప్పుడు కెన్యా మాజీ పేసర్ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం పలుమార్లు వేర్వేరు నంబర్లతో ఉగాండా ప్లేయర్‌ను సంప్రదించడానికి ప్రయత్నించాడట. ఈ విషయాన్ని సదరు ప్లేయర్ ఐసీసీ అవినీతి నిరోధక బృందం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. 'ఫిక్సింగ్ చేయాలనుకున్న వ్యక్తి ఉగాండా ఆటగాడిని టార్గెట్ చేయడంలో ఆశ్చర్యపోనవసరం లేదు. పెద్ద జట్ల ఆటగాళ్లతో పోలిస్తే అసోసియేట్ దేశాల ప్లేయర్స్‌ని వలలో వేసుకోవడం తేలిక. కానీ, ఉగాండా ఆటగాడు వీలైనంత తొందరగా ఈ విషయాన్ని ఐసిసికి తెలియజేసి మంచి పని చేశాడు. ఈ ఘటనపై విచారణ చేపడతాం' అని ఐసిసి వర్గాలు పేర్కొన్నాయి. ఈ టీ20 ప్రపంచ కప్‌లో గ్రూప్ సిలో ఉన్న ఉగాండా.. నాలుగు మ్యాచ్‌లు ఆడి ఒక దాంట్లో విజయం సాధించింది.




# 'స్పిరిట్'లో ప్రభాస్ సరికొత్త లుక్స్

యానిమల్ సినిమాతో సాలిడ్ హిట్ కొట్టిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగాకి పాన్ ఇండియా దర్శకుడిగా మంచి గుర్తింపు వచ్చింది. ఐతే, ప్రస్తుతం ఈ దర్శకుడు ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా స్క్రిప్ట్ పనుల్లో సందీప్ బిజీగా ఉన్నారు. ఐతే, ఈ సినిమాలో ప్రభాస్ రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించనున్నారు. అందులో ఒకటి పక్కా మాస్ లుక్ అని, ఆ లుక్‌లో ప్రభాస్ నిజంగా ప్రేక్షకులకు షాక్ ఇస్తాడని అంటున్నారు. పూర్తిగా రఫ్ అండ్ రగ్గుడ్ లుక్‌తో ప్రభాస్ సరికొత్త గెటప్‌లో కనిపిస్తాడట. అన్నట్టు మరో లుక్ విషయానికి వస్తే.. ప్రభాస్ రెండో లుక్ సూపర్ స్టైలిష్‌గా హాలీవుడ్ హీరో రేంజ్‌లో ఉంటుందట. మరి ఈ వార్తల్లో ఎంత వాస్తవం ఉందో చూడాలి. అన్నట్టు ప్రభాస్ నుంచి ప్రేక్షకులు ఏదైతే బలంగా కోరుకుంటున్నారో అదే ఈ సినిమాలో ఉంటుందట. ఇప్పటికే, 70 శాతం స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. రూ.300 కోట్లకు పైగా బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది.

రీల్

# ఈసారి రొమాన్స్ అంటోన్న వరుణ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం కరుణ కుమార్ డైరెక్షన్‌లో 'మట్కా' మూవీలో నటిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. అయితే, లవర్ బాయ్ అవతారంలో వరుణ్ చివరగా 'తొలిప్రేమ' మూవీలో కనిపించాడు. ఆ తరువాత మళ్లీ ఆయన అలాంటి పాత్రలో నటించలేదు. అయితే, ఇప్పుడు తన నెకట్స్ మూవీలో లవర్ బాయ్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు విక్రమ్ సిరికొండ చెప్పిన ఓ కథకు వరుణ్ తేజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఈ కథ పూర్తి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా రానుందని తెలుస్తోంది. ఇక ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేయనుందట. వరుణ్ తేజ్ లవర్ బాయ్ పాత్రలో మరోసారి తనదైన పర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు. 'మట్కా' మూవీ షూటింగ్ పూర్తవగానే, ఈ సినిమాను పట్టాలెక్కించాలని వరుణ్ తేజ్ ప్లాన్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ త్వరలోనే రానుంది.





# 'కల్కి' అన్నింటికీ ముగింపు అశ్విన్

స్టార్ హీరో ప్రభాస్ అభిమానులతో పాటు 'కల్కి' మూవీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కు మేకర్స్ సాలిడ్ ట్రీట్ ఇచ్చారు. 'కల్కి' ప్రపంచానికి సంబంధించిన జర్నీని ఓ వీడియో రూపంలో దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ సినిమా కథకు సంబంధించిన పలు విషయాలను ఆయన షేర్ చేసుకున్నారు. ఈ కథ అన్నింటికీ ముగింపు అంటూ చెప్పుకొచ్చారు ఈ విజనరీ డైరెక్టర్. కేవలం ఇండియాలోనే కాకుండా ప్రపంచంలోని ఏ వ్యక్తైనాఈ కథను రిలేట్ చేసుకోవచ్చని తెలిపారు. మన పౌరాణిక చిత్రాలైన పాతాళ భైరవి, భైరవద్వీపం, ఆదిత్య 369 లాంటివి సరికొత్త కథలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే, హాలీవుడ్ లో వచ్చిన స్టార్ వార్స్ వంటి చిత్రాలు చూసినప్పుడు ఇలాంటివి మన దగ్గర జరగవా..? అనే సందేహం ఏర్పడింది. మన పురాణాల్లో రాసిన గ్రేటెస్ట్ బ్యాటిల్ 'మహాభారతం'లో శ్రీకృష్ణుడి అవతారం తరువాత కలియుగంలో ఈ కథ ఎలా వెళ్తుంది అనేది కొత్తగా చూపించే ప్రయత్నం చేయొచ్చు.. అని ఆయన తెలిపారు. కలియుగంలో దశావతారమైన కల్కి ఎలా ఉంటుంది.. ఆ పాత్రతో ఎలాంటి కథ రాసుకోవచ్చు అని ఆలోచించి ఈ కథ రాసుకున్నాను. దీనికి 5 ఏళ్ల సమయం పట్టింది. ఇది ఆడియెన్స్ లో ఎలాంటి క్యూరియాసిటీని మిగిలిస్తుందా అనేది చూడాలి.. అంటూ నాగ్ అశ్విన్ కల్కి మూవీకి సంబంధించిన ప్రయాణాన్ని అభిమానులతో పంచుకున్నారు.

# ఇక రాష్ట్రాలపై కాంగ్రెస్ దృష్టి

## వ్యూహాత్మక సమావేశాలకు సిద్ధం

**న్యూఢిల్లీ:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న జమ్మూకశ్మీర్‌తో పాటు జార్ఖండ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేసేందుకు వ్యూహాన్ని రూపొందించడానికి కాంగ్రెస్ వచ్చే వారం సంప్రదింపులు ప్రారంభించనుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జూన్ 24 నుంచి ఈ విషయమై వ్యూహాత్మక సమావేశాలను ప్రారంభించనున్నారు. 24న జార్ఖండ్ నేతలతో సమావేశం కానున్నారు. మహారాష్ట్ర కోసం పార్టీ వ్యూహాత్మక సమావేశం జూన్ 25న, హర్యానాకు చెందిన నేతలు జూన్ 26న సమావేశం ఖర్గే, రాహుల్‌తో భేటీ కానున్నారు. ఇంకా ఎన్నికలు ప్రకటించని జమ్మూకశ్మీర్‌పై కూడా జూన్ 27న వ్యూహాత్మక సమావేశం జరగనుంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ పనితీరు నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం ముందుగానే సమావేశాలను ప్లాన్ చేసింది. 'ప్రజల్ని మాకు అనుకూలంగా మార్చుకోవడంలో ఊపందుకుంటున్నాము. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అద్భుతమైన విజయాన్ని సాధించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. మా ప్రయత్నాలను ప్రారంభించేందుకు గౌరవనీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జీ... మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జీ సంబంధిత రాష్ట్రాల నేతలతో చర్చలు జరుపుతారు' అని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26, 2024తో, హర్యానా అసెంబ్లీ గడువు నవంబర్ 3, 2024తో, జార్ఖండ్ అసెంబ్లీ జనవరి 5, 2025తో ముగుస్తుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇదిలావుండగా... కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం ఖర్గేను ఆయన నివాసంలో కలిశారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలోపేతానికి మేము కట్టుబడి ఉన్నాము. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలి. ప్రజల గొంతుగా మారాలి' అని ఖర్గే పేర్కొన్నారు. షర్మిలతో సమావేశ ఫొటోలను 'ఎక్స్'లో పంచుకున్నారు.

# 40 విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

## అన్ని చోట్ల భద్రత పెంపు తనిఖీలు: ఆకతాయి పనే: అధికారులు

**న్యూఢిల్లీ:** ముంబై, జైపూర్, పాట్నా విమానాశ్రయాలు సహా దేశవ్యాప్తంగా దాదాపు 40 విమానాశ్రయాలకు మంగళవారం మధ్యాహ్నం లోపు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అప్రమత్తమైన ఆయా ఎయిర్‌పోర్టు సిబ్బంది, అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించిన తర్వాతే విమానాల రాకపోకలకు అనుమతిచ్చారు. దీంతో కొన్ని చోట్ల విమానాలు షెడ్యూల్డ్ సమయం కంటే ఆలస్యంగా నడిచాయి. ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందినట్లు అధికారులు తెలిపారు. విమానాశ్రయాల్లో భద్రతను పెంచడమే కాకుండా అణువణువు గాలించినట్లు వెల్లడించారు. అనుమానాస్పదంగా ఏమీ లేదని తనిఖీల తర్వాత తేల్చారు. విమానాశ్రయాన్ని పేల్చివేస్తామని జైపూర్‌తో పాటు ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టులకు బెదిరింపు మెయిల్ వచ్చిందన్నారు. ఇది ఆకతాయి పనిగా నిర్ధారించారు. దేశంలోని 40 విమానాశ్రయాలకు మధ్యాహ్నం 12.40 గంటల ప్రాంతంలో ఇదే తరహా బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐఏ) నుంచి దుబాయి వెళ్లాల్సిన విమానం టేకాఫ్ సమయంలో బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని తనిఖీ చేయగా అనుమానాస్పదంగా ఏమీ లేదు. దీంతో అది ఒత్తుత్తి బెదిరింపుగా అధికారులు నిర్ధారించారు. బాంబు బెదిరింపు క్రమంలో చెన్నైదుబాయి ఎమిరేట్స్ విమానం సుమారు రెండు గంటలు ఆలస్యమైంది. అదే విధంగా కోయంబత్తూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఓ గుర్తుతెలియని ఈమెయిల్ ద్వారా బెదిరింపు అందింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కు చెందిన బాంబు స్క్వాడ్, జాగిలాల స్క్వాడ్ తనిఖీలు నిర్వహించాయి. ఇది ఆకతాయి చేసిన పనిగా గుర్తించడంతో విమాన సేవలకు విఘాతం కలగలేదు. పాట్నా విమానాశ్రయానికి బాంబు బెదిరింపుపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఆ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు. జైపూర్ విమానాశ్రయానికి బెదిరింపుపై భద్రతా సంస్థల దర్యాప్తు జరిపాయి. విమానాశ్రయం మొత్తాన్ని తనిఖీ చేసి అనుమానస్పదంగా ఏమీ లేదని తేల్చాయి.

# ఇదివరకటి నియంతృత్వం చెల్లదు: కాంగ్రెస్

## ప్రతిపక్షం బలపడింది, సభలో 'టెంపరేచర్' పెరుగుతోంది



**న్యూఢిల్లీ :** పార్లమెంటులో ఇదివరకటి నియంతృత్వం చెల్లదని కాంగ్రెస్‌పార్టీ స్పష్టం చేసింది. పార్లమెంటు ఎన్నిక తర్వాత 18వ లోక్‌సభ తొలి సమావేశం ఈనెల 24వ తేదీన ప్రారంభం కానున్న తరుణంలో కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా ష్రినాటే మంగళవారంనాడు మీడియాతో మాట్లాడుతూ, ఇదికరటి నియంతృత్వం సభలో చెల్లదని భరోసా ఇచ్చేవిధంగా బిజెపిపై బలమైన ప్రతిపక్షం తన గళాన్ని వినిపిస్తుందని అన్నారు. లోక్‌సభలో 'ఉష్ణోగ్రత' పెరుగుతోంది, ప్రతిపక్షాల బలం—గళం బ్రహ్మాండంగా పెరిగింది'' అని ష్రినాటే ద్వంద్వార్థంతో వ్యాఖ్యానించారు. మంచి వాక్చాతుర్యానికి పేరు పొందిన ''ఇండియా'' కూటమిలోని పెద్ద నాయకులు పార్లమెటులోకి ప్రవేశించినందువల్ల బిజెపికి తన సానుభూతి వ్యక్తం చేస్తున్నానని ష్రినాటే అన్నారు. ప్రతిపక్షం లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి కావాలని అడుతుందా? అని ప్రశ్నించగా, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ''కానీ మీకు నేనో విషయం చెప్పగలను, మీ సీట్లలో భద్రంగా కూర్చోండి, ఎందుకంటే సభలో టెంపరేచర్లు పెరుగుతాయి, ప్రతిపక్షం బలపడింది'' అని ష్రినాటే అన్నారు. ''ఎవరు స్పీకర్ పదవిలో కూర్చుంటారు? ఎవరు డిప్యూటీ స్పీకర్ పదవిలో కూర్చుంటారు? అనేది ముఖ్యమైన విషయం కాదు, రాహుల్‌గాంధీ 14 నిమిషాల ప్రసంగంలో 11 నిమిషాల సేపు ఇప్పుడు మీరు స్పీకర్‌ను చూడలేరు, నేను చెప్పగలను ఇది, ఇదే ప్రజాస్వామ్యానికి ఉన్న బలం'' అన్నారు. ''ప్రియాంకాగాంధీ కూడా ఇప్పుడు సభలో ప్రవేశిస్తున్నారు, రాహుల్‌గాంధీని ఎక్కడి నుండైతే వారు అడ్డుకోలేకపోయారో అక్కడి నుండే ప్రియాంకాగాంధీ వాద్రా సభలోకి ప్రవేశిస్తున్నారు, ''ఇండియా'' కూటమిలో ఉన్న పెద్ద నాయకులందరూ ఎంతో ప్రజ్ఞాపాటవాలుగల, తీక్షణమైన బుద్ధిగల ఉపన్యాసకులు, వారంతా ఇప్పుడు సభలోకి ప్రవేశిస్తున్నారు, మరి అలాటప్పుడు పాపం వారి పరిస్థితి (అధికార బిజెపి పక్షం) ఏమిటి? అందువల్ల నేను ముందునే బిజెపి ఎంపీలకు నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాను, ఇప్పుడు వారు సభను ఇదివరకటిలాగా నియంతృత్వ పద్ధతులలో నడపలేరు'' అని సుప్రియా ష్రినాటే హెచ్చరిక చేశారు. మరో ఐదు రోజుల్లో సభ ప్రారంభం కాబోతోంది, దిగువ సభకు స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు కూడా. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పార్లమెంటు ఉభయసభలనూ ఉద్దేశించి జూన్ 27న ప్రసంగిస్తారు, రాబోయే ఐదేళ్ళలో తమ ప్రభుత్వం పనితీరు ఎలా ఉండబోతోందో, ఏ అంశాలకు ప్రాధ్యాన్యం ఇస్తారో రాష్ట్రపతి తన ప్రసంగంలో చూచాయిగా తెలియజేయనున్నారు. జులై 3వ తేదీన పార్లమెంటు సమావేశాలు ముగుస్తాయి. బడ్జెట్ సమర్పించడంకోసం ఉభయసభలనూ తిరిగి జులై మూడవ వారంలో సమాశపరచే అవకాశాలు ఉన్నాయి.

# వడగాలులకు 14 మంది హాజ్ యాత్రికులు మృతి

**మక్కా :** విపరీతమైన వేడిగాలులమధ్య మొన్న ప్రారంభమైన హాజ్ యాత్రలో 14 మంది జోర్డాన్ దేశ యాత్రికులు మరణించారు. మరో 17 మంది హాజ్ యాత్రికుల జాడ తెలియడంలేదని జోర్డాన్ ప్రభుత్వం ప్రకటించింది. తమ దేశం నుండి వెళ్ళిన హాజ్ యాత్రికుల్లో మృతులు కొందరు విపరీతమైన వడగాలులవల్ల గుండెపోటుతో మరణించారని జోర్డాన్ విదేశీమంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. మక్కాలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్‌కు చేరాయి. యాత్రికులకు సదుపాయాలు ఒకవైపు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఆదివారంనాడు విపరీతమైన వేడిగాలులవల్ల 2,760 మంది యాత్రికులు వడదెబ్బతగిలి అస్వస్థతకు గురయ్యారని సౌదీఅరేబియా ఆరోగ్యమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మహ్మద్ అల్ అబ్దుల్లాలీ ఒక ప్రకటన చేశారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు. సౌదీ అధికారుల అంచనాల ప్రకారం ఈ ఏడాది హాజ్ యాత్రికుల సంఖ్య 10.80 లక్షలకు చేరుతుంది. గత ఏడాది హాజ్ యాత్రలో వివిధ దేశాలకు చెందిన 240 మంది మరణించగా, వీరిలో ఎక్కువమంది ఇండోనేసియావారే ఉన్నారు. ఐతే వీరంతాఎందుకు మరణించారన్న కారణాలు చెప్పకపోయినప్పటికీ వేడిగాలులే కారణమని అధికారులు చెప్పారు. గత ఏడాది 10,000 మంది హాజ్ యాత్రికులు వేడిగాలులవల్ల మక్కాలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

# పన్నులపెంపుపై కెన్యాలో ప్రజాగ్రహం

## పార్లమెంటు ఎదుట నిరసనః అరెస్టులు





**నైరోబీ :** కెన్యా ప్రభుత్వం ప్రజలపై పన్ను భారాలు వేస్తూ కొత్త ఆర్థిక బిల్లును ఆమోదించేందుకు చర్చకు పెట్టడంతో దేశంలో ప్రజాగ్రహం పెల్లుబికింది. వేలాదిమంది ప్రజలు కెన్యా పార్లమెంటు వెలుపల నిరసన ప్రదర్శన జరిపారు. దీంతో భద్రతా బలగాలకు, నిరసన ప్రదర్శకులకు మధ్య ఘర్షణలు జరిగాయి. డజన్ల సంఖ్యలో ప్రదర్శకులను బలగాలు అరెస్టు చేశాయి. బాష్పవాయులు ప్రయోగించారు, నీటి గొట్టాలు ప్రయోగించి ప్రదర్శకులను చెల్లాచెదురు చేశారు. తమ నిరసనను చెల్లాచెదురు చేసినప్పటికీ కూడా ఈ వ్యతిరేకతను కొనసాగిస్తామనీ, ఒక క్రమపద్ధతిలో పార్లమెంటు వెలుపల బైఠాయించి నిరశనలు తెలియజేస్తామని పౌర సంఘాలు, ప్రదర్శకులు చెప్పారు. నిరసనలు తెలియజేయడానికి ఏ బృందాలకూ అనుమతి ఇచ్చేదిలేదని నైరోబీ పోలీస్ కమాండర్ ఆడమ్‌సన్ బంగీ కూడా మరో ప్రకటన చేశారు. గత ఏడాదిలో కూడా ప్రభుత్వం పన్నులు పెంచినప్పుడు దేశంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. కాగా న్యాయవాది వాంజోహి గచోయ్ ఒక ప్రకటన చేస్తూ, నిరసన తెలియజేస్తున్న ప్రజలను కొట్టవద్దని, వారిని అరెస్టులు చేయవద్దని పోలీసులకువిజ్ఞప్తి చేశారు. వారు తమ హక్కులకోసం పోరాడుతున్నారనీ, తానుకూడా ప్రజల తరపున పోరాటం చేస్తాననీ అన్నారు.

# 30 నుంచి మళ్లీ 'మన్ కీ బాత్'

**న్యూఢిల్లీ:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' మళ్లీ మొదలు కానుంది. జూన్ 30న 111వ ఎపిసోడ్‌తో ఈ కార్యక్రమం పునఃప్రారంభం అవుతుందని ప్రధాని మోదీ స్వయంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'మన్ కీ బాత్' కార్యక్రమానికి తాత్కాలికంగా విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఎన్నికల కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత మన్ కీ బాత్ మళ్లీ రానుందని చెప్పడం సంతోషంగా ఉంది. జూన్ 30న ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఇందుకు మీ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని పిలుపునిస్తున్నా' అని ఎక్స్ వేదికగా మోదీ సూచించారు.

# పిఎం—కిసాన్ ప్రసాదం కాదు, రైతుల చట్టబద్ధ హక్కు

## జైరామ్ రమేశ్ విమర్శ



**న్యూఢిల్లీ :** ''పిఎం—కిసాన్'' పథకం రైతులు పడేసే ప్రసాదం కాదని, అది రైతులకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కు అనీ కాంగ్రెస్‌పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ అన్నారు. ''మూడు వంతుల ప్రధానమంత్రి'' (మూడు విడతలుగా రైతులకు పిఎం—కిసాన్ నిధులు) ఈనెల 9వ దీన ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత పిఎం—కిసాన్ నిధుల 17వ విడత వాయిదాను విడుల చేసే ఫైలుపై సంతకం చేసి వార్తా ప్రచార ద్వారా అట్టహాసం చేశారు, ఈరోజు మరోసారి ''మూడు వంతుల ప్రధానమంత్రి'' ఈ 17 వ విడత వాయిదా విడుదల చేస్తున్నట్లు మరోసారి హల్‌చల్‌చేశారు. ఈ పథకాన్ని రైతులకోసం పునరుపయోగిస్తున్నామని చెప్పడం అంటే ఇలా ప్రచారం చేసుకోవడమేనా?'' అని ఎక్స్ వేదికగా విమర్శిస్తూ మంగళవారంనాడు జైరామ్ రమేశ్ ఒక పోస్టింగ్ పెట్టారు. ఈ పథకం రైతులకు ఇవ్వడం అంటే అదేదో ప్రసాదం కాదనీ, అది రైతుల చట్టబద్ధమైన హక్కు అనీ పేర్కొన్నారు. ''దైవ ప్రతినిధిగా ప్రచారం చేసుకుంటున్న ప్రధానమంత్రి రైతులకు ఏదో ప్రసాదం రాల్చకూడదు, వారికి చట్టబద్ధమైన హక్కుగా దానిని ఇవ్వాలి'' అని ఆయన డిమాండ్ చేశారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్రమోదీ మొదటిసారి మంగళవారంనాడు తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి పిఎం—కిసాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో పాల్గొని దేశంలో 9.26 కోట్లమంది పైగా రైతులకు ఆదాయ మద్దతు పథకంలో భాగంగా రూ.20,000 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టక మొదట ఈ పథకం ఫైలు పైనే ఆయన సంతకం చేశారు.

# ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ:** నాలుగు రాష్ట్రాల్లోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ (ఈసీ) మంగళవారం ప్రకటించింది. ఎమ్మెల్సీల రాజీనామాలతో ఐదింటిలో మూడు స్థానాలకు ఉప ఎన్నిక తప్పనిసరైందని ఈసీ తెలిపింది. అనర్హత వేటు కారణంగా మరో రెండు స్థానాలకు ఉపఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. కర్నాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్ ఈ ఏడాది జనవరిలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న ధార్వాడా సెంట్రల్ స్థానం అసెంబ్లీ ఎన్నికలకు టికెట్ నిరాకరించడంతో బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు తిరిగి బీజేపీలో చేరి ఎంపీగా గెలిచారు. యూపీలోని సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి మౌర్య ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. సిట్టింగ్ సభ్యులపై అనర్హత వేటు వేయడంతో ఏపీ, బీహార్‌లలో ఒక్కోసీటు ఖాళీ అయింది. ఏప్రిల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పార్టీకి రాజీనామా చేయడంతో ఏపీ శాసనమండలిలో మరోస్థానం ఖాళీ అయింది.